WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
ఆదివారం, 23 మార్చి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 81
పేజీలు: 08 | వెల: రూ.2:00



## హిందీ రచయిత వికె శుక్లాకు జ్ఞానపీఠ్

### తొలిసారి ఛత్తీస్‌ఘడ్ రచయితకు అవార్డు

న్యూఢిల్లీ,మార్చి22(సాక్ష్యం:
ప్రముఖ హిందీ రచయిత వినోద్ కుమార్ శుక్లాకు శనివారం భారతదేశపు అత్యున్నత సాహిత్య గౌరవం జ్ఞానపీఠ్ అవార్డుకు ఎంపికయ్యారు. 59వ

మిగతా 2 లో..



## తయారీ రంగం పూర్తిగా నిర్వీర్యం

### మేకిన్ ఇండియాతో ఊదరగొట్టిన మోడీ
### ఎక్స్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శలు

న్యూఢిల్లీ,మార్చి22(సాక్ష్యం:
మేక్ ఇన్ ఇండియా పథకం కేవలం పబ్లిసిటీ కోసమేనని మోడీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. భారత్‌ని ప్రపంచ తయారీ కేంద్రంగా

మిగతా 2 లో..




'2026లో జరిగే లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై నిర్వహిస్తున్న ఈ సమావేశం చరిత్రలో నిలిచిపోతుంది. ప్రస్తుత జనాభా ప్రకారం డీలిమిటేషన్ జరిగితే నష్టం. అందుకే దీనిని వ్యతిరేకించాలి. పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గితే, అభిప్రాయాలు వ్యక్తంచేసే బలం తగ్గుతుంది. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల కోసం పోరాటం చేయాల్సి వస్తుంది. మన సమ్మతితో సంబంధం లేకుండానే చట్టాలు రూపొందుతాయి. ఆ నిర్ణయాలు మన ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతాయి. విద్యార్థులు అవకాశాలు కోల్పోవాల్సి వస్తుంది. రైతులకు మద్దతు కొరవడుతుంది. మన సంప్రదాయాలు, వృద్ధి ప్రమాదంలో పడటమే కాకుండా సామాజిక న్యాయం దెబ్బతింటుంది. ఈపరిణామాలతో స్వదేశంలో మనం రాజకీయ అధికారం కోల్పోయిన పౌరులుగా మిగిలిపోవాల్సి వస్తుంది. తమ నిరసన పునర్విభజనకు వ్యతిరేకంగా కాదు. న్యాయబద్ధంగా, పారదర్శంగా డీలిమిటేషన్ చేయాలని మనం డిమాండ్ చేస్తున్నాం' - స్టాలిన్

# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

సీట్లు తగ్గితే మన వాయిస్ కూడా తగ్గుతుంది

మన అభిప్రాయ వ్యక్తీకరణ బలం కోల్పోతాం

సొంత దేశంలోనే అధికారం కోల్పోయిన పౌరులమవుతాం



డీలిమిటేషన్‌పై చర్చలో తమిళనాడు సీఎం స్టాలిన్

కేంద్రం దక్షిణదిని దెబ్బతీసే కుట్ర

ఆమోదయోగ్యం కాని డీలిమిటేషన్ వద్దు

- సీట్ల పెంపు లేకుండా డీలిమిటేషన్ చేయాలి
- ఆర్థికంగానూ దక్షిణాదికి కేంద్రం మొండిచేయి
- చెన్నై సమావేశంలో సీఎం రేవంత్ విమర్శలు
- మందబలంతో ప్రజాస్వామ్యాన్ని నడపలేరు
- డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం
- కావాలనే కేంద్రం దక్షిణాది రాష్ట్రాలపై తీవ్ర వివక్ష
- చెన్నై సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్
- డీలిమిటేషన్‌పై డీఎంకే అఖిలపక్ష సమావేశం

చెన్నై,మార్చి22(సాక్ష్యం):
జనాభా ఆధారిత పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు చట్టాల రూపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుందని తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్ ఆరోపించారు. సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని అన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం శనివారం ప్రారంభమైంది. ఇందులో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడారు. డీలిమిటేషన్‌పై ఈ అఖిలపక్ష భేటీ చరిత్రాత్మకంగా నిలిచిపోతుందని స్టాలిన్ అన్నారు. ప్రస్తుతం ఉన్న జనాభా ప్రకారం

మిగతా 2 లో..

## తెలంగాణలో మళ్లీ అధికారం

# బీఆర్ఎస్‌దే

- ఒంటరిగానే పోటీచేసి గెలుస్తాం
- ఏపీలో కూటమి వల్లనే బాబు విజయం
- కోరుకంటి చందర్ బృందంతో కేసీఆర్
- చందర్ యాత్ర అభినందనీయం
- గోదావరి గోసకు ఎమ్మెల్సీ కవిత సంఘీభావం



గజ్వేల్,మార్చి22(సాక్ష్యం:
రాబోయే రోజుల్లో అధికారం మళ్లీ బీఆర్ఎస్‌దే అని పార్టీ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చిచెప్పారు. రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు . 'గోదావరి కన్నీటి గోస' పేరుతో గోదావరి నది నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్ర నిర్వహించి.. శనివారం మధ్యాహ్నం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. వ్యవసాయ క్షేత్రంలో కోరుకంటి చందర్ పాదయాత్ర బృందంతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు వస్తాయి. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు. పదేళ్లు తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుంది. తెలంగాణ కోసం ఎప్పటి-కై-నా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. మేనిఫెస్టోలో పెట్టనున్న రైతుబంధు,

మిగతా 3 లో..

# రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

నిధులకు కొరత లేదన్న డిప్యూటీ సీఎం

రంజాన్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశం



హైదరాబాద్,మార్చి22(సాక్ష్యం:
దావత్ ఏ ఇఫ్తార్ ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం అసెంబ్లీ సమావేశ మందిరంలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆహారంలో నాణ్యత, ప్రోటోకాల్, సౌకర్యాల కల్పనలో అధికారులు ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఏర్పాట్లలో

మిగతా 3 లో..

## రోడ్డు ప్రమాదంలో పోలీస్ ఉన్నతాధికారి మృతి

హైదరాబాద్,మార్చి22(సాక్ష్యం):
హైదరాబాద్ పోలీసు శాఖలో విషాదం చోటు చేసుకుంది. ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ పోలీస్ ఉన్నతాధికారి దుర్మరణం చెందారు. హైదరాబాద్ అవుట్ స్కర్ట్స్ హయత్ నగర్ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ఉదయం వాకింగ్ కోసం వెళ్లిన ఆయన అనుకోని రీతిలో ప్రాణాలు కోల్పోయారు. హైదరాబాద్-విజ యవాడ హైవే లక్ష్మారెడ్డి పాలెం

మిగతా 2 లో..



## మంత్రి కోమటిరెడ్డిపై బీఆర్ఎస్ హక్కుల నోటీస్

హైదరాబాద్,మార్చి22(సాక్ష్యం:
తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రిగా ఉండి అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నాడని స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు. సభను తప్పు దోవ పట్టిస్తున్నారు అని చెప్పారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై తక్షణమే చర్య తీసుకోవాలని స్పీకర్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు.

# అకాల వర్షం..

## అన్నదాతలకు అపారనష్టం

ఈదురుగాలులు, వడగండ్ల వాన

రాష్ట్రంలో పలు జిల్లాల్లో కురిసిన వర్షాలు

దెబ్బతిన్న అనేక పంటలు

వికారాబాద్‌లో వడగళ్ల వర్షంతో జలమయం



హైదరాబాద్,మార్చి22(సాక్ష్యం:
రాష్ట్రంలో పలు జిల్లాల్లో కురిసిన అకాలవర్షాలు రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. కొన్ని ప్రాంతాల్లో వడగళ్ల వానతో పొట్టదశకు వచ్చిన వరిపైరు, మొక్కజొన్న పంటలు దెబ్బతినగా మామిడికాయలు రాలిపోయాయి. ప్రభుత్వం పంట నష్టం అంచనా వేసి ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసాయి. అష్టకష్టాలు పడి ఆరుగాలం శ్రమించి కాపాడుకున్న పంటలు వడగళ్ల వానతో రైతన్నకు కడగండ్లు మిగిల్చాయి. కరీంనగర్ జిల్లా చొప్పదండి వ్యవసాయ మార్కెట్లో అకాల వర్షాలకు మొక్కజొన్న ధాన్యం తడిసి ముద్దయింది. పంటను విక్రయించుకునేందుకు మార్కెట్ యార్డుకు తరలించగా వర్తకులు తేమశాతం లేదనడంతో రైతులు ఆరుబయట ఆరబోశారు. అకాల వర్షంతో యార్డుల్లో ధాన్యమంతా తడిసిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల జిల్లాలో రాత్రి కురిసిన ఈదురు గాలులు, వడగళ్ల వానతో చేతికొచ్చిన మొక్కజొన్న నేల వాలగా మామిడి కాయలు రాలిపోయాయి. చల్‌గల్, లక్ష్మీపూర్, హైదరపల్లి తదితర

మిగతా 2 లో..

## ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై కేంద్రం కొరడా

- 2400 బ్యాంక్ ఖాతాలు సీజ్‌చేసిన డీజీజీఐ
- రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసినట్లు వెల్లడి

న్యూఢిల్లీ,మార్చి22(సాక్ష్యం:
ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై కేంద్రం కొరడా ఝుళిపించింది. అక్రమంగా నిర్వహిస్తోన్న 357



వెబ్‌సైట్లను ఆర్థికశాఖ పరిధిలోని డీజీజీఐ బ్లాక్ చేసింది. ఆ గేమింగ్ సంస్థలకు చెందిన 2400 బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసి, రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసింది. అలాగే మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌ల పట్ల అప్రమత్తం ఉండాలని, వాటిని ఎవరూ వాడొద్దని డీజీజీఐ హెచ్చరించింది. సంస్థలను నమోదు చేయకుండా, ఆదాయాలను దాచిపెడుతూ జీఎస్టీ ఎగవేతలకు పాల్పడుతోన్న చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లపై చర్యలు తీసుకున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది

మిగతా 2 లో..

# సంపాదకీయం

## ఇంధన విధానంపై సమీక్షించాలి!

కరోనా తరవాత సొంత వాహనాల వాడుకం పెరిగింది. బ్యాంకులు సులువుగా రుణాలు ఇవ్వడంతో పాటు, వాహనం అన్నది వ్యక్తిగత అవసరంగా మారడంతో ఇప్పుడు ప్రతి ఒక్కరూ టూవీలర్, ఫోర్ వీలర్లను కొనుగోలు చేస్తున్నారు. ఉన్నంతలో తమ ఖర్చులను తగ్గించి ఇందుకు సాహిస్తున్నారు. ఈ క్రమంలో మధ్యతరగతి వారిపై వాహన, పెట్రో,డీజిల్ ఖర్చులు అదనం అవుతున్నాయి. అదే క్రమంలో రిజిస్ట్రేషన్ ధరలు ఇతరత్రా ఖర్చులు పెరుగుతున్నాయి. నిజానికి ప్రభుత్వం సొంతంగా ఇళ్లు కొనుక్కోవాలనుకునే వారికి, కట్టుకునే వారికి అనుగుణంగా రుణాలు ఇచ్చేలా నిబంధనలు సడలించాలి. వాహనాలు, ఇంటి రుణాలపై వడ్డీలు, రిజిస్ట్రేషన్లు తగ్గించాలి. ఇది ఓరకంగా ప్రోత్సాహకరంగానూ ఉంటుంది. వ్యాపారం అభివృద్ధి చెందుతుంది. అలాగే పెట్రో,డీజిల్ ధరలు కూఆ అందుబాటులోకి రావాలి. పెట్రో ధరలకే ఇవి వాహనాలు అందుబాటులోకి వస్ఆయిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ చేసిన వ్యాఖ్యలు కొంత ఉత్సాహాన్ని ఇచ్చేదే. అయితే దేశీయంగా ఇందన రంగాన్ని ప్రోత్సహించాల్సి ఉంది. సోలార్ పవర్ పెద్ద ఎత్తున అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలి. దీంతో విద్యుత్ ఖర్చులు, ఇంధన ఖర్చులు తగ్గుతాయి. బయోడీజిల్ ఉత్పత్తికి అవసరమైన కానుగ చెట్ల పెంపకం అంటూ దివంతగ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎంగా ఉన్న సమయంలో హడావిడి జరిగింది. కానుగ చెట్ల పెంపకానికి ప్రోత్సాహకాలు ఇచ్చారు. అయితే ఆ తరవాత ఏమయ్యిందో ఏమో గానీ దీని ఊసేలేకుండా పోయింది. ప్రత్యామ్నాయ ఇంధన వనరుల గురించి పరిశోధనలు ఏ మేరకు జరుగుతున్నాయో కానీ.. ఇంధన వనరుల కోసం మనం విదేశాలపై ఆధారపడుతున్నాం. లాటిన్ అమెరికా దేశం భారీ పరిమాణంలో చెరకు దిగుబడులను సాధిస్తోంది. ఆ చెరుకు నుంచి నేరుగా బయోడీజిల్‌ను ఉత్పత్తి చేస్తోంది. నేల, నీరు అపారంగా ఉన్న కారణంగా, ఆహార భద్రతపై ఎటువంటి ప్రభావం లేకుండా ఆ సహజ వనరులలో గణనీయమైన భాగాన్ని బయోడీజిల్ ఉత్పత్తికి వినియోగించుకునే వెసులుబాటును పరిశీలించాలి. ఆహారోత్పత్తికి భంగం వాటిల్ల కుండా.. బయోడీజిల్ ఉత్పత్తికి నిరుపయోగంగా ఉన్న భూముల ను వినియోగిస్తే ఫలితం ఉంటుంది. బయోడీజిల్ ఉత్పత్తికి చెరుకును మరింతగా ఉత్పత్తి చేయడం వల్ల అధికాదాయం లభిస్తుంది.ఇకపోతే చక్కెర ఉత్పత్తికి వినియోగించుకున్న అనంతరం మిగిలే చెరుకు పిప్పిని విద్యుదుత్పత్తికి వినియోగించు కోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వరి, గోధుమ పంటల సాగుతో కూడా మనకు ఎండుగడ్డి అపారంగా సమకూరుతుంది. దానిని పశుగ్రాసంగా మాత్రమే కాకుండా విద్యుదుత్పత్తికి కూడా బాగా వినియోగించు కోవచ్చు. అలాగే కాగితాల తయారీ మొదలైన ఇతర ప్రయోజనాలు కూడా ఎండుగడ్డితో సమకూరుతాయి. కనుక వివిధ ఉపయోగాలు ఉన్న కారణంగా ఎండుగడ్డిని ఉత్పత్తి చేసుకోవడమే మనకు అనేక విధాలుగా లాభకరమైన వ్యవహారం. ప్రస్తుత ఇంధన సంక్షోభ సమయంలో మనం పలురకాల ప్రత్యమ్నాయాలను ఆలోచనచేయాలి. సమస్యను అధిగమించేందుకు ఇంధన వినియోగాన్ని మరింతగా తగ్గించే విషయమై ప్రభుత్వం దృష్టిపెట్టాలి. సంపన్నులు, సామాన్యులను అందుకు అనుగుణంగా ప్రోత్సహించాలి. దీంతో పర్యావరణం కూడా పరిరక్షించుకోగలం. మన అవసరాల మేరకు...మనకున్న భూమిని,నీటిని ఉపయోగించు కుని ఉత్పత్తులు పెంచుకోకుంటే భవిష్యత్‌లో ఇంతకన్నా దుర్భర పరిస్థితులను ఎదుర్కోవాల్సి రావచ్చు. బయోడీజిల్ ఉత్పత్తికి భారీ పరిమాణంలో నీరు అవసర మవుతుందన్న వాదనా ఉంది. ఒక హెక్టారు భూమిలో చెరకుసాగుకు, గోధుమసాగు కంటే 20రెట్లు అధికంగా నీరు అవసరమవుతుంది. మరి మన జలవనరులు ఇప్పటికే బాగా తగ్గిపోతున్నాయి. ముఖ్యంగా దేశవ్యాప్తంగా భూగర్భ జలాలు ఏయేటి
కాయేడు తగ్గిపోతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో చెరుకు సాగుకు మరింతగా భూగర్భ జలాలలను వాడు కుంటే భూగర్భ జలమట్టం మరింతగా పడిపోతుందన్న వాదనా ఉంది. ఈ పరిస్థితి తప్పకుండా మన ఆహార భద్రతకు ముప్పుగా పరిణమిస్తుందని కొందరు హెచ్చరిస్తున్నారు. జీవ ఇంధనాలను ప్రోత్సహించడం అవసరమన్న ఆలోచనచేయడం లేదు. ఇక తాజా పరిస్థితులను పరిశీలిస్తే ఉక్రెయిన్‌లో యుద్ధం ఇంధన చమురు ధర పెరుగుదలకు దారితీసింది. యుద్ధం కొనసాగిన పక్షంలో చమురు ధరలు మరింతగా పెరిగే ప్రమాదం ఎంతైనా ఉంది. తాజాగా పెరిగిన ధరల తీరు చూస్తుంటే ఈ ధరల మోత ఇక ముందు కూడా ఆగదని స్పష్టం అవుతోంది. ప్రత్యామ్నాయ మార్గాలలో ఇంధన భద్రతను సమకూర్చుకోవల్సిన అగత్యాన్ని హెచ్చరిస్తోంది. ఈ పరిణామాల క్రమంలో దేశంలోని పాలకులు ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి సారించాలి. మూడు ప్రధాన ఇంధన వనరులు చమురు, బొగ్గు, యురేనియం దిగుమతులపై మన ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉంది. జీవ ఇంధనాలను ప్రోత్సహించడం ఒక ప్రత్యామ్నాయ మార్గమని పలువురు సూచిస్తున్నారు. చెరుకు నుంచి, సారహీన నేలల్లో పెరిగే జట్రోఫా మొక్కల విత్తనాల నుంచి జీవ ఇంధనాలను ఉత్పత్తి చేసుకోవచ్చని కూడా అంటున్నారు. సారహీన అంటే చౌడు నేలలను ఉపయోగించు కోవడం ద్వారా జీవ ఇంధనాల ఉత్పత్తిని ఇతోధికంగా పెంచుకోవడం సాధ్యమవుతుంది. అలాగే సోలార్ పవర్‌పై మరింత విస్తృతంగా పరిశోధనలు జరగగాలి. విద్యుత్ ఉత్పత్తిని పెంచుకుని, వాహనాలకు విద్యుత్ వాడకాన్ని ఉపయోగించేలా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. దేశ శ్రేయస్సు దృష్ట్యా మాత్రమే బయోడీజిల్ మొదలైన జీవ ఇంధనాలను ప్రోత్సహించాలి. అందుకు అవసరమైన పరిశోధనలు జరగాలి. దీని ఉత్పత్తికి ప్రాధాన్యం ఇవ్వాలి.

# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం



మొదటిపేజీ తరువాయి..

నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదు. దీన్ని మనమంతా వ్యతిరేకించాలని సూచించారు. పార్లమెంట్‌లో మన ప్రాతినిధ్యం పడిపోతే.. అభిప్రాయాలను వ్యక్తీకరించే బలం తగ్గుతుందని గుర్తించాలని అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల కోసం మనం పోరాటం చేయాల్సి వస్తుంది. మన సమ్మతితో సంబంధం లేకుండానే చట్టాలు రూపొందుతాయి. ఆ నిర్ణయాలు మన ప్రజలపై ప్రభావం చూపుతాయి. విద్యార్థులు అవకాశాలు కోల్పోవాల్సి వస్తుంది. రైతులకు మద్దతు కొరవడుతుంది. మన సంప్రదాయాలు, వృద్ధి ప్రమాదంలో పడతాయి. సామాజిక న్యాయం దెబ్బతింటుంది. ఈ పరిణామాలన్నింటితో మన సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని స్టాలిన్ వ్యాఖ్యానించారు. తమ నిరసన పునర్విభజనకు వ్యతిరేకంగా కాదని స్టాలిన్ ఈ సందర్భంగా వెల్లడించారు. న్యాయబద్ధంగా, పారదర్శంగా డీలిమిటేషన్ చేయాలనే తాము డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.. జనాభా పెరుగుదలను అరికట్టేందుకు కొన్ని దశాబ్దాలుగా పలు దక్షిణాది రాష్ట్రాలు కీలక చర్యలు చేపడుతున్నాయని అన్నారు. ఇందుకోసం అనేక విధానాలు కూడా తీసుకొచ్చాం. కానీ, కొన్ని రాష్ట్రాల్లో మాత్రం జనాభా వృద్ధి విపరీతంగా ఉంది. జనాభా నియంత్రణపై మన చర్యలకు ఎలాంటి రివార్డ్ లభించ లేదు సరికదా.. ఇప్పుడు రాజకీయ ప్రాతినిధ్యం కోల్పోయే ప్రమాదంలో పడ్డామని అన్నారు. ఈ సమావేశంలో తమిళనాడు, ఏపీ, తెలంగాణ, కర్నాటక, కేరళ, పంజాబ్, ఒడిశా రాష్ట్రాలకు సంబంధించిన నేతలంతా హాజరయ్యారు. తెలంగాణ కాంగ్రెస్ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, బిఆర్ఎస్ తరపున కేటీఆర్, మాజీ ఎంపీ వినోద్, రాజ్యసభ ఎంపీలు పాల్గొన్నారు. ఇక కేరళ నుంచి ముఖ్యమంత్రి విజయన్, పంజాబ్ నుంచి ముఖ్యమంత్రి భగవంత్ మాన్, కర్ణాటక నుంచి డిప్యూటీ సీఎం డీకే.శివకుమార్ హాజరయ్యారు. ఏపీ నుంచి పార్టీల ప్రతినిధులు ఈ సమావేశానికి డుమ్మా కొట్టారు. అలాగే బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కూడా గైర్హాజరయ్యారు. డీలిమిటేషన్.. ఇప్పుడు దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. ఎక్కడ విన్నా డీలిమిటేషన్ గురించే చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే.స్టాలిన్ సారథ్యంలో డీలిమిటేషన్‌పై చెన్నైలోని ఐటీసీ ఛోళా హోటల్‌లో దక్షిణాది రాష్ట్రాల సీఎంలు, విపక్షనేతలు సమావేశం అయ్యారు. దీంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు వాటిల్లే నష్టంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డీ డీలిమిటేషన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభాప్రాతిపదికన ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గించే ప్రయత్నాలను అడ్డుకోవాల్సి ఉందన్నారు. పన్నుల రూపంలో కేంద్రానికి రాష్ట్రాలు భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలోనే తిరిగి పొందుతున్నామని పేర్కొన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి రేవంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణలో వేగవంతమైన ఆర్థిక అభివృద్ధిని సాధించాం. జీఎస్‌డీపీ, తలసరి ఆదాయంలోనూ వృద్ధి సాధించాం. తెలంగాణలో సుపరిపాలనతోపాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. పన్నుల రూపంలో కేంద్రానికి భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలో తిరిగి పొందుతున్నాం. రూపాయి చెల్లిస్తే.. తమిళనాడుకు 26 పైసలు తిరిగొస్తున్నాయి. కర్ణాటకకు 16 పైసలు, తెలంగాణకు 42 పైసలు, కేరళకు 49 పైసలు మాత్రమే లభిస్తున్నాయి. కానీ, బిహార్ మాత్రం రూపాయికి రూ.6.06 పొందుతోంది. యూపీకి రూ.2.03, మధ్యప్రదేశ్‌కు రూ.1.73 మేర లభిస్తోందని రేవంత్‌రెడ్డి వివరించారు. ఆర్థికంగా,రాజకీయంగా రాణిస్తున్న రాష్ట్రాలకు రాజకీయ పరిమితులు విఘాతం సృష్టిస్తాయి. డీలిమిటేషన్.. రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానత్వం తీసుకువస్తుంది. పారదర్శకంగా లేని ఈ విధానంపై భాజపాను కట్టడి చేయాల్సి ఉందని హెచ్చరించారు లోక్‌సభ సీట్లు పెంచవద్దు.. రాష్ట్రాల్లో అంతర్గత డీలిమిటేషన్ చేపట్టాలి. 1976లో లోక్‌సభ సీట్లు పెంచకుండానే డీలిమిటేషన్ చేపట్టారు. ప్రధాని మోదీ కూడా లోక్‌సభ సీట్లు పెంచకుండా దీనిని చేపట్టాలని రేవంత్ కోరారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దీనివల్ల కలిగే విపరిణామాలను చర్చించాల్సి ఉందన్నారు. న్యాయబద్ధం కానీ డీలిమిటేషన్ పై మనం బీజేపీని అడ్డుకోవాలి.. ఇది రాజకీయ అసమానతలకు దారి తీస్తుంది.. వాజ్ పేయి కూడా లోక్ సభ సీట్లు– పెంచకుండానే డీలిమిటేషన్ చేశారు.. నరేంద్ర మోడీ కూడా అదే పని చేయాలి.. లోక్ సభ సీట్లు పెంచకూడదు.. జనాభా ప్రతిపదికన నియోజకవర్గ పునర్విభజన దక్షిణాది అంగీకరించదు.. దక్షిణాదిలో కుటుంబ నియంత్రణను సమర్థంగా అమలు చేశామని అన్నారు.ఉత్తరాది రాష్ట్రాల్లో్ కుటుంబ నియంత్రణ అమలు కాలేదు.. ఆర్థిక అభివృద్ధి, జీడీపీ, ఉద్యోగ కల్పనలో దక్షిణాది ముందుంది.. దేశానికి దక్షిణాది ఇచ్చేది ఎక్కువ.. మనకు తిరిగి వచ్చేది తక్కువ..డీలిమిటేషన్ రాజకీయంగా దక్షిణాదిని పరిమితం చేస్తుంది.. బాగా పని చేసిన మనకు శిక్ష వేస్తారా అని సీఎం రేవంత్ కేంద్రాన్ని ప్రశ్నించారు. కేంద్రం ప్రభుత్వం ఎప్పటి నుంచో కక్షపూరిత ధోరణితో దక్షిణాది రాష్ట్రాలపై అవలంబిస్తుందని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. చెన్నైలో జరిగిన దక్షిణ భారతదేశ రాష్ట్రాల పార్టీల సమావేశానికి కేటీఆర్ హాజరై మాట్లాడారు. కేసీఆర్ ఆధ్వర్యంలో 14ఏండ్ల పాటు తెలంగాణ ఉద్యమం నడిపించారని గుర్తుచేశారు. 14 సంవత్సరాల అనంతరం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చుకున్నామని పేర్కొన్నారు. తమిళనాడు ప్రజలనుంచి అనేక అంశాలు స్ఫూర్తి తీసుకుంటామని తెలిపారు. అస్తిత్వం, హక్కుల కోసం కొట్లాడడంలో తమిళనాడు స్ఫూర్తిని చ్చిందన్నారు. ద్రవిడ ఉద్యమం సమైక్య దేశంలో తమ హక్కులు సాధించడానికి రాష్ట్రాలకు ఒక దిక్సూచీ లెక్క పని చేస్తుందన్నారు. డీలిమిటేషన్ వల్ల అనేక నష్టాలు, కేంద్ర ప్రభుత్వ వివక్షపూరిత విధానాలతో దక్షిణాది రాష్ట్రాలకు అనేక నష్టాలు కలుగుతాయని స్పష్టంచేశారు. మనమంతా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నా మని, ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. దేశానికి 36 శాతం జీడీపీలో భాగస్వామ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు. డీలిమిటేషన్ కేవలం పార్లమెంట్ ప్రాతినిధ్యం తగ్గడమే కాదు.. ఆర్థికపరమైన నిధుల కేటాయింపుల్లో తీవ్రమైన నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. మొదటి నుంచి దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతుందన్నారు. ఎన్డీఏ పాలనలో దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష మరింత పెరిగిందన్నారు. వివక్షను కొనసాగించేందుకు డీలిమిటేషన్ అంశాన్ని ముందుకు తీసుకొస్తుందన్నారు. బుల్లెట్ రైలు వంటి ప్రాజెక్టులను ఉత్తరాదికే పరిమితం చేయడం ఒక ఉదాహరణ అని.. జనాభా దామాషా ప్రకారం డీలిమిటేషన్ జరిగితేనే దేశ సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలుగుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.




## హిందీ రచయిత వికె శుక్లాకు జ్ఞానపీఠ్

మొదటిపేజీ తరువాయి..

జ్ఞానపీఠ్ అవార్డు శుక్లాని వరించింది. ఛత్తీస్‌గఢ్ నుంచి తొలిసారిగా ఈ అవార్డునను అందుకున్న వ్యక్తిగా నిలిచారు. 88 ఏళ్ల శుక్లా కథా రచయిత, కవి, వ్యాసకర్తగా ప్రసిద్ధి చెందారు. ఈ అవార్డును అందుకున్న 12వ హిందీ రచయితగా శుక్లా నిలిచారు. ఈ అవార్డుతో పాటు రూ. 11 లక్షల నగదు బహుమతి, సరస్వతి కాంస్య విగ్రహం, ప్రశంసా పత్రాన్ని ఇస్తారు. ప్రముఖ కథకురాలు, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత ప్రతిభా రే అధ్యక్షతన జరిగిన జ్ఞానపీఠ్ ఎంపిక కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నునంచి ఈ అవార్డు అందుకున్న మొదటి రచయిత వినోద్ కుమార్ శుక్లా. హిందీ సాహిత్యం, సృజనాత్మక, విలక్షణమైన రచనా శైలికి ఆయన చేసిన అత్యుత్తమ కృషికి ఈ గౌరవాన్ని ప్రదానం చేస్తున్నాము' అని కమిటీ- ఓ ప్రకటనలో తెలిపింది. విలక్షణమైన భాషా నిర్మాణం, భావోద్వేగ రచనలకు పేరుగాంచిన శుక్లా 1999లో తన 'దీవార్ మే ఏక్ ఖిర్కీ రహతి థి' పుస్తకానికి సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు. 1961లో స్థాపించబడిన జ్ఞానపీఠ్ అవార్డును మొదట మలయాళ కవి జి. శంకర కురుప్‌కు 1965లో 'ఓడక్కుళల్' అనే కవితా సంకలనం కోసం ఇచ్చారు.

## తయారీ రంగం పూర్తిగా నిర్వీర్యం

మొదటిపేజీ తరువాయి..

మారుస్తామన్న హామీ బిజెపి ఇప్పటికీ నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. '2014లో భారత్‌ని గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తయారుచేస్తానని 10 హామీలిచ్చింది. వాటిల్లో బిజెపి ఏవీ నెరవేర్చలేదు. బిజెపి మేక్ ఇన్ ఇండియా అనే స్కీమ్‌ని డెలివరీ కంటే ప్రచారానికే ప్రాధాన్యతనిస్తుందనడానికి ఒక క్లాసిక్ ఉదాహరణ' అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మోడీ హయాంలోనే భారత్ తయారీ రంగంలో ఉపాధి, తయారీ వాటా మరింత దిగజారిందని ఖర్గే విమర్శించారు.



పిఎస్‌యులు అమ్ముడవుతున్నాయి. ఎంఎస్‌ఎంఇలు ఇబ్బందులెదుర్కొంటున్నాయి. అధికార యంత్రాంగంలో అడ్డంకులు నిత్యకృత్యంగా మారాయి. భారతీయ ఎంటర్‌ప్రెన్యూర్స్ విదేశాలకు వెళ్లి అక్కడ కంపెనీలు ఏర్పాటు- చేస్తున్నారు. దీంతో ఎగుమతులు పతనమవుతున్నాయి అని ఖర్గే ఆరోపించారు. గుర్తించిన 14 ప్రభుత్వ రంగాల్ని ప్రయివేటీకరణ చేసిన తర్వాత 12 రంగాలు ముందుకు సాగడంలో విఫలమైన తర్వాత కూడా.. 1.97 లక్షల కోట్ల విలువైన పిఎల్‌ఐ (పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్)ని ప్రయివేటీ-కరణకే ప్రభుత్వం మొగ్గుచూపుతుందా? దీనికి సంబంధించి ఫేజ్ 1 ముగించిందా? గత 50 ఏళ్లలో లేనంతగా భారత్ ఎగుమతుల వాటా ఇప్పుడెందుకు కనిష్టస్థాయికి పడిపోయింది? అని ఖర్గే మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యుపిఎ హయాంలో చరిత్రలో గుర్తుండిపోయే విధంగా భారత్ వేగంగా అభివృద్ధి చెందిదనేది వాస్తవం. నిజమైన ఆత్మనిర్భర్ భారత్ కాంగ్రెస్ హయాంలోనే ఉందని మోడీ గ్రహించాచ్చు అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు మీడియా నివేదికలను కూడా పోస్టుకు జత చేశారు.

## ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై కేంద్రం కొరడా

మొదటిపేజీ తరువాయి..

. ఐటీశాఖ సమన్వయంతో 357 వెబ్‌సైట్‌లను బ్లాక్ చేశామని తెలిపింది. వీటితో పాటు బెట్టింగ్, గ్యాంబ్లింగ్‌కు పాల్పడుతోన్న సుమారు 700 సంస్థలపై నిఘా ఉంచింది. దేశం వెలుపల ఈ తరహా సంస్థలు నడుపుతోన్న పలువురు భారతీయులపై డీజీజీఐ మరో ఆపరేషన్ చేపట్టింది. వారికి చెందిన 166 ఖాతాలను బ్లాక్ చేసింది. అలాగే ముగ్గురిని అదుపులోకి తీసుకుంది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో పాటు బాలీవుడ్ సెలబ్రిటీలు, క్రికెటర్లు ఈ సంస్థల ప్రచారంలో పాల్గొంటున్నారని గుర్తించామని తెలియచేసింది. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ.. వాటికి దూరంగా ఉండాలని హెచ్చరించింది. ఆ ప్లాట్‌ఫామ్‌లు వ్యక్తుల ఆర్థిక భద్రతను దెబ్బతీయవచ్చు. దేశ భద్రతను దెబ్బతీసే కార్యకలాపాలకు అవి పరోక్షంగా మద్దతు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని ఆర్థిక శాఖ హెచ్చరించింది.



# అకాల వర్షం..

మొదటిపేజీ తరువాయి..

గ్రామాల్లో పంట నష్టం వాటిల్లింది. ప్రభుత్వం పంట నష్టం అంచన వేసి తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లావ్యాప్తంగా కురిసిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. ఉరుములు, మెరుపులకు తోడు ఈదురు గాలులు వీయడంతో చెట్లు విరిగిపడ్డాయి. విద్యుత్ స్తంభాలు నెలవాలి తీగలు తెగిపడి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ శాఖ, మున్సిపల్ అధికారులు తెల్లవారుజాము నుంచి పడిపోయిన చెట్ల తొలగింపు, విద్యుత్ తీగల పునరుద్ధరణ చర్యలు చేపట్టారు.సిద్దిపేట జిల్లా రుద్రారంలో పిడుగుపాటుతో ఎద్దు మృతి చెందింది. మెదక్ జిల్లా చేగుంట మండలంలో అకాలవర్షంతో ఐదు ఎకరాల మొక్కజొన్న పంట నేలకొరిగిందని ఓ రైతు కన్నీరుమున్నీరుగా విలపించారు. నిజామాబాద్ జిల్లాలో వడగళ్ల వానతో నష్టపోయిన పంట పొలాల్లో వ్యవసాయ అధికారులు సర్వే నిర్వహించారు. అనంతరం ప్రభుత్వానికి నివేదిక పంపుతామని అధికారులు తెలిపారు. పెట్టిన పెట్టుబడి అంతా నీటిపాలైందని ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోని మోమిన్‌పేట, నవాబుపేట మండలాల్లో వడగండ్ల వాన కురిసింది. దీనికి తోడు ఈదురు గాలులు వీయడంతో నవపేట మండలం చిట్టిగిద్ద గ్రామ సమీపంలో భారీ వృక్షం నేలకొరిగింది. దీంతో కొద్దిసేపు రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో వడగండ్ల వర్షం కురిసింది. సాయంత్రం వేళ ఉరుములు, మెరుపులతో మొదలైన వాన గంటసేపు కురిసింది. భారీ వర్షానికి జహీరాబాద్ పట్టణంలోని ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. జహీరాబాద్‌తోపాటు– మునిపల్లి, ఝరాసంగం మండలాల్లోనూ మోస్తారు నుంచి భారీ వర్షం పడింది. మునిపల్లి మండలంలోని బుదేరా, మేళాసంఘం గ్రామాల్లో వడగండ్ల వాన దంచి కొట్టింది.



## హైద్రాబాద్ మెట్రో బెట్టింగ్ యాప్ ప్రమోషన్ సంగతేంటి?

హైదరాబాద్,మార్చి22(సాక్ష్యం: బెట్టింగ్ యాప్ వివాదం రెండు తెలుగు రాష్ట్రాలను కుదిపేస్తున్న క్రమంలో..ఈ విషయంలో తెలంగాణ పోలీసులు పలువురిపై కేసు నమోదు చేశారు. ఇందులో నటులు రానా దగ్గుబాటితో పాటు– ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండ అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, శ్రీముఖి, శోభా శెట్టి తదితర నటు–లపై కేసు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్‌లు చట్టవిరుద్ధంగా నడుస్తుండటంతో వీటిని ప్రమోట్ చేయడం వల్ల సామాన్య ప్రజలు మోసపోతున్నారని పోలీసులు పేర్కొన్నారు. ఈ యాప్‌లలో పాల్గొనడం వల్ల ఆర్థిక నష్టంతో పాటు మానసిక ఒత్తిడి, కుటుంబ సమస్యలు తలెత్తుతాయని హెచ్చరిస్తున్నారు. కాగా ప్రస్తుతం ఈ కేసుకు సంబంధించి విచారణ కొనసాగుతోంది. ఇదిలావుంటే బెట్టింగ్




యాప్స్ ప్రమోట్ చేసినందుకు సినీ ప్రముఖులపై నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్నారు. నటి అనన్య నాగళ్లను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు సోషల్ మీడియాలో తిట్టడం మొదలుపెట్టారు. అయితే తనపై వస్తున్న విమర్శలపై స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది అనన్య. బెట్టింగ్ యాప్స్ ప్రభుత్వమే ప్రమోట్ చేస్తుంటే మాకేలా తెలుస్తుంది అంటూ ప్రశ్నించింది. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో ప్రమోట్ చేస్తున్న వన్ ఎక్స్ బెట్టింగ్ యాప్ ఫొటోను పంచుకుంది. ప్రభుత్వానికి చెందిన సంస్థ హైదరాబాద్ మెట్రో బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేస్తుంటే అవి చట్టవిరుద్ధంగా ప్రమోట్ చేయబడుతున్నాయని మనం ఎలా తెలుసుకోవాలి అంటూ అనన్య ఇన్‌స్టాలో రాసుకొచ్చింది.మరోవైపు తాను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు క్షమాపణలు తెలిపింది అనన్య. 'దయచేసి నన్ను క్షమించండి. నేను తెలిసి తప్పు చేయలేదు. అందరూ టాప్ సెలబ్రిటీలు చేస్తున్నారు కాబట్టి తప్పు కాదని అనుకున్నాను. ఇప్పటినుంచి చాలా జాగ్రత్తగా బాధ్యతగా ఉంటాను. మళ్లీ ఇలాంటి పొరపాటు జరగకుండా చూస్తాను. అప్పట్లో ఆలోచన లేకుండా, అవగాహన లేని స్థితిలో ఈ పని చేశాను. ఒక వీడియో స్టోరీ పోస్ట్ చేసినందుకు వాళ్లు రూ.1,20,000 చెల్లించారు. అప్పుడు నేను దాన్ని కేవలం గేమింగ్ యాప్‌గా, ఒక సాధారణ యాడ్‌గా మాత్రమే చూశాను. కానీ అది బెట్టింగ్ యాప్ అని, దీని వెనుక ఇన్ని సమస్యలు ఉంటాయని అప్పట్లో గ్రహించలేకపోయాను. తర్వాత వాళ్లు ఇచ్చిన డబ్బును కూడా వెనక్కి ఇచ్చేశాను అంటూ అనన్య చెప్పుకొచ్చింది.

## హక్కుల కోసం బహుజనులు ఉద్యమించాలి

కొమురవెల్లి మల్లికార్జునస్వామి దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత

సిద్దిపేట, మార్చి22(సాక్ష్యం): బహుజనుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సి అవసరం ఎమ్మెల్సీ కవిత అన్నారు. దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమంలో తెలంగాణ జాగృతి మొదటి వరుసలో ఉంటుంది అని కవిత పేర్కొ న్నారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. బీసీ బిల్లులు ఆమోదం పొందితే మొక్కు చెల్లించుకుంటానని గతంలో ప్రకటన చేశానని. చట్టసభలు బిల్లలు ఆమోదించిన నేపథ్యంలో కొమురవెల్లిలో మొక్కు చెల్లించుకున్నానని తెలిపారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ డిమాండ్‌కు ప్రభుత్వం తలొగ్గి వేర్వేరు బిల్లును పెట్టిందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లులు ఆమోదం పొందిన రీత్యా ప్రభుత్వం తదుపరి అడుగు వేయాలని డిమాండ్‌చేశారు. చట్టాలను కేంద్రం నుంచి ఆమోదించుకొని అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఆమోదించిన చట్టాలను ఎవరైనా కోర్టుల్లో సవాలు చేస్తే ప్రభుత్వం గట్టిగా కొట్లాడాలి అని కవిత పేర్కొన్నారు. దేశంలో 50 శాతా నికి పైగా రిజర్వేషన్లు కల్పిస్తున్న రాష్ట్రాలు తెలంగాణతో సహా దాదాపు 10 ఉన్నాయన్నారు. ఈడబ్ల్యూస్ రిజర్వేషన్లు అమలైన తర్వాత తెలంగాణలో 54 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయన్న విషయాన్ని ప్రభుత్వం గమనించాలన్నారు. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి తొలిగిపోయిన నేపథ్యంలో కోర్టుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గట్టిగా వాదించాలని కోరారు. రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే బీసీలకు అన్యాయం జరుగుతుందని తొలి నుంచి వాదిస్తున్నాం అని కవిత తెలిపారు. అసెంబ్లీ అవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. సమాజం పరిణితి చెందుతున్నా కొద్ది విస్మరించిన వర్గాలు ఒక్క చోటుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ బిల్లులు అంటే.. ఆ ఒక్క వర్గం లొల్లి కాదు ఇది అందరి లొల్లి అని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. కొమురవెల్లి మలన్నకు ప్రభుత్వం తరఫున కేసీఆర్ 130 ఎకరాల మాన్యం భూమిని అందించాలన్నారు. కేసీఆర్ హయాంలో కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి జరిగిందని గుర్తుచేశారు. కొమురవెల్లి అభివృద్ధి కోసం బీఆర్ఎస్ హయాంలో చేసిన ఖర్చు రూ 50 కోట్లు.. తెలంగాణ రాష్ట్రానికి వరప్రదాయని అయిన ఒక రిజర్వాయర్‌కు మలన్న సాగర్ అని పేరు పెట్టుకోవడం జరిగింది అని కవిత గుర్తు చేశారు.

## ఘనంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

పల్లకీమోసిన నిర్మాత దిల్‌రాజ్

నిజామాబాద్, మార్చి22(సాక్ష్యం): నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం నర్సింగ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన ఇందూరు తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల రెండో రోజు శుక్రవారం జరిగిన ఉత్సవాల్లో ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, ఆయన సోదరులు నరసింహారెడ్డి, విజయసింహారెడ్డి, నాయకులు పల్లకీ సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేష వాహనంపై స్వామిని ఊరేగించారు. ఆచార్య గంగోత్రి రామానుజదాసు స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాలు శాస్త్రోక్తంగా జరుగుతున్నాయి. శేష వాహనం వల్ల నాగ దోషాలు తొలిగిపోతాయని స్వామి అన్నారు. యజ్ఞాచార్యులు ఆచార్య శిఖామణి స్వామి, శ్రీకర్ కుమారాచార్యులు, స్వామి రోహిత్ కుమా రాచార్యులు, విజయ్ స్వామిల ఆధ్వర్యంలో పూజాదికార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సారెడ్డి, నరాల సుధాకర్, ప్రసాద్, నరేందర్, రాజేశ్వర్, రమేష్, సాయిలు, భా స్కర్, మురళి, చిన్నయ్య, గంగారెడ్డి, నరేష్, సురేష్, రవి, పాల్గొన్నారు.

## కూలీలతో వెళ్తున్న టాటా ఏస్ ట్రాలీ బోల్తా

16 మంది కూలీలకు గాయాలు

మంథని,మార్చి22(సాక్ష్యం): పెద్దపల్లి జిల్లా మంథని మండలం నాగేపల్లి క్రాస్ రోడ్డు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం ఉదయం వ్యవసాయ కూలీలతో వెళ్తున్న టాటా ఏస్ ట్రాలీ అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో 16మంది కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానికుల సహాయంతో పోలీసులు మంథనిలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. గాయపడినవారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. మంథని మండలంలోని బట్టుపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు మల్లారంలో మిర్చి ఏరేందుకు టాటా ఏస్ వాహనంలో బయలుదేరారు. ఈ క్రమంలో మంథని- కాటారం ప్రధాన రహదారిపై నాగేపల్లి క్రాస్ రోడ్డు వద్ద ట్రాలీ స్టీరింగ్ రాడ్డు ఉడిపోవడంతో అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న 16 మంది కూలీలకు తీవ్రంగా గాయాలయ్యాయి. వారిలో బొందల కిష్టమ్మ, అప్పల శైలజ, అప్పల వనిత పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించారు. మిగిలినవారిని పెద్దపల్లి, గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటళ్లకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఇద్దరు వ్యాపారులమోసం చేసిన కేటుగాడు

అమెరికా డాలర్లు, గోల్డ్‌లతో పరారీ

హైదరాబాద్,మార్చి22(సాక్ష్యం): ఇద్దరు వ్యాపారుల దృష్టి మరల్చిన కేటుగాడు ఏకంగా అర కిలో బంగారం, 18 వేల అమెరికన్ (యూఎస్) డాలర్లు ఎత్తుకెళ్లాడు. ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. హైదరాబాద్ నార్సింగి ప్రాంతానికి చెందిన చంద్రశేఖర్ ఆన్‌లైన్‌లో గోల్డ్ బిజినెస్ వ్యాపారం చేస్తుంటారు. నల్లగండ్లకు చెందిన రఫీ మనీ ఎక్స్చేంజ్ వ్యాపారం చేస్తుంటారు. అయితే వారిద్దరికీ స్టీఫెన్ అనే పేరుతో ఓ వ్యక్తి శుక్రవారం ఫోన్ చేశాడు. బంగారం, అమెరికన్ డాలర్లు కొంటానని చెప్పాడు. గచ్చిబౌలి సెంట్రో మాల్‌లో కలుద్దామని వారిని అక్కడికి రప్పించాడు. బాధితులను మాల్ లోపల ఓ రూమ్‌కి తీసుకెళ్లాడు కేటుగాడు. అనంతరం వారి నుంచి గోల్డ్ బిస్కట్లు, డాలర్లు తీసుకున్నాడు. వారిద్దరినీ అక్కడే ఉండమని, తాను వెళ్లి ఒక్క నిమిషంలో నగదు తెస్తానని చెప్పాడు. స్టీఫెన్ మాటలు నమ్మిన బాధితులిద్దరూ అక్కడే కూర్చుండిపోయారు. ఎంతకీ రాకపోవడంతో మాల్ మొత్తం వెతికారు. అయినా స్టీఫెన్ జాడ మాత్రం తెలియలేదు. దీంతో మోసపోయామని గుర్తించిన చంద్రశేఖర్, రఫీ.. గచ్చిబౌలి పోలీసులను ఆశ్రయించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి స్టీఫెన్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అయితే నిందితుడి వివరాలను పోలీసులు ఆరా తీస్తున్నారు. సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా అతను ఎవరనే విషయాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. స్టీఫెన్ పాత నేరస్థుడా లేదా కొత్తగా మోసాలు మొదలుపెట్టాడా? అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.

## సైకో వీరంగం.. రోడ్డుపై వెళ్లేవారిపై దాడి

హైదరాబాద్,మార్చి22(సాక్ష్యం): రోడ్డుమీదపోయే వారిపై ఇష్టమొచ్చిన విధంగా ఓ సైకో దాడి చేసిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. ఐటీ కారిడార్ సూర్య ఆస్పత్రి వద్దకు ఓ సైకో చేరుకున్నాడు. కాసేపు రోడ్డుపక్కన సైలెంట్‌గా కూర్చున నిందితుడు ఒక్కసారిగా రోడ్డుపైకి దూకేశాడు. పార్క్ చేసి ఉంచిన కార్లను రాళ్లు, కర్రలతో ధ్వంసం చేశాడు. రోడ్డుపై వెళ్తున్న ప్రతి వారిపైనా ఏకంగా కత్తితో దాడి చేశాడు. సైకో దాడిలో పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి.



# తెలంగాణలో మళ్లీ అధికారం బీఆర్ఎస్‌దే



మొదటిపేజీ తరువాయి..

కల్యాణ లక్ష్మీ ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి అని కేసీఆర్ సూచించారు. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడు కాదు. బలవంతంగా మనల్ని ఆంధ్రాలో కలిపారు. ఈ నేలపై ఎవరు శాశ్వతం కాదు. ఆనాడు మోడీ నా మెడపై కత్తి పెట్టినా.. తెలంగాణ కోసం నేను ఎక్కడ వెనకడుగు వేయలేదు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. రామగుండం లో గెలిచిన ఎమ్మెల్యే ఓ సన్నాసి. తెలంగాణని ఆనాడు ఇందిరాగాంధీ మోసం చేసింది అని కేసీఆర్ ధ్వజమెత్తారు.తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. పదేళ్ల పాలనలో ఎలాంటి ఇబ్బందులు లేవని.. ఇప్పుడు రాష్ట్రం సమస్యల వలయంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది భారాస మాత్రమేనని పేర్కొన్నారు. అందరూ ఒక్కో కేసీఆర్‌ల తయారు కావాలన్నారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. గోదావరి గోస పేరుతో గోదావరిఖని నుంచి ఎర్రవెల్లి వరకు పాదయాత్ర చేపట్టిన రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంఘీభావం ప్రకటించారు. శనివారం నాడు ప్రజ్ఞాపూర్‌కు చేరుకున్న పాదయాత్ర వద్దకు వచ్చిన కల్వకుంట్ల కవిత గోదావరి గోస పాదయాత్రకు స్వాగతం పలికి ఈ సందర్భంగా కోరుకంటి చందర్‌ను అభినందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ బ్యారేజీ విషయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి కుట్ర చేశాయని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలు కలిసి మేడిగడ్డపై దుష్ప్రచారం చేశారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. బ్యారేజీకి పర్రె పట్టిందని కాంగ్రెస్ పార్టీ ఆరోపించడం, ఆ మరుసటి నాడే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్డీఎస్ఏను పంపించడం వంటివి జరిగాయని గుర్తు చేశారు. మరి ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం జరిగి నెల రోజులు గడుస్తున్నా... ఎన్డీఎస్ఏ వాళ్లు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. దీని వెనుక ఉన్న కుట్రను ప్రజలు గమనించాలని కోరారు. కాళేశ్వరం నీళ్లు వినియోగించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పొలాలను ఎండబెడుతూ రైతుల నోట్లల్లో మట్టికొడుతున్నదని ధ్వజమెత్తారు. లక్షాలది ఎకరాలు ఎండిపోతున్నా సిగ్గులేకుండా కాంగ్రెస్ నాయకులు చూస్తూ కూర్చున్నారు తప్ప రైతుల కష్టాలను చూడడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ కళ్లు తెరిపించడానికి రామగుండం నుంచి జెండా ఎత్తుకొని కోరుకంటి చందర్ వచ్చారని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీపై పోరాటం చేస్తేనే తెలంగాణ వచ్చిందని, ఇప్పుడు కూడా కాంగ్రెస్‌పై పిడికిలి ఎత్తి పోరాటం చేస్తేనే పొలాలకు నీళ్లు వస్తాయని ఎమ్మెల్సీ కవిత అన్నారు. నీటి కోసం పాదయాత్ర చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కృషి అభినందనీయమని కొనియాడారు. ఒకప్పుడు తలాపున పారేటీ- గోదారి... మన బతుకులు ఎడారి అని పాడుకున్న తెలంగాణను కేసీఆర్ గోదావరి నీటితో చెరువును నింపి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారు. ఎండాకాలంలో కూడా చెరువులు మత్తడి దుంకేలా గోదావరి నీటిని కేసీఆర్ సద్వినియోగం చేశారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించడం వల్లనే గోదావరి జలాలను ప్రతీ ఇంటికి చేరాయని స్పష్టం చేశారు.

# రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్



మొదటిపేజీ తరువాయి..

అధికారులు ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని, చిన్న పొరపాటుకు అవకాశం లేకుండా చూడాలని డిప్యూటీ-సీఎం తెలిపారు.
లా అండ్ ఆర్డర్, ఎలక్ట్రిసిటీ-, మంచినీరు వాటి అంశాలు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు. ఏర్పాట్లలో ఎలాంటి అనుమానాలు, ఇబ్బందులు ఎదురైనా అధికారులు మొహమాట పడకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఏర్పాట్లకి సంబంధించి రోజువారి సమీక్షను ప్రభుత్వ సలహాదారు, ఏర్పాట్ల కమిటీ-వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ రోజువారి సమీక్ష చేస్తారని తెలిపారు.సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, దావత్ ఏ ఇఫ్తార్ కు కూడా ఘనంగా ఏర్పాట్లు- చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ మా ప్రభుత్వం దావత్ ఏ ఇఫ్తార్ ను ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# మెట్రోరైల్ సమయం పొడిగింపు

## ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా నిర్ణయం

హైదరాబాద్,మార్చి22(సాక్ష్యం): హైదరాబాద్ మెట్రో రైలులో ప్రయాణించే పాసింజర్స్‌కు సమయాన్ని పొడిగిస్తూ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు లాస్ట్ మెట్రో రైలు నైట్ 11 గంటలకు బయలుదేరి 12 గంటలకు గమ్యస్థానానికి రీచ్ అవుతుంది. ఇకపై చివరి మెట్రో రైలు 12 గంటల 15 నిమిషాలకు బయలుదేరి 1:10 నిమిషాలకు గమ్యం చేరుకోనుంది. అయితే ఇక్కడో ట్విస్ట్ ఉంది. నాగోల్, ఉప్పల్ స్టేడియం, ఎన్‌జీఆర్ఐ స్టేషన్‌లలో మాత్రమే ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది. దీంతో ఉప్పల్ స్టేడియంలో జరిగే ఐపీఎల్ మ్యాచులు వీక్షించేవారికి.. ఆ మార్గాల గుండా ప్రయాణించేవారికి ఈ సౌకర్యం ఉపయోగకరం. మార్చి 22న నుంచి -2025 సీజన్ స్టార్ట్ అవుతున్న క్రమంలో మెట్రో ఈ సౌకర్యాన్ని కల్పించింది. మార్చి 22 నుంచి ఈ ఐపీఎల్ సీజన్ ముగిసేవరకు ఆ స్టేషన్స్ గుండా లాస్ట్ ట్రైన్స్.. రాత్రి 12.15 గంటలకు స్టార్ట్ అయ్యి.. 1.10 గంటలకు గమ్యస్థానాలకు చేరుకుంటాయని మెట్రో యాజమాన్యం వెల్లడించింది. భారత్‌లో బిగ్ క్రికెట్ ఫెస్టివల్ "ఐపీఎల్-2025" మార్చి 22 నుంచే స్టార్ట్ అవుతోంది. ఫస్ట్ మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ జట్లు తలపడుతున్నాయి. తెలంగాణలోని ఐపీఎల్ అభిమానులకు ఈసారి మాములు బోనాంజా కాదు.. ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియం ఈ సీజన్‌లో మొత్తం 9 మ్యాచ్‌లకు ఆతిథ్యమిస్తోంది. హైదరాబాద్‌లో జరగనున్న 9 మ్యాచుల్లో 7 లీగ్ మ్యాచ్‌లు కాగా.. ప్లేఆఫ్స్ మ్యాచ్‌లు 2 ఉన్నాయి. ఉప్పల్‌లో ఈ ఆదివారం జరిగే తొలి మ్యాచ్‌లో హోమ్ టీమ్ సన్‌రైజర్స్.. రాజస్థాన్ రాయల్స్‌తో తలపడుతుంది. తొలి మ్యాచ్ మధ్యాహ్నం ప్రారంభమవుతుండగా.. హైదరాబాద్‌లో జరిగే మిగిలిన మ్యాచ్‌లన్నీ రాత్రి 7.30 గంటలకు స్టార్టవుతాయి. ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్ మార్చి 27న లక్నో, ఏప్రిల్ 6న గుజరాత్, ఏప్రిల్ 12న పంజాబ్, ఏప్రిల్ 23న ముంబై, మే 5న ఢిల్లీ, మే 10న కోల్‌కతా టీమ్స్‌తో తలపడుతుంది. ఇక మే 20న క్వాలిఫయర్-1, మే 21న ఎలిమినేటర్ మ్యాచ్‌లు ఉప్పల్‌లో జరుగుతాయి.

## సన్నీయాదవ్‌పై లుక్‌ఔట్ జారీచేసిన పోలీసులు

హైదరాబాద్,మార్చి22(సాక్ష్యం): సూర్యాపేటలో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసు నమోదు అయ్యింది. నూతనకల్ పోలీస్‌స్టేషన్‌లో యూట్యూబర్ ఇన్‌ఫ్లూయెన్సర్ భయ్యా సన్నీ యాదవ్‌పై కేసు నమోదు చేశారు పోలీసులు. సన్నీయాదవ్ విదేశాల్లో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు.. లుక్‌ఔట్ సర్క్యులర్ జారీ చేశారు. ఈనెల 5న సన్నీ యాదవ్‌పై బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌పై సుమోటో కేసు నమోదు అయ్యింది. ఇప్పటికే కేసు నమోదు చేసిన పోలీసులు తాజాగా లుక్‌ఔట్ నోటీసులు జారీ చేశారు. త్వరలోనే అతడిని పట్టుకుంటామని సూర్యాపేట పోలీసులు చెబుతున్నారు. దేశ విదేశాల్లో బైక్‌పై రైడ్ చేస్తున్న సన్నీ యాదవ్.. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియా వేదికగా బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేశాడు. ఈ నేపథ్యంలోనే ఈనెల 5న నూతనకల్ పోలీస్‌స్టేసన్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పుడు లుక్‌ఔట్ నోటీసులు జారీ చేయడంతో ఎలాగైన సన్నీ యాదవ్‌ను విదేశాల నుంచి రప్పించి అరెస్ట్ చేయాలని పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక.. బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్ చేస్తున్న వారిపై రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు వరుసగా కేసులు నమోదు చేస్తున్నారు. హైదరాబాద్‌లోని నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్‌లో మైనంపల్లి హనుమంతరావు ఫిర్యాదు చేశారు. బెట్టింగ్ యాప్ ప్రమోట్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల్లో బెట్టింగ్ చేసి డబ్బు పోగొట్టుకొని ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మైనంపల్లి హనుమంతరావు ఫిర్యాదు చేశారు. అలాగే ఓయూలో బెట్టింగ్ యాప్ ప్రోత్సహిస్తున్న వారిపై జనసేన విద్యార్థి విభాగం ఫిర్యాదు చేసింది. బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహిస్తున్న జబర్దస్త్ వర్ష, హర్ష సాయిలపై జనసేన విద్యార్థి విభాగం అధ్యక్షుడు సంపత్ నాయక్ ఫిర్యాదు చేశారు. బెట్టింగ్ యాప్‌తో చావులకు కారణమైన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని పిర్యాదులో తెలిపారు. సినీ నటుడు అలీ సతీమణి జూబెద, లాస్య యూట్యూబ్ ఛానెల్స్‌ను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సంపత్ నాయక్ డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో పోలీస్ ఉన్నతాధికారి మృతి

మొదటిపేజీ తరువాయి..

వద్ద ఈ ఘటన జరిగింది. హయత్ నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అడిషనల్ డీసీపీగా విధులు నిర్వహిస్తున్న బాబ్జీ లక్ష్మారెడ్డి పాలెం సమీపంలోని మైత్రి కుటీర్‌లో కుటుంబంతో కలిసి ఉంటున్నారు. శనివారం ఉదయం ఆయన నడక కోసం హైదరాబాద్-విజయవాడ హైవే దాటే ప్రయత్నం చేశారు. ఆ సమయంలో వేగంగా వచ్చిన బస్సు రోడ్డు దాటుతున్న బాబ్జీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన ఘటనాస్థలిలోనే మృతి చెందారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే స్పాట్‌కు చేరుకున్నారు. ఆయన మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా, బాబ్జీ మృతితో పోలీస్ శాఖలోని ఆయన మిత్రులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఇటీవలే ఆయనకు అడిషనల్‌గా ప్రమోషన్ రాగా.. ప్రస్తుతం రాచకొండ కమీషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది.

## స్టాలింగ్ మీటింగ్‌లో పాల్గొన్న అందరికీ అవినీతి చరిత్ర

బీజేపీ అధ్యక్షుడి రేసులో నేను లేను : బండిసంజయ్

హైదరాబాద్,మార్చి22(సాక్ష్యం): స్టాలిన్ మీటింగ్‌లో అందరూ దొంగలేనని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ అంటూ గత కొద్దిరోజులుగా ప్రచారం జోరుగా సాగుతున్న క్రమంలో 'నేను రాష్ట్ర అధ్యక్ష రేసులో లేను, నాకే రావాలని కోరుకోవడం లేదు' అని తేల్చి చెప్పేశారు. అలాగే సోషల్ మీడియా, మీడియాలో వచ్చే పేర్లపై, ప్రచారం చేసుకునే నేతలపై అధిష్టానం సీరియస్‌గా ఉందని వెల్లడించారు.
డీలిమిటేషన్‌పై చెన్నైలో తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన జరుగుతున్న దక్షిణాది రాష్ట్రాల సమావేశంపై స్పందించారు. స్టాలిన్ మీటింగ్‌లో ఉన్నది అందరూ దొంగలే అంటూ కామెంట్స్ చేశారు. లిక్కర్ స్కామ్, ల్యాండ్ స్కామ్ ముఠాలు మీటింగ్ పెట్టుకున్నాయని దుయ్యబట్టారు. మీటింగ్‌లో పాల్గొన్న పార్టీలకు అవినీతి చరిత్ర ఉందన్నారు. కేసీఆర్ కుటుంబానికి నోటీస్ ఎందుకు ఇవ్వవు రేవంత్ అని ప్రశ్నించారు. డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభమే కాలేదని తెలిపారు. తమిళనాడులో డీఎంకే వెయ్యి కోట్ల లిక్కర్ స్కామ్ చేసిందని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏర్పడి 15 నెలలు అయినా రైతులను పట్టించుకోవడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

**ఫారమ్ నం. URC-2**

**అధ్యాయం XXI లోని పార్ట్ I కింద రిజిస్ట్రేషన్ గురించి నోటీసు ఇచ్చే ప్రకటన**
**[ కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 374(బి) మరియు కంపెనీల (రిజిస్టర్ చేయడానికి అధీకృత) రూల్స్, 2014లోని రూల్ 4(1) ప్రకారం ]**

1. కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 366 లోని సబ్-సెక్షన్ (2) ప్రకారం, కృష్ణ జ్యువెలర్స్ పెరల్స్ అండ్ జెమ్స్ భాగస్వామ్య సంస్థను కంపెనీల చట్టం 2013 లోని చాప్టర్ XXI లోని పార్ట్ I కింద షేర్ల ద్వారా పరిమితం చేయబడిన కంపెనీగా నమోదు చేయవచ్చని హైదరాబాద్‌లోని రిజిస్ట్రార్‌కు దరఖాస్తు చేయబడ్డారని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది.
2. కంపెనీ యొక్క ప్రధాన లక్ష్యాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: నిర్మాతలు, ప్రాసెసర్లు, తయారీదారులు, వ్యాపారులు, కొనుగోలుదారులు, విక్రేతలు, రిటైలర్లు, కటింగ్, పాలిషింగ్, కన్సైనర్లు లేదా ఆభరణాల లోహాలు, బులియన్ బంగారం, ఆభరణాలు, వెండి, వజ్రాలు, లోహాలు, విలువైన రాళ్ళు, పురాతన వస్తువులు మరియు కళాకృతి వస్తువులను విక్రయించేవారిగా వ్యాపారాన్ని కొనసాగించడం. బంగారు, వెండి, ఆభరణాల వ్యాపారులు, రత్నాలు, ముత్యాలు మరియు వజ్రాల వ్యాపారుల వ్యాపారాన్ని అన్ని లేదా ఏదైనా నిర్వహించడానికి.
3. ప్రతిపాదిత సంస్థ యొక్క ముసాయిదా మెమోరాండం మరియు అసోసియేషన్ యొక్క కథనాల కాపీని 8-2-293/82/A/1222, గ్రౌండ్ ఫ్లోర్, రోడ్ నెం: 36, జూబ్లీహిల్స్, హైదరాబాద్- 500033 తెలంగాణ కార్యాలయంలో తనిఖీ చేయవచ్చు.
4. ఈ దరఖాస్తుపై అభ్యంతరం వ్యక్తంచేసే ఎవరైనా తమ అభ్యంతరాన్ని సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (CRC), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (IICA), ప్లాట్ నెం. 6,7, 8, సెక్టార్ 5లోని రిజిస్ట్రార్‌కు లిఖితపూర్వకంగా తెలియజేయవచ్చని దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది. IMT మనేసర్, జిల్లా గుర్గావ్ (హర్యానా), పిన్‌కోడ్-122050, ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి ఇరవై ఒక్కరోజులలోపు, దాని నమోదిత కార్యాలయంలో కంపెనీకి కాపీతో.

**ఈ 23వ తేది మార్చి 2025.**

కోసం మరియు తరపున
కృష్ణా జేవేలర్స్ పర్ల్స్ ఎండ్ జెమ్స్

సం/- ఉమేష్ కుమార్ అగర్వాల్ భాగస్వామి
సం/- ఆర్తి అగర్వాల్ భాగస్వామి
సం/- మిలిత్ అగర్వాల్ భాగస్వామి

MANAPPURAM HOME FINANCE LTD.

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్ అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబాయి-400093
Contact No.022-68194000/022-66211000. Branch: THIRUMALA TALIES X ROAD

**అమ్మకం కమ్ వేలం ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద క్ర.సం.1 లో పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు మేము ఈ అమ్మకపు నోటీసును జారీ చేస్తున్నాము, ఈ తేదీ నుండి 30 రోజుల్లోపు క్రింద పేర్కొన్న విధంగా బాధ్యతను క్లియర్ చేయాలని వారికి సలహా ఇస్తున్నాము, లేకుంటే దిగువ వివరణలో పేర్కొన్న సెక్యూర్ చేయబడిన ఆస్తిని సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002లోని నియమం 8లోని సబ్ రూల్ 6లోని సెక్షన్ 13(4)లోని నిబంధనల ప్రకారం క్రింద పేర్కొన్న తేదీన పబ్లిక్ వేలం ద్వారా విక్రయిస్తారు. బకాయిల రికవరీ కోసం క్రింద పేర్కొన్న తేదీన క్ర.సం.1 లో రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు వేలం నోటీసును కూడా ఇస్తున్నాము.

| క్ర. సం. | లోన్ అకౌంట్ నంబర్ | రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు & గ్యారంటర్/ల పేరు | స్థిరాస్తి యొక్క వివరణ | స్వాధీనతా తేదీ | బకాయి మొత్తం అమౌంట్ రూ.లో | రిజర్వ్ ధర మరియు ఇఎండి అమౌంట్ రూ.లో | ప్రాపర్టీ తనిఖీ తేదీ | వేలం తేదీ & సమయం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | NLAP011 2003876 | జొన్నలగడ్డ రాంబాబు, జొన్నలగడ్డ విజయమ్మ, కోట సురేష్ | సర్వే నం.80/c, అయ్యగారిపేట రెవెన్యూ గ్రామం కల్పతరు రోడ్, సత్తుపల్లి మున్సిపాలిటీ, సత్తుపల్లి మండలం ఖమ్మం, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ దగ్గర, వాటర్ ట్యాంక్, సత్తుపల్లి, పి.ఓ. సత్తుపల్లి, ఖమ్మం, తెలంగాణ, పిన్: 507303 | 21-02-2025 | రూ. 6,22,129/- | రూ. 10,66,500/- & రూ. 2,66,625/- | 29-03-2025 | 30-04-2025 సా॥ 03:00 వరకు |

**వేలం స్థలం:** మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్. ఇంటి నెం: 2-4-95, మహిళా పోలీస్ స్టేషన్ దగ్గర, మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా రోడ్ బోయిగల్లి, వీక్లీ బజార్, శివాజీ నగర్, తిరుమల టాలీస్ X రోడ్ నిజామాబాద్-503001

నిబంధనలు & షరతులు: [1] వేలంలో పాల్గొనడానికి, ఉద్దేశించిన బిడ్డర్లు "మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరుతో DD ద్వారా ఎర్నెస్ట్ మనీ డబ్బును డిపాజిట్ చేయాలి. [2] విజయవంతమైన బిడ్డర్ తనకు అనుకూలంగా నిర్ణయించబడిన బిడ్ మొత్తంలో 25% వెంటనే చెల్లించాలి, డిపాజిట్ చేసిన ఎర్నెస్ట్ మనీ మినహాయించి మరియు మిగిలిన అమ్మకపు ధరను అమ్మకం సమాచారం అందిన తేదీ నుండి 15 రోజుల్లోపు చెల్లించాలి. [3] విజయవంతమైన బిడ్డర్ చెల్లింపులు చేయడంలో డిఫాల్ట్ అయితే లేదా అమ్మకపు నిబంధనలకు కట్టుబడి ఉండకపోతే, ఇప్పటికే డిపాజిట్ చేసిన మొత్తం జప్తు చేయబడుతుంది మరియు అతను/ఆమె అటువంటి జప్తు చేయబడిన మొత్తంపై ఎటువంటి క్లెయిమ్ కలిగి ఉండరు. [4] ఏదైనా కారణం చేత, పబ్లిక్ వేలం రోజున, రిజర్వ్ ధర కార్యరూపం దాల్చకపోతే, అధీకృత అధికారి రుణగ్రహీతలు/లు, సహ-రుణగ్రహీతలు/లు, హామీదారులు/లు మరియు సాధారణ ప్రజలకు ఎటువంటి నోటీసు ఇవ్వకుండా, సంబంధిత ఆస్తిని ఆ తర్వాత అనుకూలమైన తేదీలో వ్యవహరించడానికి టెండర్ / ప్రైవేట్ ఒప్పందాన్ని కోరే హక్కును కలిగి ఉంటారు. [5] అమ్మకం **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** అనే దానిపై ఉంటుంది, ఆసక్తి ఉన్న వ్యక్తులు ఆస్తి యొక్క టైటిల్ మరియు ప్రభుత్వం / సెమీ గవర్నమెంట్ విభాగం నుండి క్లెయిమ్‌లు/బకాయిలు ఏవైనా ఉంటే స్వతంత్ర విచారణలు చేసుకోవాల్సిందిగా సూచించడం జరుగుతుంది.. ఈ ఆస్తులపై చెల్లించాల్సిన మరియు చెల్లించాల్సిన ఏదైనా చట్టబద్ధమైన లేదా ఇతర బకాయిలను కొనుగోలుదారులు/బిడ్డర్లు మాత్రమే భరించాలి. ఆస్తి బదిలీకి సంబంధించిన స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బదిలీ రుసుము మొదలైన ఏవైనా ఖర్చులను కొనుగోలుదారు మాత్రమే భరించాలి మరియు కంపెనీ ఏ విధంగానూ దానికి బాధ్యత వహించదు. [6] ఈ ప్రకటన / అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతులను జోడించడం లేదా తొలగించడం వంటి ఎటువంటి కారణాన్ని పేర్కొనకుండా, తన అభీష్టానుసారం, అన్ని లేదా ఏవైనా బిడ్‌లను అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి లేదా వేలాన్ని వాయిదా వేయడానికి / రద్దు చేయడానికి అధీకృత అధికారికి హక్కు ఉంది. [7] EMD మొత్తాన్ని చెల్లించిన తర్వాత, వేలం తేదీకి ముందు కార్యాలయ సమయాల్లో కంపెనీ వద్ద ఉన్న ఆస్తి పత్రాల కాపీలను ధృవీకరించవచ్చు. 8] పైన వివరించిన ఆస్తిని కొనుగోలు చేయడానికి ఇది ఆఫర్ కాదని, వేలం / బిడ్డింగ్‌లో పాల్గొనడం ద్వారా కొనుగోలు చేయడానికి ఆఫర్ చేయడానికి ప్రజలకు ఆహ్వానం మాత్రమే అని దయచేసి గమనించండి.

తేది :24/03/2025, ప్రదేశం : తెలంగాణ

సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ కోసం

## కిట్స్ విద్యార్థినికి గేట్ ఆల్ ఇండియా ర్యాంక్



కోదాడ మార్చి 22 (సాక్ష్యం)స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న సున్నం నాగవేణి అనే విద్యార్థిని ఆలిండియా గేట్ ఫలితాల్లో 326 ర్యాంక్ సాధించడం జరిగింది.ఈ గేట్ ర్యాంక్ సాధించిన విద్యార్థినికి కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ ,కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున్ రావు, ప్రిన్సిపల్ డాక్టర్ పి గాంధీ, విభాగాధిపతి డాక్టర్ శివాజీ, ఈ ఈ ఈ అధ్యాపక సిబ్బంది అభినందించారు

## యూనిఫైడ్ కౌన్సిల్ పరీక్షలో జయ విద్యార్థుల హవా




కోదాడ మార్చి 22 (సాక్ష్యం) యూనిఫైడ్ కౌన్సిల్ జాతీయ స్థాయిలో నిర్వహించిన సైన్స్ టా లెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ లో పట్టణంలోని జయ ఐఐటీ ఒలంపియాడ్ స్కూల్ నుండి 17 మంది విద్యార్థులు గోల్ మెడల్ సాధించినట్లు కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. తమ విద్యార్థులు కీర్తి, హృతిక్ వర్మ, రితిక్ రెడ్డి, తేజస్విని, జాహిద్, నందు, జశ్విత, వంశిక, ఆరాధ్య, నౌహియ ఫర్దస్ ఖాన్, ఇంతియాజ్, శ్రీచరణ్, మిన్హాజ్, వికాస్, లలితాదిత్య, అబ్దుల్ ముసావ్విర్, అక్షయ్ లు గోల్ మెడల్స్ సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు అభినందించారు.

## ప్రభుత్వ విధానాలకు నిరసిస్తూ దిష్టిబొమ్మ దగ్ధం



మిర్యాలగూడ డివిజన్ మార్చి 22 (సాక్ష్యం న్యూస్) సమస్యలు పరిష్కరించాలని అసంఘటిత రంగ కార్మికులు ఆందోళనకు సిద్ధం కాగా ప్రభుత్వం పోలీసులతో నాయకులను ముందస్తు చేయడం నిరసిస్తూ శనివారం మిర్యాలగూడ లోని సాగర్ రోడ్డులో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా హమాలీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం కార్మికులు ఆందోళన చేసేందుకు వెళుతున్న నాయకులను చేయడం సరైనది కాదన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అణిచివేసేందుకు ప్రభుత్వం చూస్తుందని ఆరోపించారు. వెంటనే అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గుణగంటి రామచంద్ర, దానం గాలయ్య, వల్లపు రావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు...



మిర్యాలగూడ డివిజన్ మార్చి 22 (సాక్ష్యం న్యూస్) నల్గొండ జిల్లా దామరచర్ల మండలం పరిధిలోని నర్సాపురం గ్రామానికి చెందిన మాలోత్ కిషన్ నాయక్ కుమార్తె వివాహ వేడుకలో మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు శనివారం పట్టణంలోని బండి కన్వెన్షన్ హాల్ లో నూతన వధూవరులను ఆశీర్వదించారు. భాస్కర్ రావు వెంట టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి , నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ నాయక్, జాను నాయక్, కోటయ్య నాయక్, సేవా నాయక్,సక్రం నాయక్, మాలోతు కిషన్ నాయక్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండలి లింగయ్య మృతికి సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే



మిర్యాలగూడ డివిజన్ మార్చి 22 (సాక్ష్యం న్యూస్) నల్గొండ జిల్లామిర్యాలగూడ నియోజకవర్గంలో తుంగపాడు గ్రామానికి చెందిన మండలి లింగయ్య (70) మృతి చెందారు. కొద్ది రోజుల నుంచి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ శనివారం తెల్లవారుజామున చనిపోయినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు తుంగపాడు గ్రామానికి చేరుకున్నారు. లింగయ్య భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. భాస్కర్ రావు వెంట నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శాగం ఆదిరెడ్డి, సజ్జల శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల ఫణికుమార్, బత్తుల లక్ష్మయ్య, గోవర్ధన్, మహేష్, రామకృష్ణారెడ్డి, రవీందర్ నాయక్, రామ్ చరణ్ తదితరులు ఉన్నారు.

## మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే సమీక్ష

బోయిన్ పల్లి మార్చ్ 22 (సాక్ష్యం న్యూస్)మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా కింది అంశాలపై చర్చించారు.సింగిల్ ఫేస్ విద్యుత్ కనెక్షన్లను త్రీ ఫేస్కు మార్చడం,అవసరమైన ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడం,నీటి నిల్వలు, మురుగునీటి పారుదల కోసం బాక్స్ డ్రైన్ల నిర్మాణం, వేసవి కాలంలో మంచినీటి సరఫరా నిలకడగా ఉండేలా అధికారులతో సమీక్ష నిర్వహించడం,కొత్త రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ అవసరాలను గుర్తించి ప్రతిపాదనలు రూపొందించడం జరిగింది.ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అధికారులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తిచేసేందుకు కృషి చేయాలని నాయకులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కి గౌడ్, సునీత రాము యాదవ్, సీనియర్ నాయకులు రావుల అంజయ్య, పరశురామ్ రెడ్డి, డోలి రమేష్, ఢిల్లీ పరమేశ్, వాసాగోని శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్, సిద్ధి రాములు, చిన్న యాదవ్, వెంకటేష్ యాదవ్, బైరి అనిల్, శోభన్, సందీప్ యాదవ్ నవిణ్, శరణ్, గిరి, సతీష్, తదితరుల పాల్గొన్నారు.



# ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోండి

### మేయర్ గుండు సుధారాణి



ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : ప్రభుత్వం కల్పించిన ప్లాట్లు లేఔట్ల క్రమబద్ధీకరణ సువర్ణ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి సూచించారు.శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ పురోగతి, నాన్ కమర్షియల్ గా అనుమతి పొంది కమర్షియల్ గా వినియోగిస్తున్న భవనాల గుర్తింపు, నాలాల విస్తరణ, ఎన్క్రోచ్మెంట్ల తొలగింపు తదితరాంశాలపై పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్షించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 26 ఆగస్టు 2020 వరకు రిజిస్ట్రేషన్ చేసుకొని ఉన్న ప్లాట్ల, నాన్ లే అవుట్ లకు ఈనెల 31 వరకు ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపులో ప్రభుత్వం 25శాతం రాయితీకి అవకాశం కల్పించిందని, అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్లాట్ల కొనుగోలు చేసి సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ కలిగిన వారికి కూడా ఈ నెల 31 తేదీ లోగా ఎల్ఆర్ఎస్ చేసుకుంటే 25శాతం రాయితీ వర్తిస్తుందన్నారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కల్పించిన ఈ సువర్ణ అవకాశాన్ని చేసుకోవాలని ప్రజలను కోరారు. ఎల్లారీస్ కొరకు ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎల్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ కొరకు సంబంధించి ఏదైనా సలహా కోసం జి డబ్ల్యు ఎం సి వ్యాప్తంగా ఏర్పాటుచేసిన పది హెల్ప్ డెస్క్ లలో సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. కేవలం ఎనిమిది రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించి ప్రజల్లో చైతన్యం కల్పించాలని మేయర్ కోరారు. అర్హులైన వారికి ఆర్పీల ద్వారా ప్రతిరోజు ఫోన్ ద్వారా గుర్తు చేస్తూ వారిలో అవగాహన కల్పించిప్లాట్లు క్రమబద్ధీకరణ చేసుకునేలా చూడాలన్నారు.క్రమబద్ధీకరించని ప్లాట్లల్లో ఎలాంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వబోమని తెలిపారు.జిడబ్ల్యూ ఎంసీ పరిధిలో లక్ష ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు రాగా 68 వేలు ఆమోదం పొంది, 3 వేల మంది ఫీజు కట్టారని, 1200 మందికి ప్లాట్ల క్రమబద్ధీకరణ ప్రొసీడింగ్లు ఇవ్వడం జరిగిందన్నారు.బల్దియా వ్యాప్తంగా గృహ వినియోగానికి అనుమతులు పొంది కమర్షియల్ గా వియోగించుకుంటున్న భవనాలను నియమించిన బృందాల ఆధ్వర్యంలో గుర్తించి వాటి పన్నును రివైజ్ చేయాలని, ఖాళీ స్థలాలపై పన్ను విధించాలని, మేయర్ ఈ సందర్భంగా అధికారులను కోరారు.వచ్చే వర్షాకాలంలో నగర ముంపు నివారణ నిమిత్తం చేపట్టే చర్యలలో భాగంగా హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో నియమించిన ఎన్ఫోర్స్మెంట్ బృందాలు ఏప్రిల్ 15వ తేదీ నుండి గ్రేటర్ వరంగల్ లోని ప్రధాన నాలాలను విస్తరణ చేయడంతో పాటు నాలాల కిరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించాలని మేయర్ ఆదేశించారు.ఈ సమావేశంలో బల్దియా సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఏసీపీలు శ్రీనివాస్ రెడ్డి, ఖలీళ్, నశ్రీన్ బానో, ఇంచార్జి ఇర్షాద్, రజిత, టిపిఎస్ లు తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యాలకు ప్రతీక ఇఫ్తార్ విందు

* మెదక్ రెవెన్యూ డివిజనల్ అధికారి రమాదేవి
* గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇంత ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు



సాక్ష్యం (మెదక్ ప్రతినిధి మార్చి 22) పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక అని ఆర్డిఓ రమాదేవి అన్నారు.శుక్రవారం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ బాలాజీ గార్డెన్లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులో మెదక్ ఆర్డీవో రమాదేవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు, మైనారిటీ సంక్షేమ అధికారి జాముల నాయక్, ఇతర ప్రజా ప్రతినిధులతో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు లాంటి కార్యక్రమాలు ప్రజలలో సోదర భావాన్ని పెంపొందిస్తాయన్నారు.కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇంత ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరుగుతుందని. చెప్పారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు.సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ అధికారి జమ్మల నాయక్, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఇఫ్తార్ విందులో మత పెద్దలు జావిద్ మౌలానా, ఖాబిల్, ఫజల్ అడ్వకేట్, మిల్లీ అసోసియేషన్ అధ్యక్షులు ఒమర్ ఖాన్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సూపి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్, మల్ సాబ్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మజర్, సయ్యద్ ఒమర్ మోహియుద్దీన్, మునీర్ మొహియుద్దీన్, తాహెర్, హైమద్ అలీ బేగ్,తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి నష్టపరిహారం ఇవ్వాలె



బ్యూరో చీఫ్ వరంగల్ మార్చ్ 22 గొర్రెల షెడ్ ను అతి కిరాతకంగా కాల్చి వేసిన వారిపై చర్యలు తీసుకొని భాధితునికి నష్టపరిహారం ఇవ్వాలె బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు భాధితులను పరామర్శించి మాట్లాడారు వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఖిని వరంగల్ చింతల్ గ్రౌండ్ ప్రాంతంలో నిన్న రాత్రి సమయంలో గుర్తుతెలియని దుండగులు అక్కడే ఉన్నటువంటి గొర్రెల షెడ్డును అతి కిరాతకంగా కాల్చి వేయడం జరిగింది, దానిలో సుమారుగా 400 పైచిలుకు గొర్రెలు కాలి బూడిద అయినాయి, సంఘటన స్థలాన్ని చేరుకొని అగ్నికి ఆహుదైన గొర్రెల షెడ్డును పరిశీలించి, బాధితులను పరామర్శించి ఈ సంఘటన వెనుక ఎవరున్నారు వారిపై తగిన చర్యలు తీసుకొని ప్రభుత్వం వీరికి అండగా నిలవాలని బిజెపి రాష్ట నాయకులు వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు కోరారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్ జిల్లా కౌన్సిలింగ్ నెంబర్ ఎలాబోయిన చంద్రమోహన్ డివిజన్అ ధ్యక్షులు అంకాల జనార్ధన్ బిజెపి నాయకులు ఇనుముల అరుణ్ అమర్ గౌడ్ వేల్పుల నందు తాళ్లపల్లి రమేష్ ప్రసాద్ రాజు షాయబ్ షేక్ స్థానిక నాయకులు కొప్పుల క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ వాత్సల్య పథకానికి అర్హుల జాబితా సిద్ధంచేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : మిషన్ వాత్సల్య పథకానికి అర్హులైన వారి జాబితాను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మిషన్ వాత్సల్య పథకం అర్హుల ఎంపిక పై జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జిల్లాలో రెండు వందల పదహారు మంది లబ్దిదారులను ఎంపిక చేసినట్లు కలెక్టర్ కు తెలియజేశారు. జిల్లాలో మిషన్ వాత్సల్య పథకానికి 7 కేటగిరీలలో ఎంపికచేసామని, ఎంపిక ప్రక్రియ గ్రామ స్థాయిలో అంగన్వాడీ టీచర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ప్రాజెక్ట్ స్థాయిలో ఐసిడిఎస్ సిడిపివొ సూక్ష్మ పరిశీలన, సామాజిక దర్యాప్తు నివేదిక అనంతరం నివేదికను, సంబంధిత అర్హులను బాలల సంక్షేమ సమితి ముందు ప్రవేశపెట్టి, జిల్లా స్థాయి స్పాన్సర్షిప్ కమిటీ ఆమోదించగా అర్హులను ఎంపిక చేశామని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పథకానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారిని గుర్తించి ఈ పథకానికి ఎంపిక చేయాలన్నారు. ఎంపిక చేసే జాబితాలో తల్లితండ్రులు లేని బాలబాలికలకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న తల్లిదండ్రులు, తల్లి లేదా తండ్రి ఇరువురు వదిలేయగా సంరక్షకుల వద్ద ఆశ్రయం పొందుతున్న వారికి,వితంతు మహిళలు, రక్షణ సంరక్షణ విద్యా వైద్య పోషకాహార అవసరతలు ఉన్న బాలబాలికలను గుర్తించి అర్హులుగా ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, బాలల సంక్షేమ సమితి చైర్పర్సన్ అన్నమనేని అనిల్ చందర్ రావు, సీడీపీఓలు ఎం విశ్వజ, కె స్వాతి, స్వరూప,బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్. అవంతి, జిల్లా చైల్ ప్రొటెక్షన్ ఇన్చార్జి ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, ఎఫ్ఎంఎంఎస్ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక, శిశు గృహ ఇన్చార్జి మేనేజర్ ఏ మాధవి, సోషల్ వర్కర్లు ఎం. శ్రీనివాసులు,జి సునీత,ఎస్ చైతన్య,ఓఆర్డబ్ల్యూ పి విజయ్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ సమస్యను పరిష్క రించిన సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను




సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :దాసరి రామలింగం తండ్రి లక్ష్మీనారాయణ,వయస్సు 78 సంవత్సరాలు, రిటైర్డ్ టీచర్,నివాసం నంగునూరు అతను తన రిటైర్డ్ అయిన డబ్బులతో ఒక సంవత్సరం క్రితము నంగునూరు గ్రామ శివారులో కారంపూరి వైకుంఠం వద్ద ఒక్క ఎకరం స్థలము మరియు నడవడానికి బాటను డబ్బులు ఇచ్చి కొనుగోలు చేసినాడు.రెండు నెలల క్రితం దాసరి రాజలింగంకు ఇచ్చిన బాటను వైకుంఠం అల్లుడు వేముల రమేష్ తండ్రి వెంకటయ్య,నివాసం పెద్ద సముద్రాల అతను జెసిబి తో బాటలోనుండి నడవకుండా మొత్తం గుంతలు తీసినాడు ఎవరికి చెప్పినా సమస్య పరిష్కరించకపోవడంతో ఫి ర్యాది దాసరి రాజలింగం సిద్ది పేట రూ రల్ సీఐ కార్యాలయానికి వచ్చి దర ఖాస్తు ఇచ్చినాడు రూరల్ సీఐ శ్రీను సీనియర్ సిటిజన్ యొక్క సమస్యను పరిష్కరించాలని ఉద్దేశంతో ఎలాంటి జాప్యం లేకుండా అదే రోజు సంఘటన స్థలానికి వెళ్లి బాటలో గుంతలు తీసిన స్థలాన్ని పరిశీలించి వైకుంఠం మరియు వేముల రమేష్ ను పిలిపించి కౌన్సి లింగ్ నిర్వహించి వెంటనే బాటలో ఉన్న గుంతలు పూడ్చి వేయించినారు. ఇప్పుడు ఫిర్యాది అదే బాటలో నుండి నడుస్తున్నాడు.త్వరగా సమస్యను పరిష్కరించినందుకు ఫిర్యాది అయినా దాసరి రామలింగం శనివారం రోజు రూరల్ సీఐ శ్రీను కలవడానికి వచ్చే టప్పుడు శాలువా,స్వీట్స్ తీసుకుని వచ్చినాడు.తన సమస్యను పరిష్క రించిన రూరల్ సీఐ శ్రీనుకు కృతజ్ఞత లు తెలిపి శాలువా స్వీట్స్ ఇవ్వడానికి ప్రయత్నించగా సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను సీనియర్ సిటిజన్ అయిన రాజలింగాన్ని శాలువతో ఘనంగా సన్మానిం చి స్వీట్స్ అందజేశారు.ఈ సందర్భంగా రామలింగం మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బంది లేకుండా తన సమస్యను త్వరగా పరిష్కరించిన సిద్దిపేట పోలీసులను అభినందించారు.

### అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్కు ఆహ్వానం




నారాయణఖేడ్ నియోజకవర్గం మార్చ్ 22(సాక్ష్యం న్యూస్ ) మనూరు మండలం, కమలాపూర్ గ్రామంలో ఈ నెల 27వ తేదీ గురువారం బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ను ఆహ్వానం పలికి, ఆహ్వాన పత్రాలను అందజేసిన భీమ్ ఆర్మీ అధ్యక్షులు అనుముల తుకారాం.ఈ సందర్భంగా మోహీద్ పటేల్ మాట్లాడుతూ, బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ విజయవంతం చేయడానికి ఎంఐఎం పార్టీ కృషి చేస్తుందని పేర్కొన్నారు.

## ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య



సాక్ష్యం (పాపన్నపేట మార్చి 22) ఉరి వేసుకుని ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకా రం.. గ్రామానికి చెందిన ఊట్ల భువనేశ్వరి (33) గత కొంతకాలంగా దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతుంది. అదే విషయమై తరచూ ఇంట్లో బాధపడుతుండేది. శుక్రవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కాసేపటికి ఇంట్లోకి వచ్చిన కుటుంబీకులు గమనించి చికిత్స నిమిత్తం అంబులెన్సులో మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యుడు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి భర్తతోపాటు ఇద్దరు కుమారులున్నారు.తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

### ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి



సాక్ష్యం (పాపన్నపేట మార్చ్ 22)స్నానం చేసేందుకు చెరువులోకి వెళ్లి ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి నీట మునిగి మృతి చెందిన సంఘటన మండల కేంద్రం పాపన్నపేటలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన కట్ట ఏసు (30) పశువులను మెపుతూ జీవితం గడుపుతున్నాడు.ఈనెల 20న పశువులను మేపేందుకు గ్రామ శివారులోకి వెళ్లాడు.పశువులు వచ్చిన ఏసు తిరిగి రాలేదు.చుట్టూ పక్కల గాలించిన ఆచూకీ దొరకలేదు.శనివారం పాత చెరువు వద్ద ఏసు దుస్తులు, చెప్పులు కనిపించడంతో చెరువులో గాలించగా మృతదేహం లభ్యమైంది.స్నానానికి వెళ్లిన ఏసు ప్రమాదవశాత్తూ నీట మునిగి మృతి చెందాడు.మృతుడి బంధువు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

### సొంత నిధులతో పవర్ బోరు వాల్స్ మరమ్మతులు చేయించిన కార్పొరేటర్ మేకల సునీత యాదవ్

మల్కాజ్గిరి, గౌతమ్ నగర్ మార్చ్ 22 (సాక్ష్యం న్యూస్) మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతమ్ నగర్ డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్నానని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు. శనివారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ లో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా పాడైపోయిన పవర్ బోల్ బాల్స్ ను తన సొంత నిధులతో ఆమె మరమతులు చేయించి బోర్ నీరు అందరికి అందుబాటలో ఉండేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్ పార్టీ నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## కళాకారుల ఐక్యత కోసమే క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నాం

### తెలుగు షార్ట్ ఫిల్మ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ కరీంనగర్

కరీంనగర్ జిల్లా : ఈ రోజు SRR కాలేజ్ గ్రౌండ్లో తెలుగు షార్ట్ పిల్మ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షులు బడుకోలు దేవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రజాక్ , ఉపాధ్యక్షురాలు జవ్వాజి సునీత, తూం పద్మ ,సిరి నరేష్ , ప్రత్యేక ఆహ్వానితులు కాంగ్రెస్ నాయకులు పురమళ్ళ శ్రీనివాస్ ,కేంద్ర కమిటీ సభ్యులు శ్రీ రంగు భాస్కర చారి,శ్రీమతి గాయత్రీ దేవి,లయన్స్ క్లబ్ చైర్మెన్ యాదగిరి శేఖర్ రావు,వెంకటేశ్వర్రావు,ఆడిటర్ ద్రోనాచారి,గౌరవ అధ్యక్షులు హరిహరశకల్లా, ముజ్జు, ప్రసాద్,మిలీనియం శ్రీనివాస్,సొల్లు అజయ్ వర్మ, తాడూరి మధుకర్,నిమ్మల శ్రీనివాస్ , మధు, రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుంది

### తొర్రూరు ఏఎంసీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి



సాక్ష్యం న్యూస్ మార్చి 22 దంతాలపల్లి ప్రతినిధి పార్టీ కోసం కష్టపడిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు వారి కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తొర్రూరు ఏఎంసీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. శుక్ర శనివారాలలో పలు బాధిత కుటుంబాలతో పాటు తొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్ తండ్రి మరణించిన విషయం తెలుసుకుని, ఆయన కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. ఈ సందర్భంగా తిరుపతి రడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల కుటుంబాలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్ని విధాల ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ పరామర్శ లో కాంగ్రెస్ పార్టీ తొర్రరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎస్ ఎల్ ఎన్ మ్యాంగో కస్టమర్ మేళ!

### ఎస్ ఎల్ ఎన్ మ్యాంగో ప్రాపర్టీస్ చైర్మన్ కిరణ్ మై ,ఎండి జలగం, రాకేష్!!




సాక్ష్యం న్యూస్, శివంపేట. శివంపేట మండల కేంద్రంలోని చెంది గోమారం గ్రామము మధ్యలో ఎస్ ఎల్ ఎన్ మ్యాంగో గ్రూప్ ప్రాజెక్ట్ కస్టమర్ మీద ఉందని ఎస్ ఎల్ ఎన్ మ్యాంగో ప్రాపర్టీస్ చైర్మన్ కిరణ్ మై, ఎండి జలగం రాకేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ యాజమాన్యం ఇప్పటివరకు 26 వెంచర్లు పూర్తిచేసుకుని, 35,000 మంది కస్టమర్ల ఆనందాన్ని చూడగలిగింది అని ఎస్ ఎల్ ఎన్ మ్యాంగో ఎండి జలగం రాకేష్ అన్నారు. నగరానికి చెందిన త్రిబుల్ ఆర్ కు లోపల హెచ్ఎండిఏ పరిధిలోని ఎస్ ఎల్ ఎన్ మ్యాంగో వెంచర్ ప్రారంభించడం జరిగిందని, ఈ వెంచర్ సిరి సంపదలతో కూడుకున్న వెంచర్ అని గుర్తు చేశారు. భూమి ధర నానాటికి పెరుగుతూనే ఉంటుంది కానీ తగ్గదని గుర్తు చేశారు. అనంతరం ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ చైర్మన్ కిరణ్ మై మాట్లాడుతూ ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ ఏర్పాటు చేసిన ప్రతి వెంచర్ ప్రభుత్వ అనుమతితో కూడిన వెంచర్లే దానిలో ఎలాంటి అనుమానం లేదని అన్నారు. ఎస్ ఎల్ ఎన్ ప్రాజెక్టులో ఏ ప్లాట్ కొనుక్కున్న ప్రతి కస్టమర్ కి మూడు గ్రాముల బంగారం గిఫ్టుగా ఇస్తున్నాము అని అన్నారు. ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ ఏ వెంచర్ కూడా ఎఫ్ టి ఎల్ జోన్ కానీ బఫర్ జోన్లో కానీ ఉండవు ఏ కస్టమర్ కూడా భయభ్రాంతులకు గురికావాల్సిన అవసరం లేదు అని ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీలో పెట్టుబడి మీ పిల్లల భవిష్యత్తు బంగారు బాటలు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ యాజమాన్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన

### కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పి, నవీన్ గుప్తా !!



సాక్ష్యం న్యూస్ ,శివంపేట.రంజాన్ మాసం పర్వదినం సందర్భంగా శివంపేట మరియు గూడూరు గ్రామాల ముస్లిం సోదరులకు శివంపేట గ్రామంలో గల మజీదులో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన శివంపేట మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా

ఈ కార్యక్రమంలో గూడూరు శివంపేట మౌలి సాబ్ లు శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్ దావూద్ భాయ్ ప్రభు లింగం గౌడ్ మల్లేష్ యాదవ్ రిపోర్టర్ అజీజ్ బాయ్ దేవుని బోయిన కృష్ణ కములయ్య గారి వెంకటేష్ బిజిలిపురం సత్తయ్య షేక్ అలీ వజ్జె శ్రీనివాస్ సరిగారి నారాయణ సంఘని శ్యాంసుందర్ అన్వర్ బాయ్ మహమ్మద్ షబ్బీర్ బాయ్ సద్దాం బాయ్ ఈసారపు రాజు గౌడ్ శ్రీనివాస్ గౌడ్ బాసంపల్లి నర్సింలు సరిగారి హరికృష్ణ కొడకంచి రమేష్ గౌడ్ దొడ్లె సాయి రోహిత్ అరిగి నాగరాజు మహేష్ యాదవ్ కార్తీక్ యాదవ్ గౌడగూడెం ప్రవీణ్ వర్ధన్ ఇసుగారి మధు వంజరి సాయి మాధవచారి సంఘని భరత్ సంఘని కుమార్ మ్యాస ఆంజనేయులు నిఖిల్ కొత్తపేట నిశాంత్ సల్మాన్ భాయ్ మరియు భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు నవీన్ గుప్తా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వేదా సొల్యూషన్ ఆధ్వర్యంలోకంప్యూ టర్ శిక్షణ



సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :సిద్దిపేట జిల్లా లో పదవ తరగతి,ఇంటర్,డిప్లొమా,డిగ్రీ,బీటెక్,ఎంటెక్ ఇలా పై చదువులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు మన వేదాస్ సొల్యూషన్ ప్రోప్రే టర్ మదురి వెంకట్ ఆధ్వర్యంలో కం ప్యూటర్ శిక్షణ నిర్వహించడం జరుగు తుంది.బయట కంప్యూటర్ శిక్షణ కం టే వేదాస్ సొల్యూషన్ లో ఎమ్ ఎస్ ఆఫీసు 499,ట్యాలి కోర్సు 999 రూపా యలకే మంచి అవకాశం కల్పిస్తున్నా రు.అదే కాకుండా శిక్షణ పూర్తి చేసుకు న్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు.ఐటీ,నాన్ ఐటీ, మెడిక ల్ కోడింగ్,ఇలా ఇతర రంగాలలో మన వేదాస్ సొల్యూషన్ వారు మంచి ఉ ద్యోగ అవకాశలను కల్పిస్తున్నారు. ఇట్టి కంప్యూటర్ శిక్షణను సద్వినియో గం చేసుకోగలరు.సంప్రదించాల్సిన నెంబ 918567812343.

## ఘనంగా చైతన్య 13వ పట్టభద్రుల దినోత్సవ వేడుక



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 22 సాక్షి న్యూస్చైతన్య (డీమ్డ్ టు బి యూనివర్సిటీ) 13వ పట్టభద్రుల దినోత్సవాన్ని ఘనంగా విద్యా వైభవంతో నిర్వహించింది. యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకలో ప్రముఖ అతిథులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థుల సమక్షంలో డిగ్రీలు ప్రదానం చేయడం జరిగింది. ఈ వేడుక యూనివర్సిటీ విద్యా నిబద్ధత, పరిశోధన, సమగ్ర విద్యాపై నిబద్ధతను ప్రతిబింబిస్తోంది. ఎన్.ఐ.పి.ఇ.ఆర్., గౌహతి డైరెక్టర్ డా. యు.ఎస్.ఎన్. మూర్తి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ఉత్తేజకరమైన ఉపన్యాసాన్ని అందించారు. పట్టభద్రులను అభినందిస్తూ, విద్య సమాజ అభివృద్ధికి కీలకమైన సాధనమని ఆయన పేర్కొన్నారు. విద్యా విశిష్టత, పరిశోధన, సాంకేతికతలను ప్రోత్సహించడంలో చైతన్య యూనివర్సిటీ అగ్రగామిగా నిలుస్తోందని ప్రశంసించారు. ఆయన మేధస్సుతో కూడిన పరిశోధనకు ప్రాధాన్యతనిస్తూ, కృత్రిమ మేధస్సు, క్లౌడ్ కంప్యూటింగ్, వ్యాధి ముందస్తు అంచనా, నమూనా గుర్తింపు వంటి రంగాల్లో అపార అవకాశాలున్నాయని తెలియజేశారు.డా. మూర్తి విద్యార్థులు వ్యక్తిగత వృత్తిపరమైన జీవితాలలో సమగ్ర ఆరోగ్యాన్ని ఎలా సంపాదించుకోవాలో వివరించారు. భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక, భావోద్వేగ, ఆర్థిక మరియు మేధోపరమైన అభివృద్ధి ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ప్రపంచ దృక్పథంతో, నాయకత్వ లక్షణాలతో, ఆవిష్కరణలతో ముందుకు సాగాలని ఆయన విద్యార్థులను ఉద్బోధించారు. అలాగే, నేషనల్ క్వాంటం మిషన్, ఔషధ విభాగం యొక్క పి.ఆర్.ఐ.పి. పథకాలకు మద్దతునిచ్చి పరిశోధన చేయాలని సూచించారు. శాస్త్రీయ నైపుణ్యాన్ని సామాజిక బాధ్యతతో అనుసంధానించడం అవసరమని తెలియజేశారు.

యూనివర్సిటీ వ్యవస్థాపకుడు ఛాన్సలర్ డా. సిహెచ్ .వి. పురుషోత్తం రెడ్డి , విద్యార్థులకు ప్రసంగిస్తూ, విశ్వవిద్యాలయం ప్రపంచస్థాయి విద్యను అందించడంపై తన నిబద్ధతను వ్యక్తం చేశారు. విద్యార్థులు అధ్యాపకుల విజయాలను ప్రశంసిస్తూ, యూనివర్సిటీ భవిష్యత్ నాయకులను ఆవిష్కర్తలను ఎలా అభివృద్ధి చేస్తోందో వివరించారు. పట్టభద్రులు పట్టుదల, నిజాయితీ, అంకితభావంతో తమ కెరీర్లో ముందుకు సాగాలని సూచించారు.ప్రొఫెసర్ జి. శంకర్ లింగం, చైతన్య (డీమ్డ్ టు బి యూనివర్సిటీ) వైస్ చాన్సలర్, తన ప్రసంగంలో విద్యా పరిశోధన, పరిశ్రమయూనివర్సిటీ సహకారం మరియు ఇన్నోవేషన్లో యూనివర్సిటీ దిశగా చేస్తున్న కృషిని వివరించారు. విద్య అనేది పట్టభద్రతా , కూడా కొనసాగించాల్సిన ప్రయాణమని పేర్కొంటూ, దీర్ఘకాలిక విద్య పరిశోధన కోసం విద్యార్థులు శ్రమించాలని ప్రోత్సహించారు. విద్యార్థులను నాయకత్వ లక్షణాలు అలవర్చుకొని, పరిశ్రమలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.

అలాగే, యువతరం యొక్క మేధస్సును తీర్చిదిద్దడంలో అధ్యాపకుల కృషిని ప్రశంసించారు. ఎనుగల పెద్ది రెడ్డి, ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, అతిథిగా హాజరై, విశ్వవిద్యాలయం విద్యా పరంగా అందిస్తున్న విశిష్ట సేవలను కొనియాడారు. విద్యార్థులు జ్ఞానాన్ని, నైతిక విలువలను, సమాజానికి సేవ చేయాలనే తత్వాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విద్య కీలక పాత్ర వహిస్తుందని పేర్కొంటూ, విద్యార్థులు సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అత్యుత్తమ విద్యా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, పతకాలు అందించబడినాయి. అధ్యాపకులు, విద్యార్థులు ఈ విజయాన్ని ఎంతో ఆనందదాయకంగా జరుపుకున్నారు. వివిధ రంగాలలో విద్యార్థుల విజయాలు, యూనివర్సిటీ ప్రతిభను మరియు ఆవిష్కరణల అభివృద్ధిని ప్రతిబింబిస్తున్నాయి.ఈ వేడుక సంతోషం మరియు ఆశావహ దృక్పథంతో ముగిసింది. విద్యార్థులు తమ విద్యాసంస్థ నుండి పొందిన విలువలు మరియు నైపుణ్యాలతో భవిష్యత్తులో ముందుకు సాగనున్నారు. సవాళ్ళను స్వీకరించి, విజ్ఞానం పెంచుకొని, సమాజానికి , ప్రపంచానికి గొప్ప సేవలందించాలని ప్రోత్సహించబడుతున్నారు.చైతన్య (డీమ్డ్ టు బి యూనివర్సిటీ) నాణ్యమైన విద్యను అందిస్తూ, భవిష్యత్తును తీర్చిదిద్దే ఉత్తమ పౌరులను, దూరదృష్టి గల నాయకులను, ఆవిష్కర్తలను తయారు చేసే దిశగా ముందుకు సాగుతోంది.ఈ కార్యక్రమంలో చైతన్య డీమ్డ్ టూ బి యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ విక్రమ్ రెడ్డి , డైరెక్టర్ & చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సాత్విక రెడ్డి ,వైస్ ఛాన్సలర్ శంకర్ లింగం , రిజిస్ట్రార్ రవీందర్ , ఓ యస్ డి వీర వెంకటయ్య డీన్ అఫ్ అడ్మినిస్ట్రేషన్ రాజు , డీన్ అఫ్ అడ్మినిస్ట్రేషన్ కవిత , డీన్ అఫ్ సైన్స్ సుందర్ రామ్ , డీన్ అఫ్ రీసెర్చ్ క్రిస్టోఫర్ , డీన్ అఫ్ అగ్రికల్చర్ విష్ణు వర్ధన్ , డీన్ అఫ్ అలైడ్ హెల్త్ & సైన్స్ పవన్ కుమార్ , డీన్ అఫ్ అడ్మిషన్స్ ప్రత్యుష , పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గాదె రాంబాబు , భోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు సుస్థిరమైన పాలన సంకీర్ణ ప్రభుత్వాల ద్వారానే సాధ్యం



కె.యు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.ప్రతాపరెడ్డి

ముగిసిన రాజనీతి శాస్త్ర విభాగపు రెండు రోజుల 'జాతీయ సదస్సు'

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :సమాజ సమిష్టి ప్రయోజనాలే ధ్యేయంగా, ప్రజలకు సుస్థిరమైన పాలన అందించడంలో సంకీర్ణ ప్రభుత్వాలు కీలకమని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.ప్రతాపరెడ్డి అన్నారు.శనివారం కాకతీయయూనివర్సిటీ సెనెట్ హాల్ లో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'భారత సమాజంలో సంకీర్ణ ప్రభుత్వాలు మరియు ప్రజాస్వామ్యం 'అనే అంశంపై రెండు రోజులపాటు జరిగిన జాతీయ సెమినార్ ముగింపు కార్యక్రమం రాజనీతి శాస్త్ర విభాగాధిపతి సంకినేని వెంకటయ్య అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.ప్రతాపరెడ్డి మాట్లాడుతూనేటి రాజకీయాలను శాస్త్రీయ దృక్పథంతో నిరంతరం అధ్యయనం చేయాల్సిన బాధ్యత రాజనీతి శాస్త్ర విభాగం పోషించాలని కోరారు. సంకీర్ణ రాజకీయాలు, ప్రభుత్వాలు బహుళ వర్గాల ప్రజల ఐక్యతకు ప్రతీకయే కాకుండా ప్రజలకు జవాబుదారీగా వ్యవహరిస్తాయని తెలిపారు.ఓయూ సోషల్ సైన్స్ మాజీ డీన్, రిటైర్డ్ ప్రొఫెసర్ కే.శ్రీనివాసులు జాతీయ సెమినార్ ముగింపు కీలక ఉపన్యాసం చేస్తూ ఏక పార్టీ ప్రభుత్వంలో పాలన అధికారం కేంద్రీకరించబడుతుందని, సంకీర్ణ ప్రభుత్వంలో పాలన అధికారం వికేంద్రీకరించబడుతుందని దీంతో శాసన ,న్యాయ, కార్యనిర్వాహణ శాఖల అధికారాలకు రక్షణ ఉంటుందని తెలిపారు.ఏక కేంద్ర ప్రభుత్వల పాలనలో సిబిఐ ,ఈడి, ఎలక్షన్ కమిషన్ లాంటి రాజ్యాంగబద్ధ సంస్థలు కీలు బొమ్మలుగా మారే ప్రమాదం ఉందన్నారు.దేశంలో సంపద కొద్ది మంది పెట్టుబడిదారుల వద్ద కేంద్రీకరించబడిందని, అధికార వికేంద్రీకరణ అయినట్లు సంపద ప్రజల మధ్య వికేంద్రీకరణ కావాలన్నారు. లేకపోతే ఆర్థిక అసమానతలు పెరిగిపోయి భారతీయ సమాజం కూడా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉందన్నారు.జాతీయ ,ప్రాంతీయ రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలు వారిని ఆత్మగౌరవంతో నిలబడి అభివృద్ధి వైపు తీసుకువెళ్లే విధంగా ఉండాలి కానీ వారిని శక్తిహీనులుగా మార్చే విధంగా ఉండొద్దన్నారు. ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో పార్టీల మధ్య ఆరోగ్యకరమైన విమర్శ ,ప్రతి విమర్శలు ఉండాలి కానీ అన్ పార్లమెంటరీ వరడ్స్ ఉపయోగించడం ప్రజాస్వామ్యానికి తీవ్రమైన నష్టకరమన్నారు. ఈ ముగింపు కార్యక్రమంలో ప్రత్యేక అతిథి కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం, కే.యు.యు.జి.సి కోఆర్డినేటర్ ప్రొఫెసర్ పి. మల్లికార్జున రెడ్డి, మద్రాస్ యూనివర్సిటీ ప్రొఫెసర్ సి. లక్ష్మ నణ్ లు పాల్గొని ప్రసంగించారు. ఉదయం జరిగిన సెషన్ లో వివిధ యూనివర్సిటీలకు సంబంధించిన ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పరిశోధన పత్రాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ గడ్డం కృష్ణయ్య, కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ జి. వీరన్న నాయక్, డాక్టర్ హరిప్రసాద్, అధ్యాపకులు డాక్టర్ సత్యనారాయణ , డాక్టర్ నాగరాజు, డాక్టర్ లక్ష్మీ నారాయణ, డాక్టర్ లలిత కుమారి, డాక్టర్ సంజీవ్, డాక్టర్ విజయ్, డాక్టర్ సునీల్ ,డాక్టర్ భాగ్యమ్మ ,రీసెర్చ్ స్కాలర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం విజయవంతం



ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :స్వతంత్ర సమర యోధులు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి పురస్కరించుకొని సంవేదన 2లో భాగంగా నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ ఆక్టివిటీస్ (నిఫా), యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా పరకాల గవర్నమెంట్ హాస్పిటల్ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల గవర్నమెంట్ హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ గౌతం చౌహాన్, నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు, సామాజిక వేత్త టీ.వి అశోక్ కుమార్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుంచి దేశాన్ని రక్షించేందుకు ఎన్నో త్యాగాలు చేసిన మహానుభావులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని దేశ సమైక్యత సంస్కృతిక సాంప్రదాయాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ' గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్ రికార్డ్ ' సాధించడం కోసం 1,50,000 యూనిట్ల బ్లడ్ ను కలెక్ట్ చేయడం కోసం అంతర్జాతీయ స్థాయిలో 20 దేశాలలో, భారత్ లో 28 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు, 800 జిల్లాలలో, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో ఈ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పరకాల గవర్నమెంట్ హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ గౌతం చౌహాన్, బ్లడ్ క్యాంపు ఆర్గనైజ్ చేసిన ఆర్గనైజర్స్ బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ), కొత్తకొండ అరుణ్ కుమార్, ఎస్.కె ముస్తఫా ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా 35 మంది రక్తదానం చేయడం జరిగింది. రక్తదానం చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నము. ఈ కార్యక్రమంలో పరకాల గవర్నమెంట్ హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ గౌతం చౌహాన్, నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు, సామాజిక వేత్త టీ.వి అశోక్ కుమార్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, ఎస్.కె ముస్తఫా, విజయ, చంద్రావు, సాధు ప్రసాద్, కునూరు గణేష్, బండి ప్రశాంత్, ఆనంద్, నరేష్, రాజేష్, రమేష్, సాంబరాజు, సంతోష్, శ్రీకాంత్, ఆనంద్, రాకేష్, వినయ్ కుమార్, రాజేష్, రంజిత్, రాజు, అనిల్, నాగరాజు, సాధు రోహిత్, అమర్నాథ్, సంతోష్, మధుకర్, సంజయ్ కుమార్, శివ సాయి, మడి కొండ సదానందం, మడి కొండ షిండే, ప్రవీణ్, రంజిత్, బండి శ్రీధర్, అన్వేష్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి,

ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రోజా, ప్రమీల, ప్రశాంత్, సుమలత, రమేష్ విష్ణు, రక్తదాతలు పాల్గొన్నారు.

## బీరిశెట్టిగూడెం క్రైస్తవుల ఘటన సమస్య పరిష్కారం

ఈ ఘటన పై దంతాలపల్లి పోలీస్ పనితీరు భేష్

ఇరువర్గాలు మాట్లాడుకొని సమాదాన పరుచుకున్నారు

అన్ని మతాల సామరస్య బావం తో మేధాలాలి

ఎస్త్సై పిల్లల రాజు

సాక్ష్యం న్యూస్ మార్చి 22 దంతాలపల్లి ప్రతినిధి మండలం బీరి శెట్టి గూడెం గ్రామము లోక్రైస్తవులకు జరిగిన అవమానం పై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం పై గ్రామ సంఘటనకు కారకులు అయినా వారి తరుపు కొందరు నాయకులు, మరియు పాస్టర్ ల సంఘము నాయకులు జరిగిన తప్పును సరిదిద్ది, మరోసారి ఇలాంటి సంఘటనలు జరుగకుండా శాంతి యుతంగా మాట్లాడుకొని సమస్యను పరిష్కరించారు, ఈ సందర్భంగా స్థానిక ఎస్త్సై పిల్లల రాజు,సిబ్బంది ఇరువర్గాలకు కన్సిలింగ్ ఇచ్చి మరోమారు ఇలాంటి సంఘటనలు జరిగితే జరిగే పరిణామల పై అవగాహన కల్పించారు,ఇరువర్గాలు రాజీపడి సమాదాన పరుచుకొని వెళ్లారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘ నాయకులు పోలీస్ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ సమావేశములో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాల మహిళలకి వడ్డీ లేని రుణాలపై అవగాహన

### ఎస్ఈఆర్పి డిఆర్డిఏ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గుర్రాల రమణమ్మ



సాక్ష్యం న్యూస్ మార్చి 22 దంతాలపల్లి ప్రతినిధి మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామములో ఎస్ఈఆర్పి డిఆర్డిఏ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గుర్రాల రమణమ్మ స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం ద్వారా 20242025 ఆర్థిక సంవత్సరంలో వడ్డీ లేని రుణాలు ఆయా సంఘాలకు పొదుపు ఖాతాలో జమ కావడంతో గ్రామ సంఘాలలో సమావేశాలు నిర్వహించి వారికి అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమములో విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు చిల్ల నిరంజన్, వి.మల్లేష్, ఎం.రమేష్, స్వయం సహాయక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల నిధులు విడుదలకై ఎస్ఈని కలిసిన కార్పొరేటర్



అల్వాల్ మార్చి 22 (సాక్ష్యం న్యూస్)అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి డివిజన్ పరిధిలోని గంగపుత్ర కాలనీ కమ్యూనిటీ హాల్ పనులకు నిధుల మంజూరు చేయాలని కోరుతూ ఎస్ ఇ చిన్నారెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి.అల్వాల్ డివిజన్ లోని కొత్తచెరువు, చిన్న రాయుని చెరువులలో ని పూడికతీతను తొలగింపు గురించి చర్చించారు. ఎస్ ఇ సానుకూలంగా స్పందించరని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు మజ్జిగ ప్యాకే ట్లు పంపిణీ

మహబూబాబాద్ జిల్లా జిల్లా ప్రతినిధి మార్చి 22 సాక్షి న్యూస్ పదో తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసినట్లు జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి తెలిపారు. శనివారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని సీతారాంపురం హైస్కూల్లో పదో తరగతి పరీక్షలు రాసి వచ్చిన విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షా ఫలితాలలో జిల్లా స్థాయిలోనే మరిపెడ అగ్రస్థాయిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎండీ అప్స బాషా, టౌన్ ప్రెసిడెంట్ తాజుద్దీన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బాష్పంగు రవికాంత్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బిక్షపతి, అనంతగిరి రవి, బోర గంగయ్య, తగరు శ్రీనివాస్, గోరేమియా, యాకుబ్ భాష, సర్వర్ పాష, బంకా ప్రమోద్, పాఠశాల హెచ్ఎం రామచంద్రు తదితరులు పాల్గొన్నారు



## తొర్రూరు అమ్మ హాస్పటల్‌లో మైనర్ బాలికకు అబార్షన్

కాసులకి తలొగ్గి వృత్తిని పణంగా పెట్టిన వైద్యులు




సాక్ష్యం న్యూస్ మార్చి 22 తొర్రూరుదంతాలపల్లి ప్రతినిధి మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని అమ్మ ఆస్పత్రిలో శనివారం అబార్షన్ కేసు విచారణలో దారుణాలు వెలుగు చూశాయి.నర్సింహులపేట మండలం లోని ఓ గ్రామానికి చెందిన దంపతులు విభేదాలతో కొన్నాళ్లుగా వేర్వేరుగా ఉంటున్నారు.భార్య తన కూతురితో కలిసి భువనగిరి జిల్లా ఘట్కేసర్ ప్రాంతంలో నివాసముంటోంది.ఈ క్రమంలోనే ఆమెకు మరిది వరుసయ్యే ఒక వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడింది. తల్లిని వలలో వేసుకున్న ఆ దుర్మార్గుడు ఈడుకొచ్చిన కూతురిపై కన్నేశాడు.తల్లి ప్రొద్భలంతో దుర్మార్గుడు బాలికను పలుమార్లు అత్యాచారం చేయడంతో గర్భం దాల్చినది,ఈ విషయం ఎవరికి చెప్పుకోవాలో తెలియక సదరు బాలిక కొద్దిరోజుల క్రితం అమ్మమ్మకు తెలిపింది. ఈ విషయం గుట్టు చప్పుడు కాకుండా తొర్రూరులోని అమ్మ ప్రైవేటు ఆస్పత్రిలో బాలికకు అబార్షన్ నిర్వహించారు.బాలికకు అబార్షన్ జరిగిన విషయం చైల్ లైన్కు ఫిర్యాదులు అందడంతో అధికారులు విచారణ చేపట్టారు. విచారణలో తల్లి, ఆమె ప్రియుడి దారుణాలు వెలుగులోకి వచ్చాయి,అబార్షన్ నిర్వహించిన ఆస్పత్రి యాజమాన్యంపై, బాలికపై పలుమార్లు అత్యాచారానికి ఒడిగట్టిన దుర్మార్గుడుపై,అందుకు సహకరించిన బాలిక తల్లిపై అత్యాచారం, పోక్సో కేసులను పోలీసులు నమోదు చేసినారు.



## నేషనల్ సికిల్ సెల్ అనీమియా ఎలిమినేషన్ మిషన్‌పై అవగాహన

డాక్టర్ జి రవి
మరిపెడ వైద్యాధికారి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 22 సాక్ష్యం న్యూస్ జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ తెలంగాణ ఆదేశానుసారం మండల్ లెవెల్ శిక్షణ 'జాతీయ సికిల్ సెల్ అనీమియా 'పై అవగాహన మరియు శిక్షణా కార్యక్రమం ఒకరోజు శిక్షణా వైద్య సిబ్బంది అందరికీ అవగాహన కార్యక్రమాన్ని మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ జి రవి మాట్లాడుతూ, సికిల్ సెల్ వ్యాధి లేదా 'సికిల్ సెల్ అనీమియా 'అనేది ఒక వంశాను గత రక్త రుగ్మత, సాధారణంగా మనిషి రక్తంలోని ఎర్ర రక్త కణాలు గుండ్రని ఆకారంలో ఉంటాయని,, ఈ కణాలు రక్తనాళాల ద్వారా శరీరమంతా ప్రయాణిస్తూ వివిధ అవయవాలకు ప్రాణవాయువును (ఆక్సిజన్ )ను సరఫరా చేస్తుంటాయని, కొంతమందిలో జన్యు సంబంధ మార్పుల వల్ల ఎర్ర రక్త కణాలు కొడవలి (సికిల్ )ఆకారంలోకి మార్పు చెందుతాయని, ఈ సికిల్ సెల్ ఉన్న వారి రక్త కణంలోని ఒక జన్యువు సికిల్ సెల్ గాను ఒకటి మామూలు గాను ఉన్నట్లయితే అటువంటి వారిని సికిల్ సెల్ క్యారియర్లు అంటారు. వీళ్ళకి మామూలుగా ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండవని అయితే వివాహం చేసుకున్న దంపతుల ఇద్దరికీ ఇటువంటి లక్షణాలు ఉన్నట్లయితే వారికి పుట్టే పిల్లలు రక్త కణంలోని రెండు జన్యులు వంపు తిరిగి ఉంటాయి, అటువంటి పిల్లలకు పుట్టుకతోనే సమస్యలు మొదలవుతాయని సాధారణ రక్తకణాల జీవితకాలం 120 రోజులు అయితే సికిల్ సెల్ రక్త కణాల జీవితకాలం 20 నుంచి 25 రోజులు మాత్రమే ఉంటాయని జీవిత కాలం 20 నుంచి 25 రోజులు మాత్రమే ఉంటాయని సికిల్ రక్త కణాలు నశించి పోయేంత వేగంగా కొత్త ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి కాకపోవడంతో ఈ వ్యాధి ఉన్నవారు రక్తహీనతకు గురి అవుతారని పేర్కొనడం జరిగింది. ఈ వ్యాధి ఉన్నవారు తగిన చికిత్స తీసుకోకపోతే తీవ్రమైన సమస్యలతో బాధపడు తారని పేర్కొంటూ, సికిల్ సెల్ వ్యాధి లక్షణాలు సాధారణంగా ఆరు నెలల వయసులో ప్రారంభమవుతాయని అవి ఒక వ్యక్తి నుండి మరొక వ్యక్తికి భిన్నంగా ఉంటాయని మరియు అవి కాలక్రమంగా మారవచ్చు అని పేర్కొంటూ, ముఖ్యంగా రక్తహీనత దీర్ఘకాల కామెర్లు (జాండీస్ )ఉండడం, కీళ్ల దగ్గర,ఛాతి దగ్గర నడుము వద్ద తీవ్రమైన నొప్పులు ఉండుట చేతులు కాళ్ళ వాపు, ఇన్ఫెక్షన్లు తరచుగా వస్తూ ఉంటాయని యుక్త వయస్సు లేదా పెరుగుదలలో జాప్యం ఉంటుందని,దృష్టి సమస్యలు కూడా రావచ్చని పేర్కొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి, సూపెర్వైసోర్స్ ఆచార్యులు, లక్ష్మికుమారి, పద్మ, పల్లె దవాఖాన సిబ్బంది సిరి, ఝాన్సీ, ఉపేంద్ర, సరిత, తరణి,వినోద్, ఏ ఎన్ ఎం ఎస్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల చేయూత...!



అజయ్ కుటుంబానికి ఆర్థిక సాయం
మత్స్య పారిశ్రామిక శ్రామిక సహకార సంఘం సొసైటీ అధ్యక్షులు బత్యం లక్ష్మయ్య
చత్రపతి శివాజీ యూత్, యువసేన యూత్ ఎల్లంపేట ఆధ్వర్యంలో

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 22 సాక్ష్యం న్యూస్ ప్రమాద వశాత్తు మృతి చెందిన బత్యం అజయ్ కుటుంబానికి ఆయన స్నేహితులు పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయాన్ని అందించి చేయూతనిచ్చారు. శనివారం ఎల్లంపేట గ్రామంలో అజయ్ కుటుంబాన్ని పూర్వ విద్యార్థులు పరామర్శించారు.. ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక శ్రామిక సహకార సంఘం సొసైటీ అధ్యక్షులు బత్యం లక్ష్మయ్య ఆధ్వర్యంలో సంతాపం తెలిపారు. ఈనెల 18 తారీఖున సాయంత్రం ఐదు గంటల ప్రాంతాన్ని కరెంట్ షాక్ తో మృతి చెందిన బత్తెం శ్రీను కుమారుడు అజయ్ ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ అజయ్ కుటుంబానికి మానవతవాదులు ఆ కుటుంబాన్ని ఆదుకోవడం కోసం తమ వంతు కర్తవ్యంగా ఆర్థిక సాయం అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞత అభినందనలు తెలిపారు. ఆపద సమయంలో ఆర్థిక సాయం అందించి పేద కుటుంబాలను ఆదుకోవడం అనేది చాలా మంచి పరిణామని దీనివల్ల ఆ కుటుంబాలకు ధైర్యం కలుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఈ సందర్భంగా 2019_ 2020 టెన్త్ క్లాస్ బ్యాచ్ ఎల్లంపేట వారు చత్రపతి శివాజీ యూత్ ,ఎల్లంపేట యువసేన యూత్ ఎల్లంపేట తమ వంతు సహకారంగా ఆ కుటుంబానికి ఆర్థిక సహకారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం యూత్ సొసైటీ సభ్యులు కుల సంఘ పెద్దలు , అజయ్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ప్రతీ ఇంట్లో ఈ గిన్నెల్లోనే వంట కిడ్నీ, మెదడు, క్యాన్సర్ ముప్పు!

మనదేశంలోకి అలా చొరబడ్డాయి!
వంటింటిని ఆక్రమించేసిన అల్యూమినియం పాత్రలు రాతెండి గిన్నెల వాడకంలో జాగ్రత్తలు అవసరమంటున్న నిపుణులు



ఒకప్పుడు వంటలు చేయాలంటే మట్టి పాత్రలమే ఉపయోగించేవారు. కానీ జనరేషన్లు మారుతున్న కొద్దీ అల్యూమినియం, రాగి, ఇత్తడి, స్టీల్, నాన్‌స్టిక్ వంటి రకరకాల వంట పాత్రలు అందుబాటులోకి వచ్చాయి. అయితే, ఇందులో నూటికి 90 శాతానికి పైగా వంటిళ్లను అల్యూమినియం పాత్రలు ఆక్రమించేశాయంటే అతిశయోక్తి కాదు.

ఇవి అందుబాటు ధరలోనే ఉండటం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలు వీటినే ఎక్కువగా వాడుతున్నారు. అన్నం, కూర, పప్పు, రసం ఇలా వంటకం ఏదైనా ఈ అల్యూమినియం గిన్నెలు ఉండాల్సిందే. అంతగా ఇవి మనలో భాగం అయ్యాయి. అయితే ఈ పాత్రలు ఉపయోగించడం వరకు బానే ఉన్నా, ఎంతవరకు సేఫ్ అన్నది చాలా మంది తెలియదు. అయితే ఆరోగ్యం కోసం అల్యూమినియం పాత్రల వాడకంలో కొన్ని జాగ్రత్తలు అవసరమని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

మన దేశంలోకి అలా వచ్చాయి :

రెండొందల ఏళ్ల క్రితం అంటే 1825లో అల్యూమినియం అనే లోహం ఒకటి ఉందని డెన్మార్క్కు చెందిన ఓ శాస్త్రవేత్త కనుగొన్నారు. 1938లో 'ఇండియన్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్' సంస్థ భారత్లో అల్యూమినియం ఉత్పాదనను ప్రారంభించింది. అప్పటినుంచి వీటి వాడకం విస్తృతమైంది. దీంతో మట్టి, ఇత్తడి, కంచు, రాగి పాత్రలు అరుదుగా మారిపోయాయి. ఈ పాత్రల్లో చేసే వంటకాల్లో అతిసూక్ష్మ మోతాదుల్లో అల్యూమినియం కరిగి ఉంటుంది. తద్వారా అది ఆహారం తీసుకున్న వారి శరీరాల్లోకి ప్రవేశించి ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపిస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఈ జబ్బులు ఎటాక్ :సాధారణంగా ఈ లోహానికి శరీర నిర్మాణంలో ఎలాంటి పాత్రా లేదని, అందుకే అధికభాగం మూత్ర విసర్జన రూపంలో బయటికి వెళ్లిపోతుందని అంటున్నారు. కడుపులోకి వెళ్లిన అల్యూమినియంలో 0.01% నుంచి 1% వరకూ జీర్ణకోశం శోషించుకుంటుందని, దీన్ని మూత్ర పిండాలు బయటకు వెళ్లగొడతాయని అంటున్నారు. ఇంతవరకూ బానే ఉన్నా, ఈ రాతెండికి కణజాలాల్లో పేరుకునే స్వభావం ఉండటం వల్ల ఎముకలు, మెదడు వంటి అవయవాలు దెబ్బతినే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా దీర్ఘకాల కిడ్నీజబ్బుతో బాధపడేవారికి మరింత ఎక్కువ హాని చేయొచ్చని చెబుతున్నారు. దీనికి సంబంధించిన పలు వివరాలను ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు చెందిన పలువురు నిపుణులు 'ది నేషనల్ మెడికల్ జర్నల్ ఆఫ్ ఇండియా'లో ప్రచురించారు(రిపోర్ట్ కోసం ఇక్కడ క్లిక్ చేయండి)

సాధారణ పదార్థాలతో పోలిస్తే, టమాటా, నిమ్మ, చింతపండు వంటి పుల్లటి పదార్థాలతో చేసే వంటకాల్లో అల్యూమినియం ఎక్కువగా కరుగుతుందని అంటున్నారు. ఐరన్, మెగ్నీషియం, కాల్షియం వంటి మూలకాలు శరీర నిర్మాణ ప్రక్రియకు చాలా అవసరం. అయితే శరీరంలో పేరుకుపోయిన అల్యూమినియం ఇటువంటి ఉపయోగకరమైన లోహాలును దెబ్బ తీస్తుందని, తద్వారా రక్తహీనత, ఎముక మెత్తబడటం (ఆస్టియోమలేషియా), డయాలిసిస్ ఎన్కెఫలోపతి (ఇది దీర్ఘకాలంగా డయాలిసిస్ చేయించుకునేవారిలో వచ్చే సమస్య) అనే నాడీ మండల వ్యాధులకు కారణమవుతుందని హెచ్చరిస్తున్నారు.

క్యాన్సర్‌కు అవకాశం:

మెదడులో అల్యూమినియం మోతాదుకు మించి పేరుకుపోతే ''డయాలిసిస్ ఎన్కెఫలోపతి' లేదా ''డయాలసిస్ డిమెన్షియా'' అనే వ్యాధికి గురయ్యే ప్రమాదముందని వైద్య శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ఈ స్థితికి చేరిన వ్యక్తి మాట సరిగ్గా రాకపోవడం, జ్ఞాపక శక్తి మందగించడం, శరీర కదలికల్లో మార్పు, ప్రవర్తనలో తేడా వంటి దుష్ప్రభావాలకు లోనవుతాడని అంటున్నారు. అంతేకాకుండా అల్జీమర్స్ వ్యాధి, రొమ్ము క్యాన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులకు కూడా సత్తు కారణమవుతోందని చెబుతున్నారు.

ఎంత వరకు తీసుకోవచ్చు :

ఒక మనిషి ఒక వారానికి వారి బరువులో ప్రతి కిలోకు 2 మిల్లీ గ్రాముల వరకు అల్యూమినియం తీసుకున్నా శరీరం తట్టుకోగలదని ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్, ప్రపంచ ఆరోగ్య సంస్థలు సంయుక్తంగా నిర్ణయించాయి. అంతకు మించితే మాత్రం ప్రమాదం తప్పదని హెచ్చరించాయి.

ఎలా ఉండాలంటే:

మనిషి శరీరంలోకి ఈ రాతెండి చేరడానికి అతిపెద్ద కారణం వంట పాత్రలు, అల్యూమినియం ఫాయిల్సే అంటున్నారు. స్టీల్ పాత్రలతో పోలిస్తే అల్యూమినియం గిన్నెలు మూడో వంతు సాంద్రత కలిగి ఉండి చాలా తేలిగ్గా ఉంటాయి. దీనికి మాంగనీసు, రాగి, జింక్ వంటివి జతచేసి మిశ్రమ లోహంతో తయారు చేస్తే మన్నిక ఉంటుందని అంటున్నారు.

అల్యూమినియం వంటపాత్రలకు సంబంధించి బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండరడ్స్‌కొన్ని ప్రమాణాలను సూచించిందని, పాత్రలు కొనేటప్పుడు వాటిని గమనించాలని అంటున్నారు.

వంటపాత్రల కోసం ఉపయోగించే అల్యూమినియం, దాని మిశ్రమ లోహాలు దళసరిగా, నునుపుగా ఉండాలని సూచిస్తున్నారు.

పాత్రల ఉపరితలం నున్నగా ఉండటానికి వాటిపై అల్యూమినియం ఆక్సైడ్తో పైపూత పూసి ఉండాలని లేదంటే యానోడైజేషన్ ప్రక్రియ ద్వారా పాత్రల్ని మందంగా మార్చి ఉండాలని అంటున్నారు.

ఆ పాత్రలన్నీ ప్రమాదకరమా?: పాత్రలో వండుతున్న పదార్థాల ఆమ్లత లేదా క్షారత (పీహెచ్), ఎంత ఉష్ణోగ్రతపై వంట చేశారు, ఏ నూనె వాడారు, పాత్రను ఎంత సేపు పొయ్యిపై ఉంచారు వంటి అంశాలు వంటకంలో కలిసే అల్యూమినియం మోతాదును నిర్ణయిస్తాయని అంటున్నారు. ముఖ్యంగా పుల్లటి పదార్థాల్లో ఈ లోహం ఎక్కువగా కరుగుతుందని చెబుతున్నారు.

కిడ్నీ జబ్బు బాధితులకు ప్రమాదమే: దీర్ఘకాలం కిడ్నీజబ్బులతో బాధపడేవారు అల్యూమినియం పాత్రలకు దూరంగా ఉండడమే మేలని హైదరాబాద్‌లోని ప్రముఖ ఆసుపత్రికి చెందిన సీనియర్ నెఫ్రాలజిస్ట్ డా. కె.వి. దక్షిణామూర్తి చెబుతున్నారు. వీటిల్లో వండినప్పుడు అల్యూమినియం వంటకాల్లోకి లీక్ అవుతుందని, ఆహార పదార్థాలతో పాటే ఇదీ కడుపులోకి వెళ్తుందని అంటున్నారు. అప్పుడు రక్తంలో అల్యూమినియం మోతాదులు పెరుగుతాయని, కిడ్నీజబ్బు గలవారిలో మూత్రపిండాలు దీన్ని సరిగా బయటకు వెళ్లగొట్టలేలవని, అప్పుడది కణజాలాల్లో, అవయవాల్లో పోగవుతోందని అంటున్నారు.

అలా ఎముకల్లో పేరుకుపోతే ఎముకల జబ్బు, ఎముకమజ్జలో చేరుకుంటే రక్తహీనత, నాడీకణజాలంలో పేరుకుంటే డిమెన్షియా వంటి జబ్బులకు దారి తీస్తుందని అంటున్నారు. వంటపాత్రలు ఒక్కటే కాకుండా, చాలా రకాల యాంటాసిడ్ మాత్రల్లోనూ అల్యూమినియం ఉంటుంది. కాబట్టి కిడ్నీజబ్బు గల వారు ఇలాంటివి వాడకుండా చూసుకోవాలని సూచిస్తున్నారు.



## పెరుగుకే అమ్మమ్మలు ఇవి కుప్పలు కుప్పలుగా ప్రోబయోటిక్స్ కడుపు చల్లగా ఉంచుతాయి!

పెరుగును మించిన ప్రోబయోటిక్స్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలివే!

రోజూ మనం తీసుకునే ఆహారం అనేక అనారోగ్య సమస్యల నుంచి కాపాడుతుంది. ఇలా శరీరానికి మేలు చేసే ఆహార పదార్థాల్లో ముందుగా చెప్పుకోవాల్సింది ప్రోబయోటిక్స్. ఆరోగ్య నిపుణులు కూడా డైలీ డైట్‌లో ప్రోబయోటిక్స్ తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని చెబుతుంటారు. ఇంతకీ, ప్రోబయోటిక్స్ అంటే ఏమిటి? ఇవి ఎక్కువగా ఉండే ఆహారాలు ఏంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.మన శరీరంలో కొన్ని కోట్ల సూక్ష్మ జీవులు నివాసం ఉంటాయి. వాటిల్లో ఆరోగ్యానికి మేలు చేసేవి, నష్టం కలిగించేవి రెండూ ఉంటాయి. అయితే, చెడు బ్యాక్టీరియాపై నిరంతరం పోరాడుతూ మంచి బ్యాక్టీరియా మనకు రక్షణ కల్పిస్తోంది. ఇలా ఆరోగ్యానికి మేలు చేసే ఈ బ్యాక్టీరియానే 'ప్రోబయోటిక్స్' అంటారు. ముఖ్యంగా జీర్ణవ్యవస్థలో ఉండే ఈ ప్రోబయోటిక్స్ పేగుల ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ ప్రయోజనకరమైన సూక్ష్మ జీవులు ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్, ఇన్ఫ్లమేటరీ బవెల్ డిసీజ్, డయేరియా వంటి సమస్యలను తగ్గించడంలో చాలా బాగా సహాయపడతాయి. వ్యాధినిరోధక శక్తిని పెంచడం, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, ఎలర్జీలకు ప్రోబయోటిక్స్ ఫుడ్స్ అద్భుతంగా పని చేస్తాయంటున్నారు ప్రముఖ డైటీషియన్ డాక్టర్ శ్రీలత.నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ బృందం జరిపిన ఓ పరిశోధనలోనూ ప్రోబయోటిక్స్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని కనుగొన్నారు. అందుకు సంబంధించిన రిపోర్టు కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

## ఆడవాళ్లలో మూత్రం, మగాళ్లలో క్యాన్సర్ సమస్యలకు దివ్యౌషధం!

ఆరోగ్యానికి మేలు చేసే క్రాన్‌బెర్రీలు ఇలా తీసుకుంటే ఎన్నో సమస్యలు దూరమవుతాయంటున్న నిపుణులు

ఆరోగ్యానికి మేలు చేసే ఆహారంలో పండ్లు ముందు వరుసలో ఉంటాయి. అందుకే చాలా మంది వయసుతో సంబంధం లేకుండా ప్రతిరోజూ యాపిల్స్, అరటిపండ్లు, నారింజ వంటి పండ్లని ఎక్కువగా తింటారు. ఇక సీజనల్‌గా లభించే ఫ్రూట్స్‌ను కూడా తమ ఆహారంలో భాగం చేసుకుంటారు. అయితే, అంతకు మించి ఆరోగ్యానికి మేలు చేసే బెర్రీస్ ను ఎవ్వరూ పెద్దగా పట్టించుకోరు. ఇందులో ముఖ్యంగా క్రాన్ బెర్రీస్‌ను తినడం వల్ల కూడా ఎన్నో ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు అంటున్నారు. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.క్రాన్ బ్రెరీస్ తినడానికి కాస్త పుల్లగా ఉంటాయి. కానీ ఇందులోని పోషకాలు మాత్రం అధికం. ఇందులో ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ యాసిడ్, ఆంథోసైనిన్లు, ప్రోయాంతోసైనిడిన్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. అంతేకాకుండా విటమిన్ సి, కె, మాంగనీస్, ఫైబర్ సహా ఎన్నో పోషకాలు ఈ పండ్లలో లభిస్తాయి. ఇవన్నీ కూడా మన ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తాయి.ఇన్‌ఫ్లమేషన్ తగ్గుతుంది: క్రాన్బెర్రీస్లో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్స్ ముఖ్యంగా ఆంథోసైనిన్స్, ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. క్యాన్సర్, గుండె జబ్బులు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులను కలిగించే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి ఈ యాంటీ ఆక్సిడెంట్లు సహాయపడతాయని నిపుణులు అంటున్నారు.

మూత్ర నాళాల ఆరోగ్యం: ఈ పండ్లు మూత్ర నాళాల ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా వాటిలోని ప్రోయాంతోసైనిడిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు, ఇ.కోలి వంటి హానికరమైన బ్యాక్టీరియాను మూత్ర నాళాల గోడలకు అంటుకోకుండా నిరోధిస్తాయని చెబుతున్నారు. మూత్ర నాళాల ఆరోగ్యాన్ని కాపాడటంలో క్రాన్‌బెర్రీస్ సమర్థవంతంగా పనిచేస్తాయని నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్‌లో ప్రచురితమైంది.(రిపోర్ట్ కోసం ఇక్కడ క్లిక్ చేయండి).

జీర్ణ ఆరోగ్యం: వీటిలోని అధిక ఫైబర్ జీర్ణక్రియ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఫైబర్ సాధారణ ప్రేగు కదలికలను ప్రోత్సహించడంలో సహాయపడుతుందని, మలబద్ధకాన్ని నివారిస్తుందని అంటున్నారు. క్రాన్బెర్రీస్‌లో ఉండే సహజ సమ్మేళనాలు హెలికోబాక్టర్ పైలోరీ పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయని అంటున్నారు. ఇది కడుపు పూతలు, పొట్టలో పుండ్లకు సంబంధించిన బాక్టీరియా.

రోగనిరోధక శక్తి: ఈ పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుందని అంటున్నారు. ఫలితంగా అంటువ్యాధులు, అనారోగ్యాలతో పోరాడటానికి సహాయపడుతుందని అంటున్నారు. క్రాన్బెర్రీస్ రెగ్యులర్‌గా తీసుకుంటే రోగనిరోధక వ్యవస్థ బలపడి, దగ్గు, జలుబు వంటి సమస్యలు తగ్గుతాయని అంటున్నారు.



ఓరల్ హెల్త్: నోటి ఆరోగ్యానికి ఈ ఫ్రూట్స్ చాలా మంచివని నిపుణులు అంటున్నారు. చిగుళ్ల వ్యాధి, కావిటీలకు సంబంధించి హానికరమైన బ్యాక్టీరియా పెరుగుదలను క్రాన్బెర్రీస్ నిరోధిస్తుందని అంటున్నారు. అంతేకాకుండా దంతాల మీద గార ఏర్పడడాన్ని తగ్గించి ఆరోగ్యంగా ఉండటంలో తోడ్పడుతుందని చెబుతున్నారు.క్యాన్సర్: క్రాన్బెర్రీస్ క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించగలవని నిపుణులు అంటున్నారు. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ సమ్మేళనాలు పెద్దపేగు, రొమ్ము, ప్రొస్టేట్ క్యాన్సర్లను తగ్గిస్తాయని చెబుతున్నారు.గుండె జబ్బులు: క్రాన్బెర్రీలు గుండె ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తాయని చెబుతున్నారు. ఇందులోని పోషకాలు చెడు కొలెస్ట్రాల్ (LyaL)స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచడంలో సహాయపడతాయని వివరిస్తున్నారు. రక్తపోటును తగ్గించడంలో కూడా ఈ పండ్లు సహాయపడతాయని నిపుణులు సూచిస్తున్నారు. క్రాన్‌బెర్సీస్ మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో సహాయపడుతుందని నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్‌లో ప్రచురితమైన అధ్యయనంలో పేర్కొన్నారు

## వెంకటాపురం పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

ములుగు ప్రతినిధి మార్చి 22 (సాక్ష్యం న్యూస్)

ములుగు జిల్లా వెంకటాపురం పోలీస్ స్టేషన్ ను ములుగు జిల్లా ఎస్పీ డా. శబరిష్.పి ఐపీఎస్, ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ రక్షణ కోసం పోలీస్ స్టేషన్ నలుమూలల ఏర్పాటుచేసిన సిఆర్ పిఎఫ్ గార్డులను తనిఖీ చేశారు. గార్డ్ లలో ఉన్న సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

అదేవిధంగా అధికారులు ఎల్లవేళలా అప్రమత్తంగా, సన్నద్ధంగా ఉండాలని, వారు తమ సిబ్బంది గ్రామాలను సందర్శించినప్పుడు భద్రతాపరమైన జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచనలు చేశారు. ములుగు



జిల్లా లో మావోయిస్టు ల కదలికలపై అనునిత్యం దృష్టి సారించాలని, గ్రామాలలో వారి రాకపోకలపై కన్నేసి ఉంచాలని, మావోయిస్టులు అమాయక ఆదివాసి ప్రజలను ప్రభావితం చేయకుండా కఠిన చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. గతంలో కేసులలో అరెస్ట్ అయిన మావోయిస్టు పార్టీ సభ్యులను, సానుభూతిపరులను అనునిత్యం పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు. అదేవిధంగా వెంకటాపురం గోదావరి నది పరివాహక ప్రాంతమైనందున ఇసుక అక్రమ రవాణా పై దృష్టి సారించాలని, అక్రమంగా ఇసుక తరలించే వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని, వారి వాహనాలను సీజ్ చేయాలని, వారికి సహకరిస్తున్న వారి పైన కూడా చర్యలు తీసుకోవాలని, ఇసుక క్వారీ లపై న ఆకస్మిక తనిఖీ లు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో వెంకటాపురం సీఐ కుమార్, వెంకటాపురం ఎస్సైలు తిరుపతి, స్వామి, మరియు సివిల్, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మచ్చ బొల్లారం డంపింగ్ యార్డ్ ను సందర్శించిన మల్కాజిగిరి ఎంపీ

మచ్చ బొల్లారం మార్చ్ 22 (సాక్ష్యం న్యూస్)

మచ్చ బొల్లారం లోని డంపింగ్ యార్డును ఎత్తివేయాలని బొల్లారంలోని పలు కాలనీ ప్రజలు చేపట్టిన నిరాహార దీక్ష ఈరోజుకి ఏడో రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు సంఘీభావంగా వచ్చిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్.ఈ స్మశాన వాటిక స్థలం యొక్క పూర్వ పరాలు పరిశీలిస్తే స్వర్గీయ సామల వెంకట్ రెడ్డి హిందూ స్మశానం కోసం 15 ఎకరాలు, ముస్లిం సోదరుల సోదరులకు( కబరిస్తాను) 5 ఎకరాలు ఇవ్వడం జరిగింది. కానీ ఈరోజు అక్రమంగా హిందూ స్మశాన వాటికను డంపింగ్ యార్డ్ గా, అదేవిధంగా అక్రమ నిర్మాణం చేపట్టడం



జరుగుతుంది. దీనిపై జేఏసీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ను కలవడం, ఎమ్మార్వో కేసు పూర్వపురాలు పరిశీలించి తక్షణమే డంపింగ్ యార్డ్ ను అదేవిధంగా అక్రమ నిర్మాణాలని ఆపాలని , ఇది ప్రధానంగా హిందూ స్మశాన వాటికని దానిలో ఎటువంటి ఇతర కార్యక్రమాలు చేపట్టకూడదని ఒక రిపోర్ట్ కూడా డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కి ఇవ్వడం జరిగింది. డంపింగ్ యార్డును తీసివేయాలని, అక్రమ నిర్మాణాన్ని ఆపాలని డిమాండ్ చేస్తున్నామని ఒక ప్రకటనలో జేఏసీ సభ్యులు తెలిపారు. ఈ మచ్చ బొల్లారం డివిజన్ నుండి కాకుండా బోయిన్పల్లి కొంపల్లి, అల్వాల్, కుత్బుల్లాపూర్ తదితర అన్ని ప్రాంతాల నుండి రోజు దాదాపుగా 350 నుండి 400 వెహికల్స్ ఇక్కడ చెత్తను డంపు చేయడం జరుగుతుంది. చెత్త మాత్రమే కాకుండా హొటల్స్, మెడికల్ వేస్టేజ్ వేయడం జరుగుతోంది. మెడికల్ వేస్టేజ్ వలన ప్రజలు శ్వాసకోశ సమస్యలతో చాలా ఇబ్బందులకు గురవుతున్నారు అని, అదేవిధంగా పూర్వీకుల ఆత్మగౌరవం కాపాడాలని , ప్రధానంగా హిందువుల స్మశాన వాటికను కాపాడాలని కాలనీ సభ్యులు ఎంపీ దృష్టికి తీసుకుపోవడం, దానిపై తక్షణమే స్పందించి అల్వాల్ డిప్యూటీ కమిషనర్ అల్వాల్ కు తక్షణమే ఈ అక్రమ నిర్మాణాలు ఆపాలని సూచించడం జరిగింది. పై అధికారులతో చర్చించి డంప్ చేయడం గాని అక్రమ నిర్మాణాలను ఆపుతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పలు కాలనీవాసులు పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సందడిగా రంజాన్ షాపింగ్

### కస్టమర్లతో కిటకటాలాడుతున్న మదీనా సెలక్షన్స్

సాక్ష్యం (మెదక్ ప్రతినిధి మార్చ్ 22):




మెదక్ జిల్లా కేంద్రంలో రంజాన్ సందర్భంగా పలు బట్టల షాపుల్లో పండుగ వాతావరణం సందడిగా కొనసాగుతుంది మెదక్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్న మదీనా సెలక్షన్ లో చిన్నపిల్లలకు పెద్ద పిల్లలకు చాలా రకాలైన వెరైటీలు అందుబాటులో ఉన్నాయని మరియు నిర్వాహకులు వసియోద్దీన్ చెబుతున్నారు

# ప్రజా శ్రేయస్సే – పోలీసుల కర్తవ్యం

### జిల్లా ఎస్పీ డా. శబరిష్.పి ఐపిఎస్

ములుగు ప్రతినిధి మార్చి 22 (సాక్ష్యం న్యూస్)

ములుగు జిల్లా, వాజేడు మండలంలోని కొంగాల గ్రామంలో జిల్లా పోలీసుల ఆధ్వర్యం లో ఆ పరిసర ప్రాంత వాసులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథి గా హాజరైన సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపిఎస్ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సే పోలీసు ల ప్రథమ కర్తవ్యం అని, ప్రజలకు నిత్య అవసరాలైన విద్య, వైద్యం అందక ఎవరు ఇబ్బంది పడకూడదు అని, ప్రజలకు విద్య వైద్యం అందుబాటులో ఉంటే ఆ ప్రాంత ప్రజలు అభివృద్ధివైపు అడుగులు వేస్తారని, కొంగాల వంటి సుదూర ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉంచాలనే సదుద్దేశంతో ఈనాడు వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. యువత చెడు వ్యసనాలకు లోనూ కాకుండా ఉన్నతంగా చదివి గొప్ప స్థాయికి చేరుకోవాలని పేర్కొన్నారు. ప్రజలు గంజాయి సాగు చేయవద్దని, గంజాయి పంట పండించడం, రవాణా చేయడం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తుల మాయ మాటలు విని మోసపోవద్దని, అపరిచిత వ్యక్తులు అనుమానాస్పద వ్యక్తులు తారాస పడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో లేదా డయల్ 100 కు కాల్ చేసి తెలపాలి అని అన్నారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంత వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ మెడికల్ క్యాంపు లో డాక్టర్ మధు కుమార్ (వాజేడు పిహెచ్ సి), డాక్టర్ రవితేజ (పీడియాట్రిక్ డాక్టర్)– తేజ హాస్పిటల్ ఏటూరునాగారం వారి వైద్య సిబ్బంది పాల్గొని ప్రజల ఆరోగ్య స్థితి గతులు పరీక్షించి, ఉచితంగా మందులు అందించారు.

ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఎస్పి శివం ఉపాధ్యాయ, వెంకటాపురం సిఐ కుమార్, ఎస్సై లు రాజ్ కుమార్, తిరుపతి, కృష్ణ




ప్రసాద్, సివిల్ అండ్ సీఆర్పీఎఫ్ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. మెడికల్ క్యాంపుని ప్రారంభించిన తరువాత ఎస్పీ బయలుదేరుతుండగా కొంగాల గ్రామ ఉపాధ్యాయుడు వచ్చి, కొంత మంది పిల్లలు బడికి రావడం లేదని, చెడు అలవాట్లకు గురి అవుతున్నారు అని చెప్పి బాధ పడినారు. వెంటనే స్పందించిన జిల్లా ఎస్పీ , సదరు పిల్లల ను వారి తల్లి తండ్రులను పిలిపించి వారితో మాట్లాడి కౌన్సిలింగ్ ఇచ్చినారు. ఆ వెంటనే గ్రామ ప్రజలతో మాట్లాడుతూ తల్లిదండ్రులు భాధ్యత గా తమ పిల్లల ను పాఠశాల కు పంపించాలి అని అన్నారు. ఈరోజు వారు చదువుని నిర్లక్ష్యం చేస్తే అది వారి భవిష్యత్తు పై ప్రభావం చూపుతుంది అని అన్నారు.

## వన్యప్రాణుల కోసం వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలు

### విద్యుత్ గాయాలైన గంగయ్యను వైద్యశాలలకు తరలించిన పోలీసులు

### చికిత్స పొందుతూ మృతి చెందిన గంగయ్య

ములుగు ప్రతినిధి మార్చి 22సాక్ష్యం న్యూస్

వన్య ప్రాణుల కోసం పెట్టిన విద్యుత్





తీగలలో పడి ఏటూర్ నాగారం మండల కేంద్రానికి చెందిన తుమ్మ గంగయ్య 55. తీవ్ర గాయాలైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి ఏటూరు నాగారం మండలం చిన్నబోయినపల్లి అడవుల్లో వన్యప్రాణులకు విద్యుత్ తీగలు అమర్చేందుకు శుక్రవారం రాత్రి తుమ్మ గంగయ్య. ఎద్దు లోకేష్. లొట్టబిడ్డల లక్ష్మీనారాయణ ముగ్గురు కలిసి వెళ్లారు. విద్యుత్ తీగలు అమర్చుతుండగా తుమ్మ గంగయ్య కు విద్యుత్ తీగలు తగిలి ప్రమాదం చోటుచేసుకుంది. విద్యుత్ ఘాతంతో గంగయ్య చనిపోయాడని తనతో వెళ్లిన ఇద్దరు వేటగాళ్లు అడవిలో నుండి పరారయ్యారు ఉదయం సమాచారం తెలుసుకున్న సీఐ అనుముల శ్రీనివాస్. ఎస్సై తాజుద్దీన్ లు తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి వెళ్లడం జరిగింది.

వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలను పోలీసులు తొలగించారు. విద్యుత్ ఘాతానికి గురైన తుమ్మ గంగయ్య తీవ్ర గాయాలు అయ్యాయి అడవిలో విద్యుత్ గాయాలతో పడిపోయి ఉన్న గంగయ్య ప్రాణాలతో ఉండడంతో వెంటనే పోలీసులు 108 కు సమాచారం అందించి తీవ్రంగా విద్యుత్ గాయాలైన గంగయ్యను అడవిలో నుండి కిలోమీటర్ దూరం నుండి రోడ్డు మార్గం దాకా మోసుకొని వచ్చి108 అంబులెన్స్ ద్వారా ఏటూరు నాగారం సామాజిక వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు. గంగయ్య పరిస్థితి విషమంగా ఉండడంతో సామాజిక వైద్యశాల వైద్యులు ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్య సేవల కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గంగయ్య మృతి చెందాడు.

## నేషనల్ సికిల్ సెల్ అనీమియా ఎలిమినేషన్ మిషన్‌పై అవగాహన

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 22 సాక్ష్యం న్యూస్:

జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ తెలంగాణ ఆదేశానుసారం మండల్ లెవెల్ శిక్షణ "జాతీయ సికిల్ సెల్ అనీమియా "పై అవగాహన మరియు శిక్షణా కార్యక్రమం ఒకరోజు శిక్షణా వైద్య సిబ్బంది అందరికీ అవగాహన కార్యక్రమాన్ని మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ జి రవి మాట్లాడుతూ, సికిల్ సెల్ వ్యాధి లేదా "సికిల్ సెల్ అనీమియా "అనేది ఒక వంశాను గత రక్త రుగ్మత, సాధారణంగా మనిషి రక్తంలోని ఎర్ర రక్త కణాలు గుండ్రని ఆకారంలో ఉంటాయని,, ఈ కణాలు రక్తనాళాల ద్వారా శరీరమంతా ప్రయాణిస్తూ వివిధ అవయవాలకు ప్రాణవాయువును (ఆక్సిజన్ )ను సరఫరా చేస్తుంటాయని, కొంతమందిలో జన్యు సంబంధ మార్పుల వల్ల ఎర్ర రక్త కణాలు కొడవలి (సికిల్ )ఆకారంలోకి మార్పు చెందుతాయని, ఈ సికిల్ సెల్ ఉన్న వారి రక్త కణంలోని ఒక జన్యువు సికిల్ సెల్ గాను ఒకటి మామూలుగాను ఉన్నట్లయితే అటువంటి వారిని సికిల్ సెల్ క్యారియర్లు అంటారు. వీళ్ళకి మామూలుగా ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండవని అయితే వివాహం చేసుకున్న దంపతుల ఇద్దరికీ ఇటువంటి లక్షణాలు ఉన్నట్లయితే వారికి పుట్టే పిల్లలు రక్త కణంలోని రెండు జన్యులు వంపు తిరిగి ఉంటాయి, అటువంటి పిల్లలకు పుట్టుకతోనే సమస్యలు మొదలవుతాయని సాధారణ రక్తకణాల జీవితకాలం 120 రోజులు అయితే సికిల్ సెల్ రక్త కణాల జీవితకాలం 20 నుంచి 25 రోజులు మాత్రమే ఉంటాయని జీవిత కాలం 20 నుంచి 25 రోజులు మాత్రమే ఉంటాయని సికిల్ రక్త కణాలు నశించి పోయేంత వేగంగా కొత్త ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి కాకపోవడంతో ఈ వ్యాధి ఉన్నవారు రక్తహీనతకు గురి అవుతారని పేర్కొనడం జరిగింది. ఈ వ్యాధి ఉన్నవారు తగిన చికిత్స తీసుకోకపోతే తీవ్రమైన సమస్యలతో బాధపడు తారని పేర్కొంటూ, సికిల్ సెల్ వ్యాధి లక్షణాలు సాధారణంగా ఆరు నెలల వయసులో ప్రారంభమవుతాయని అవి ఒక వ్యక్తి నుండి మరొక వ్యక్తికి భిన్నంగా ఉంటాయని మరియు అవి కాలక్రమంగా మారవచ్చు అని పేర్కొంటూ, ముఖ్యంగా రక్తహీనత దీర్ఘకాల కామెర్లు (జాండీస్ )ఉండడం, కీళ్ల దగ్గర,ఛాతి దగ్గర నడుము వద్ద తీవ్రమైన నొప్పులు ఉండుట చేతులు కాళ్ళ వాపు, ఇన్ఫెక్షన్లు తరచుగా వస్తూ ఉంటాయని యుక్త వయస్సు లేదా పెరుగుదలలో జాప్యం ఉంటుందని,దృష్టి సమస్యలు కూడా రావచ్చని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి, సూపెర్వైసోర్స్ ఆచార్యులు, లక్ష్మికుమారి, పద్మ, పల్లె దవాఖాన సిబ్బంది సిరి, ఝాన్సీ, ఉపేంద్ర, సరిత, తరణి,వినోద్, ఏ ఎన్ ఎం ఎస్ తదితరులు పాల్గొన్నారు.



## జనగామ జిల్లా పేరు మార్చితే మరో పోరాటానికి సిద్ధం

### – జనగామ జిల్లా జేఏసీ

### ప్రభుత్వం ప్రజలమధ్య విభేదాలు సృష్టించే కుట్రలో భాగమే జనగామ జిల్లా పేరు మార్పు అంశం.

### మంగళంపల్లి రాజు

### జనగామ స్ఫూర్తి స్థూపానికి నల్ల కండువాలతో పాలాభిషేకం చేసి నిరసన తెలిపిన జేఏసీ

సాక్ష్యం న్యూస్: జనగామ బ్యూరో:

జనగామ జిల్లా కేంద్రంలో శనివారం రోజున ఉద్యమ స్ఫూర్తి స్థూపం వద్ద మంగళంపల్లి రాజు అధ్యక్షతన సమావేశమైన జనగామ జిల్లా జేఏసీ నాయకులు జనగామ జిల్లా పేరు మార్చకుండా జేఏసీ ప్రతిఘటించాలని తీర్మానించింది. ఈ సందర్భంగా ఉద్యమకారులు నల్ల కండువాలు ధరించి జనగామ జిల్లా స్ఫూర్తి స్థూపం(జైన స్థూపం)కి పాలాభిషేకం చేసి జిల్లా పేరు మారిస్తే ఉద్యమానికి సిద్ధం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్ మాట్లాడుతూ జనగామ జిల్లా పేరు మార్చాలని కొందరు కోరుకుంటే, జనగామ జిల్లా పేరు ఉండాలని అందరూ కోరుకుంటున్నారని" తెలిపారు. జనగామ జిల్లా జేఏసీ కన్వీనర్






మంగళంపల్లి రాజు మాట్లాడుతూ జనగామ జిల్లా పేరు మార్చడం అంటే ఇక్కడి మహనీయులను అవమానించడమే అన్నారు. ఏ ఒక్కరి పేరు పెట్టిన మిగితవారిని అవమణించినట్లు మిగితా వర్గాల మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉందని, కావున జనగామ జిల్లా పేరును యదావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు మల్లిగారి రాజు, గండి నాగరాజు, ఆకుల సతీష్, పిట్టల సురేష్, గంగా భవాని, మీసాల వెంకన్న,గన్ను కార్తీక్, ఆసర్ల సుభాష్, నర్ర నవీన్, తిరుమల్ రెడ్డి, ప్రణీత్ రెడ్డి, నల్ల రాహుల్, మద్దెల కార్తీక్, కుమార్, అజయ్, ఇమ్రాన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మూరి సత్తమ్మ దశదినకర్మలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు పిట్టల సతీష్. మోటే శ్రీనివాస్

జనగామ జిల్లా బ్యూరో , సాక్ష్యం న్యూస్:

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దలు శ్రీ కొమ్మూరి



ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి గారి దశదినకర్మ. శనివారం రోజు పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర యువ నాయకులు శ్రీ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి కలిసి వారి చిత్రపటానికి నివాళులు అర్పించాడం జరిగింది. నివాళులు అర్పించిన వారు జనగామ పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షులు మోటే శ్రీనివాస్ , జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిద్దెపాక భాస్కర్, తేజవత్ మల్లేష్, బిర్రు శివ తదితరులు ఉన్నారు

## ప్రపంచ జల దినోత్సవం అవగాహన సదస్సు

సాక్ష్యం న్యూస్ సదాశివపేట: సంగారెడ్డి జిల్లా నీరు లేనిదే మానవ మనుగడే లేదు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు. భూగర్భ జలాలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. జిల్లా భూగర్భ జలవనరుల శాఖ ఆధ్వర్యంలో కొండాపూర్ మండలం ఉన్నత పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవం పై అవగాహన సదస్సు. నీరు లేనిది మానవ మను కూడా లేదని సమస్త జీవకోటి మనుగడ నీటిపైనే ఆధారపడి ఉందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శనివారం జిల్లా భూగర్భ జల వనరుల శాఖ ఆధ్వర్యంలో కొండాపూర్ మండలం తెర్పోల్ ఉన్నత పాఠశాలలో సహాయ ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ ద్వారా ఏర్పాటుచేసిన ప్రపంచ జల దినోత్సవం అవగాహన సదస్సు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. పంచభూతాలలో నీరు ఒకటిఅని నీరు లేనిది సమస్త జీవకోటికి మనుగడ లేదని కలెక్టర్ అన్నారు. ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించడానికి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. అవసరానికి మించి మనం నీటిని వృధా చేయడం వల్ల భూగర్భ జలాలు రోజురోజుకు అడుగంటిపోతున్నాయన్నారు. భూగర్భ జలాల పెంపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. వర్షపు నీటిని ఎక్కడికక్కడ నిల్వచేసి భూమిలోకి ఇంకే విధంగా ఇంకుడు గుంతలు



,చెక్ డాంలు ఏర్పాటు చేయడం వల్ల భూగర్భ జలాలను పెంపొందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు నీటి వృధాను అరికట్టవలసిన అవసరం ఉందన్నారు . అవసరమైన మేరకే నీటిని వినియోగించుకోవాలని నీరు వృధా పోకుండా చూడాలని, గ్రామాలలో సింగిల్ ఫేస్ మోటర్ల కుళాయిల వద్ద నీటి వృద్దాపోకుండా,ఆన్ ఆఫ్ లు ఏర్పాటు చేయడంతో పాటు ఇంకుడు గుంతలు ప్రతి ఇంటికి ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇలానే నీటి వృధా చేస్తే భవిష్యత్తులో తాగునీటి కోసం యుద్ధాలు జరిగే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. మన అవసరం మేరకు భూగర్భ జలాలు వృద్ధి చెందడం లేదని దీంతో భూగర్భ జలాలు తగ్గి బోరుబావులలో నీరు రాక పంటలు ఎండిపోతున్నాయని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితి ఇకముందు తలెత్తకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు నీటిని పొదుపుగా వాడడంతో పాటు వర్షపు నీటిని ఎక్కడిక్కడ నిలువచేసి భూగర్భ జలాల పెంపొందించడానికి కృషి చేయాలన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఉపాధి హామీ పథకం ద్వారా భూగర్భ జలాల పెంపు కోసం చేపడుతున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు భూగర్భ జలాల ఆవశ్యకతను తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించి నీటి వృధాను అరికట్టేలా చూడాలని ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు . జిల్లా భూగర్భజలశాఖ అధికారి గంగ నర్సిములు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా వ్యవసాయ రంగం భూగర్భ జలాలపై ఆధారపడి ఉందని, ఈ పరిస్థితుల్లో భూగర్భ జలాలు పెంపొందించేందుకు రైతులు పొలాల్లో వర్షపు నీరును ఒడిసి పట్టడానికి, నీటి కుంటల నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లాలో ప్రధానంగా భూగర్భజలాల అదనపు వినియోగం మరియు వృధాను నియంత్రించడానికి, ఆరుతడి పంటలను ఎంచుకొని బిందు సేద్యం పద్ధతులను పాటించాలని తెలిపారు. బోర్ వెల్ పాయింట్ కోసం రైతులు కొబ్బరికాయ పద్ధతులు అనుసరించకూడదని, రైతులు భూగర్భ జల శాఖను సంప్రదిస్తే బోర్ వెల్ పాయింట్ కోసం శాస్త్రీయంగా సర్వే చేసి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమాలతో విద్యార్థుల ద్వారా వారి తల్లితండ్రులకు, ఇతర రైతులకు, మహిళలకు భూగర్భజల సంరక్షణ పద్ధతులు, నీటి పొదుపు వివరాలను తెలియ చెప్పాలనేదే తమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా మరియు జిల్లా గజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు డా డి.వైద్యనాథ్ లు మాట్లాడుతూ భూగర్భజలాల ప్రాముఖ్యత, సవాళ్లు మరియు స్థిరమైన భూగర్భజల నిర్వహణ చర్యల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు రైతులు, విద్యార్థులచే జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి జల ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం వక్తృత్వ పోటీలు నిర్వహించి వారికి బహుమతులను, జిల్లా కలెక్టర్ ద్వారా అందచేయడం జరిగింది. జిల్లాలో భూగర్భ జలాలను ఉత్తమంగా నిర్వహిస్తున్నటువంటి భూగర్భజలాల వినియోగ రుసుమును విధిగా చెల్లిస్తున్నటువంటి పరిశ్రమలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్, బాలరాజ్, మండల రెవెన్యూ అధికారి ఎస్తేర్, మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్, మిషన్ భగీరథ అసిస్టెంట్ ఇంజనీర్ రవి, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ దశరథ్, సహాయ భూగర్భజల శాస్త్రవేత్తలు డా”సంతోష్ కుమార్, వజీయుద్దీన్ రవి బాలకృష్ణ, ఎల్లన్న, వ్యవసాయ విస్తరణ అధికారి గణేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధన మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలోని జాతీయ రహదారుల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : సిద్దిపేట- ఎల్కతుర్తి జాతీయ రహదారి 765డీజీ పరిధిలో జిల్లాకు సంబంధించి నిర్మాణంలో ఉన్న రహదారి పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సిద్దిపేట- ఎల్కతుర్తి మార్గంలో జాతీయ రహదారి నిర్మాణ పనులపై జాతీయ రహదారుల శాఖ అధికారులతో పాటు సంబంధిత శాఖల



అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట- ఎల్కతుర్తి వరకు 63.64 కిలోమీటర్ల జాతీయ రహదారి నిర్మాణ ప్రాజెక్టు ఉండగా హనుమకొండ జిల్లా పరిధిలో ఉన్న 17.5 కిలోమీటర్ల లో ఇప్పటివరకు 16.5 కిలోమీటర్ల రహదారి నిర్మాణం పూర్తయిందని జాతీయ రహదారుల శాఖ అధికారులు కలెక్టర్ కు తెలియజేశారు. ఎల్కతుర్తి, ముల్కనూర్ పరిధిలో ఒక్క కిలోమీటర్ దూరం వరకు జాతీయ రహదారి నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని అధికారులు వివరించారు. జిల్లా పరిధిలో ఉన్న ఈ జాతీయ రహదారి నిర్మాణ పనులు మొత్తం మే నాటికి పూర్తవుతాయని అధికారులు తెలుపగా ఏప్రిల్ 30 నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. రహదారి వెంట ఇరువైపులా మొక్కలను నాటడంతో పాటు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలన్నారు ఏవైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జాతీయ రహదారుల శాఖ డీఈఈ మనోహర్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, తహసీల్దార్ జగత్ సింగ్, ఎంపీడీవో విజయ్ కుమార్, విద్యుత్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంగన్ వాడీ కేంద్రాలలో పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : అంగన్వాడీ కేంద్రాలలో పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అంగన్వాడీ కేంద్రాల భవనాలలో తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, మరమ్మతు పనుల పురోగతి పై వివిధ శాఖల



అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లోని అంగన్వాడీ కేంద్రాలలో ఇప్పటి వరకూ చేపట్టిన అభివృద్ధి, ఇతర వసతుల కల్పనకు సంబంధించిన పనుల పురోగతి, పనులను పూర్తి చేసేందుకు తీసుకుంటున్న చర్యల గురించి సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ఇప్పటి వరకూ జరిగిన అభివృద్ధి పనులపై డాక్యుమెంట్ చేయాలని ముగ్గురు సీడీపీవోలను కలెక్టర్ ఆదేశించారు. పురోగతి లో ఉన్న పనులను వేగవంతం చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆలస్యం చేయకుండా పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో మరమ్మతులు, కనీస సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు అందజేస్తే నిధులు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశం లో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఇతర శాఖల అధికారులు, సీడీ పీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## తారా కళాశాలలో విజయవంతంగా జిల్లా యువజన ఉత్సవ్

సంగారెడ్డి, (సాక్ష్యం న్యూస్ ) : కేంద్ర యువజన వ్యవహారాల మరియు క్రీడా మంత్రిత్వశాఖ,మేరా యువ భారత్ నెహ్రూ యువ కేంద్రం సంగారెడ్డి వారు తేది 22.03.2025న స్థానిక తార ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల సమన్వయంతో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను నిర్వహించడం జరిగిందని జిల్లా నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం అధికారి జి రంజిత్ రెడ్డి మరియు






తారా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ జి జగదీశ్వర్ సంయుక్త ప్రకటనలో తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డీ.వై.ఎస్.ఓ కాశిం బేగ్ హాజరై స్వామి వివేకానంద చిత్ర పటానికి పులమాల వేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా యువజన అధికారి ఎం. రంజిత్ రెడ్డి యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, మన దేశ భవిష్యత్తు ఈ యువత చేతుల్లోనే ఉంది. ఈరోజు మనం ‘అమృత కాలం’ గురించి, పంచ ప్రమాణాల గురించి మాట్లాడుకుంటున్నాం. ఈ పంచ ప్రమాణాలు మన దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి చాలా ముఖ్యం. మన ప్రధాని మోదీ గారు మనకు ఇచ్చిన ఈ మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ పాటించాలి అని అన్నారు. మొదటిదిఅభివృద్ధి చెందిన భారతదేశం అనే లక్ష్యం. రెండవది వలసవాద మనస్తత్వాన్ని తొలగించడం. మూడవది, మన మూలాలను గౌరవించడం. నాలుగవది ఐక్యతను పెంపొందించడం. మరియు ఐదవది, పౌరులలో కర్తవ్య భావాన్ని పెంపొందించడం. ఈ ఐదు సూత్రాలు మన దేశాన్ని ఉన్నత శిఖరాలకు చేరుస్తాయి. ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న యువతీ యువకులు ఈ సూత్రాలను తమ జీవితంలో భాగం చేసుకోవాలని నేను కోరుకుంటున్నాను అని రంజిత్ రెడ్డి తెలిపారు. తారా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ యువ ఉత్సవం ద్వారా, మన యువత తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఒక మంచి వేదిక లభిస్తుంది. శాస్త్ర సాంకేతిక ప్రదర్శనలు, కళా ప్రదర్శనలు, రచనా పోటీలు వంటి అనేక కార్యక్రమాలు ఇక్కడ జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాలలో పాల్గొని, మీ ప్రతిభను నిరూపించుకోవాలని తెలిపినారు. ఎన్వైకే జిల్లా ప్రోగ్రామ్ అధికారి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయి యువజన ఉత్సవంలో గెలిచిన దిగువ ప్రథమ విజేతలు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనన్నున్నారు అని తెలిపినారు. సైన్స్ మేళా ప్రదర్శబృంద విభాగంలో రూ.7000/ప్రథమ స్థానంలో పేరు : సాహితి గ్రూప్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల 5000/ద్వితీయ స్థానంలో పేరు : ఏ.దుర్గ భవాని బృంద 3000/- తృతీయ స్థానంలో పేరు : షాజియా జినాబ్ గ్రూప్ సైన్స్ మేళా ప్రదర్శనవ్యక్తిగతమైన 3000/- ప్రథమ స్థానంలో పేరు :జి సాయి కుమార్ తార డీగ్రీ కాలేజీ 2000/- ద్వితీయ స్థానంలో పేరు : ఎన్ ప్రభాకర్ రావు 1500/- తృతీయ స్థానంలో పేరు : రుద్ర సహజ యువ రచయిత పోటీలో 2500/- ప్రథమ స్థానం పేరు : షాజియా అజాద్ 1500/-ద్వితీయ స్థానం పేరు : జి శివా సాయి 1000/తృతీయ స్థానం పేరు : కె అక్షయ్ యంగ్ ఆర్టిస్ట్ పోటీలో 2500/-ప్రథమస్థానం పేరు : జి సతీష్ సంగారెడ్డి1500/ద్వితీయ స్థానం పేరు పి. జి.శ్రావణి తార ప్రభుత్వ కళాశాల1000/-తృతీయ స్థానం పేరు .జి. జెస్సికసంగారెడ్డి ఫోటోగ్రఫీ పోటీ వర్క్‌షాప్ విభాగంలో 2500/-ప్రథమ స్థానం పేరు : ఆర్.శేఖర్ రూ.1500/- ద్వితీయ స్థానం పేరు : టీ. ప్రశాంత్ 1000/-తృతీయ స్థానంపేరు :పి అనిల్%శ్రీ% డిక్లేమేషన్ వక్తృత్వ విభాగం పోటీలో రూ.5000/- ప్రథమ స్థానం పేరు : దీక్షితులు తార ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంగారెడ్డి 2500/-ద్వితీయ స్థానం బి. ఆకాంక్ష సంగారెడ్డి1500/తృతీయ స్థానం పేరు హెచ్.సంతోష ప్రభుత్వ డిగ్రీ కళాశాల పటాన్చెరు బృంద నృత్యం విభాగం రూ.7000/ప్రథమ స్థానం పేరు సౌమ్య బృందం తార ప్రభుత్వ డీగ్రీ కళాశాల 5000/ద్వితీయ స్థానం పేరు నిఖిత బృందం 3000/తృతీయ స్థానం పేరు దీక్షిత బృందం గెలుపొందారు. ప్రతిభావంతులైన యువతి, యువకులు రాష్ట్ర స్థాయి యువజన ఉత్సవాల్లో మార్చి నెల చివర్లో పాల్గొంటారు అని జిల్లా యువజన అధికారి యెం.రంజిత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాశిమ్ బేగ్ జిల్లా యువజన మరియు క్రీడాల అధికారి హాజరై పోటీల్లో వివిధ విభాగాల్లో గెలుపొందిన యువతి యువకులకు పిక మరియు ప్రశంస పత్రాలను బహుకరించారు. జిల్లా యువజన మరియు క్రీడాల అధికారి కాశిమ్ బేగ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో శాస్త్ర సాంకేతిక ప్రాజెక్టుల ప్రదర్శన యువ కళాకారులు రచయితలుఫోటోగ్రాఫర్లుసాంప్రదాయ కళాకారుల ప్రదర్శనలు ఉంటాయి. ఈ కార్యక్రమాల ద్వారా, మన దేశ సంస్కృతి, వారసత్వం, మరియు శాస్త్ర సాంకేతిక రంగాలలో భారతదేశం సాధించిన విజయాలను అందరికీ తెలియజేయడం జరుగుతుంది. యువత శక్తిని దేశాభివృద్ధికి ఉపయోగించుకోవాలనేదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం” అని తెలిపారు. యెన్.వై.కే కార్యక్రమ అధికారి కిరణ్ మాట్లాడుతూ యువత తమ సృజనాత్మకతను, నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఇది ఒక మంచి వేదిక అనీ,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, మన దేశ భవిష్యత్తును మరింత ఉజ్వలంగా తీర్చిదిద్దడానికి యువత కృషి చేయాలి అని అన్నారు. జిల్లా స్థాయి యువ ఉత్సవంలో జిల్లా యువజన అధికారి ఎం.రంజిత్ రెడ్డి డీ వై ఎస్ ఓ కాసిం బెగ్, డీ ప్రోగ్రామ్ ఆఫీసర్ కిరణ్ కుమార్, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్. జి జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ వాణి, డాక్టర్ జి సదయ కుమార్, డాక్టర్ మిథున్ కుమార్ రాథోడ్, డాక్టర్ విజయ, ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా విచ్చేసిన కళాశాల అధ్యాపక బృందము, తదితరులు పాల్గొన్నారు. ఇతర కళాశాలల నుండి విచ్చేసిన డాక్టర్ కస్తూరి హిందీ అధ్యాపకులు డాక్టర్ రాజేష్, యువజన సంఘాల అధ్యక్షులు,యువ జన సంఘాల ప్రతినిధులు రాజు,తదితరులు పాల్గొన్నారు. 750 పైచిలు యువతి యువకులు హాజరయ్యారు.




## నీటిని సంరక్షించి జీవరాశి మనుగడకు తోడ్పడదాం

సాక్ష్యం న్యూస్ సదాశివపేట సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు, నెహ్రూ యువ కేంద్ర సంగారెడ్డి మరియు అజిత్ ప్రేమ్ జి ఫౌండేషన్ సంయుక్తంగా ప్రపంచ నీటి దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ జి జగదీశ్వర్, ఎన్వైకే జిల్లా అధికారి జి రంజిత్ రెడ్డి ఒక ప్రకటనలో సంయుక్తంగా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అజిత్ ప్రేమ్ జీ సంస్థ అధికారి మాట్లాడుతూ నీటి వనరులు ఈ భూమిపై జీవరాశి మనగడకు తోడ్పడతాయని వాటిని సంరక్షించి, పొదుపు చేసి భవిష్యత్తు తరాలకు అందించే బాధ్యత నేటి యువతరం పై ఆధారపడి ఉందని తెలిపినారు. మానవుడు ఈ భూమిపై ఉన్న నీటిని కలుషితం చేసి పర్యావరణ అసమ్మతవుల్యతకు కారణం అవుతున్నారని దీనిపై మనం దృష్టి పెట్టుకొని, నీటిని సౌరక్షించాలని లేనిచో ఈ దరిద్రుపై నీటి కొరత ఏర్పడి ఈ భూమిపై జీవరాశి మనగడ ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందని తెలిపినారు. వివిధ కారణాలవల్ల నీరు ఆవిరి అయిపోవడమే కాకుండా అడుగంటి పోతుందని, దీనిని కాపాడుకొని అచ్చంగా ఉంచుకొని భవిష్యత్తు తరాలకి అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉండాలని తెలిపినారు. వర్షపు నీటిని వృధా చేయకుండా ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని, దానివల్ల భూగర్భంలో జలము పెరిగి ఉండడానికి అవకాశం ఉంటుందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ తెలిపినారు. సామాజిక ఆర్థిక వృద్ధి ఎక్కువ నీటిపైనే ఆధారపడి ఉంటుందని, త్రాగునీరు మానవ ఆరోగ్యానికి, శ్రేయస్సుకు చాలా అవసరమని, పోషకాహారం, గాలి మానవజాతికి ప్రాథమిక




జీవనోపాధి అందిస్తుందని, ఇవి లేకుండా మనిషి జీవించడం అసాధ్యమని అన్నారు. నీటిని ప్రతి రోజు మనందరం తాగుతాం, వ్యవసాయానికి పరిశ్రమల్లో వినోదం, పరిశుభ్రత పారిశుద్ధ్యం, ఆరోగ్య సంరక్షణ కోసం నీటిని ఉపయోగిస్తాం, నీటి వనరులు అమూల్యమైనవని ఆయన నీటి వణులను కాపాడి సంరక్షించుటకు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జలశక్తి మంత్రిత్వ శాఖ 2019లో జిలశక్తి అభయాన్ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టి నీటిని సంరక్షించడం కోసం ప్రోత్సహించడానికి ప్రజలు భాగస్వామ్యం ప్రోత్సహించడానికి ఉద్దేశించిందని విద్యార్థులు కు తెలిపార.
అత్యుత్తమైన విలువైన వనరలలో నీరు ఒకటని బాధ్యతమైన నీటి వినియోగం ప్రతి ఒక్కరూ సురక్షితమైన నీటిని అందుబాటును ప్రోత్సహించడం పొదుపుగా వాడుకోవడం నేర్చుకోవాలని తెలిపినారు.
ఆయన అన్నారురోజువారి కార్యకలాపాలకు నీరు చాలా అవసరం కాబట్టి మంచినీటి వృధా చేయకుండా ఉండాలని ఆయన అన్నారునీటి నాణ్యతను మెరుగుపరచాలి అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎన్వైకే జిల్లా ప్రోగ్రాం అధికారి జి రంజిత్ రెడ్డి, ఎన్వైకీ అధికారి కిరణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయకుమార్ డాక్టర్ వాణి డాక్టర్ మిథున్ కుమార్ రాథోడ్, అజిత్ ప్రేమ్ జీ అధికారులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# త్రైత సిద్ధాంతం వారి ఉగాది తెలుగు క్యాలెండర్ల ఆవిష్కరణ

కోదాడ మార్చి 22 ( సాక్ష్యం)

కోదాడ పట్టణంలోని డాక్యుమెంట్ రైటర్ల ఆఫీసుల వద్ద త్రైత సిద్ధాంతం వారి ఉగాది తెలుగు క్యాలెండర్లు శనివారం ఆవిష్కరించారు. త్రిమత ఏకైక గురువు ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు మార్గదర్శకత్వంలో






తెలుగు సంవత్సరాది ఉగాది నుంచి మళ్లీ వచ్చే ఉగాది వరకు తెలుగు నెలల ప్రకారం క్యాలెండర్ రూపకల్పన జరిగిందన్నారు. త్రైత సిద్ధాంత తెలుగు క్యాలెండర్ లో దేవుడి జ్ఞానానికి సంబంధించిన వాక్యాలను పొందుపర్చడం జరిగిందన్నారు. సరళమైన తెలుగు భాషలో క్యాలెండర్ రూపకల్పన చేయడం వలన ప్రతి ఒక్కరికి అర్ధమవుతుందన్నారు. త్రిమత ఏకైక గురువు ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన భగవద్గీత, బైబిల్, ఖురాన్ లతో పాటు 100కి పైగా గ్రంథాలు ప్రతి ఒక్కరూ చదివి దేవుడి జ్ఞానం తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పేద ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ

**కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్నేని బాబు**

కోదాడ మార్చి 22 (సాక్ష్యం)

రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని



కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్నేని బాబు తెలిపారు. శనివారం కోదాడ పట్టణంలో పేద ముస్లిం మహిళలకు సంఘ సభ్యులు, దాతలు నలజాల శ్రీనివాసరావు, ముత్తవరపు రామారావులతో కలిసి ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కుల మతాలకు అతీతంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే నేడు పేద ముస్లిం మహిళలకు చీరలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ముస్లింలకు అతి పెద్ద పండుగ అయిన రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. 100 మంది పేద ముస్లిం మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నలజాల శ్రీనివాసరావు, ముత్తువరపు రామారావు, లైటింగ్ ప్రసాద్, పోటు కోటేశ్వరరావు, సాతులూరి హనుమంతరావు, సాదినేని అప్పారావు, సామినేని శ్రీనివాసరావు, కమార్ సుల్తానా, గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి వికయిస్తున్న ఇద్దరు అరెస్టు

చిట్యాల మార్చి 22(సాక్ష్యం)

అక్రమంగా గంజాయిని విక్రయిస్తున్న ఉత్తరప్రదేశ్ కు చెందిన ఇద్దరు నిందితులను చిట్యాల పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి శివరాం రెడ్డి మీడియా సమావేశంలో గంజాయి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కి చెందిన



కమలేష్ పాల్, నిర్భయ సింగ్ యాదాద్రి జిల్లా రామన్నపేట పట్టణంలో నివాసం ఉంటూ ఐస్ క్రీములు అమ్మేవారు. జల్సాలకు అలవాటు పడి డబ్బులు సరిపోకపోవడంతో గంజాయి విక్రయించి అధిక డబ్బులు సంపాదించాలని ఆశతో ఉత్తరప్రదేశ్ కు చెందిన పంకజ్ అనే వ్యక్తి నుండి 37 వేల రూపాయల విలువగల 1.5కేజీ గంజాయిని కొనుగోలు చేసి చుట్టుపక్కల కాలేజీ విద్యార్థులకు లారీ డ్రైవర్లకు అమ్మడానికి నిర్ణయించుకున్నారు. గంజాయి విక్రయిస్తున్నారని నమ్మదగిన సమాచారంతో చిట్యాల ఎస్ఐ ఎన్ ధర్మ తన సిబ్బందితో భువనగిరి రోడ్డు లోని పంజాబీ దాబా వద్ద అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులని పట్టుబడి చేసి విచారించగా గంజాయి విక్రయిస్తున్నట్టు నేరం అంగీకరించడంతో వారిని అదుపులోకి తీసుకొని గంజాయి, చేసుకొవడం జరిగింది. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుందని తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశాలతో గంజాయి మాదకద్రవ్యాలపై ప్రత్యేక నిఘా పెట్టి తనిఖీలు నిర్వహిస్తున్నామని యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దని గంజాయి మాదకద్రవ్యాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే డయల్ 100, డయల్ 8712670266 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. డిఎస్పి కొలను శివరాం రెడ్డి పర్యవేక్షణలో నార్కట్పల్లి సిఐ కె.నాగరాజు ఆధ్వర్యంలో కేసును చేదించిన ఎస్ ఐ ఎన్.ధర్మ, హెడ్ కానిస్టేబుల్ లు పాషా, మధు, మల్లేష్, కానిస్టేబుల్ లు కలీం, నాగరాజు, గణేష్ లని ఎస్పీ అభినందించారు.

# ఫ్లై ఓవర్లను వెంటనే నిర్మించాలి..

## రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి.. సీపీఎం ఆధ్వర్యంలో పాదయాత్ర

మిర్యాలగూడ డివిజన్ మార్చి 22 (సాక్ష్యం న్యూస్):

నార్కెట్పల్లి అద్దంకి రహదారిపై జరుగుతున్న సమయంలో ప్రజలు స్వచ్ఛందంగా పాదయాత్రకు మద్దతు తెలిపారు. ఫ్లైఓవర్ బ్రిడ్జిలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ బైపాస్ రోడ్డులో ఫ్లైఓవర్ బ్రిడ్జిలు లేకపోవడం వచ్చే వాహనాల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. ప్రమాదాలను అరికట్టేందుకు ప్రస్తుత ఆధ్వర్యంలో పాదయాత్ర చేశామని ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో








మిర్యాలగూడ బైపాస్ లో ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని సిపిఎం ఆధ్వర్యంలో శనివారం పాదయాత్ర నిర్వహించారు. బైపాస్ లోని వై జంక్షన్ వద్ద నుంచి నందిపాడు చౌరస్తా మీదుగా టాకా రోడ్డు పొట్టి శ్రీరాములు చౌరస్తా, రాజీవ్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర నిర్మించాలని, ప్రజల ప్రాణాలను కాపాడాలని నినాదాలు చేస్తుండగా ప్రజల నుండి మంచి స్పందన వచ్చింది. ఈ పాదయాత్రను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రారంభించారు. సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కార్యాలయంలోని డిఏఓ కు వినతిపత్రం వల్ల నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నారని దీనివల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోయారని ఎంతోమంది శాశ్వత అంగవైకల్యం అయ్యారని తెలిపారు. వై జంక్షన్ నందిపాడు చౌరస్తా రవీంద్ర నగర్ క్రాస్ రోడ్ చింతపల్లి బైపాస్ ఈదులు కూడా వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు లేకపోవడం వల్ల అతివేగంగా ప్రభుత్వం నాలుగు ఫ్లైఓవర్లు బ్రిడ్జిల నిర్మిస్తామని గత ఆరు నెలల క్రితం సంబంధిత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేత శంకుస్థాపన భూమి పూజ చేయించారని తెలిపారు. భూమి పూజ జరిగే ఆరు నెలలు దాటిన ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని, నిత్యం ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ప్రభుత్వం నుండి స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్లైఓవర్ బ్రిడ్జిలను వెంటనే నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం కోసం ప్రభుత్వం తక్షణమే నిధులు మంజూరు చేయాలని వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాల కోసం రిలే నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాల కోసం సిపిఎం పార్టీ మరిన్ని ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, సత్యనారాయణ రావు,గాదె పద్మ జిల్లా నాయకులు రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, రాగిరెడ్డి మంగా రెడ్డి, పాదురీ శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, రేమిడల పరుశు రాములు, పి. వరలక్ష్మి, చౌగాని సీతారాములు, ఆయూబ్, ఎండి అంజాద్,అరుణ, దేశిరం నాయక్, రాంచంద్రు, కోటి రెడ్డి, దయానంద, గోవర్ధనా, ఊర్మిల, మున్ని, కౌసల్య, రాంరెడ్డి, కృపాకర్ రెడ్డి, వాడపల్లి రమేష్, మాధవ రెడ్డి,కోన్ రెడ్డి వెంకట్ రెడ్డి, బీబమ్మ, సూర్యం,చౌగాని బిక్షం, లింగయ్య, రామకృష్ణ, క్రాంతి, జగన్ నాయక్,సాంబ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల మండలంలో బర్డ్ ఫ్లూ కేసులు

## రెండు లక్షల కోళ్ళని చంపి పూడ్చిన అధికారులు

చిట్యాల మార్చి 22 (సాక్ష్యం)

చిట్యాల మండలం ఏపూర్ పంచాయతీ పరిధిలోని విఎస్ ఆర్ వ్యాధి సోకిన కోళ్లను చంపి 10 అంగుళాలు పూడిక తీసి పూడ్చి పెట్టడం జరిగిందని, ఫామ్ ను పదిహేను రోజులకు ఒకసారి





పౌల్ట్రీ లేయర్ ఫామ్ లో కొద్దిరోజుల క్రితం కోళ్లు చనిపోవడంతో వెటర్నరీ అధికారులు వాటి నమూనాలను పి బి ఆర్ ఐ కి పంపగా పాజిటివ్ రావడంతో జిల్లా వెటర్నరీ అధికారి రమేష్ ఆధ్వర్యంలో దాదాపు 2 లక్షల కోళ్లను చంపేసి గొయ్యి తీసి వాటిని పాతిపెట్టారు. ఫాంలోని కోడిగుడ్లను, కోళ్లకు సంబంధించిన వ్యర్థాలనీ సైతం పూడ్చిపెట్టారు. కోళ్ల ఫాంలో ఉన్న దాణాను సీజ్ చేశారు. కోల్లకి మత్తు పదార్థాన్ని నీళ్లలో కలిపిన అనంతరం శానిటైజ్ చేయించాలని, మూడు నెలల పాటు కోళ్లను పెంచవద్దని కోళ్లఫాం యాజమానులకు సూచించడం జరిగిందని జిల్లా వెటర్నరీ అధికారి రమేష్ తెలిపారు.కోళ్ల ఫారం నుండి ఒక కిలోమీటర్ పరిధి వరకు శానిటేషన్ సూచనలు చేశామని చుట్టుపక్కల ప్రజానివాసాలు లేనందున ఎలాంటి సమస్య లేదని తెలిపారు. జేడి వెంట వెటర్నరీ వైద్యులు డా.అభినవ్ డా. అమరేందర్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మీ రక్షణ, భద్రత - మా బాధ్యత

## జిల్లా ఎస్పీ డా.శబరీష్.పి ఐపిఎస్

ములుగు ప్రతినిధి మార్చి 22(సాక్ష్యం న్యూస్)

ములుగు జిల్లా,వాజేడు మండలం లోని కోయ వీరాపురం గ్రామాన్ని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పి ఐ పి ఎస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ గ్రామస్థులతో మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత కోసం ములుగు జిల్లా పోలీసులు ఎల్లవేళలా పాటుపడుతూ ఉంటారని, అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారని అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తమతో పంచుకోవచ్చని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అదేవిధంగా మావోయిస్టులకు ఎవరు కూడా ఆశ్రయం కల్పించవద్దని, వారి చేసే సంఘ విద్రోహ చర్యలలో పాలుపంచుకోవద్దని ప్రజలకు సూచించారు. అలా చేయడంవల్ల వారితోపాటు జైలు పాలు కావాల్సివస్తుందని, చట్ట ప్రకారం శిక్ష అనుభవించవలసి వస్తుందని, దానివల్ల మీ కుటుంబాలు ఇబ్బందులు పడే అవకాశం ఉందని హెచ్చరించారు. గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు, మావోయిస్టులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. అదే విధంగా యువత చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామాలలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని లేదా సమస్యలుంటే డయల్ 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ విధిగా ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామానికి రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నదని, ప్రభుత్వం తరఫున రోడ్డు మంజూరు చేపించగలరని జిల్లా ఎస్పీ ని అభ్యర్థించారు. అలాగే తమ గ్రామం పరిధిలో సిఆర్పిఎఫ్ క్యాంపు ఏర్పాటు చేయాలని, మావోయిస్టుల రాకపోకలను అరికట్టాలని, తమకు రక్షణ కల్పించాలని అభ్యర్థించారు.ప్రజల అభ్యర్థనలకు స్పందించిన జిల్లా ఎస్పీ రోడ్డు నిర్మాణ విషయమై త్వరలోనే కోయవీరపురం గ్రామానికి కొత్త రోడ్డు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అలాగే సిఆర్పిఎఫ్ క్యాంపు ఏర్పాటు గురించి పరిశీలిస్తామని వీలైనంత తక్కువ సమయంలో క్యాంపు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ అనీష్ , వెంకటాపురం సిఐ కుమార్, ఎస్ఐ లు రాజ్ కుమార్, తిరుపతి, సివిల్ మరియు సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



# నాయీ బ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలి:చికిలం మెట్ల అశోక్

చిట్యాల మార్చి 22 (సాక్ష్యం):

షెడ్యూల్డ్ కులాలకు వర్తించే అన్ని సౌకర్యాలను నాయీ బ్రాహ్మణులకు వర్తింపజెసి అన్ని విధాలుగా నాయి బ్రాహ్మణులను ఆదుకోవాలని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చికిలం మెట్ల అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నాయి బ్రాహ్మణ సేవా సంఘం చిట్యాల పట్టణ , మండల అధ్యక్షులు అంశాల శ్రవణ్




కుమార్ అమ రోజు వెంకటేశం ఆధ్వర్యంలో పట్టణ కమిటీ సమావేశం నిర్వహించిన అనంతరం తహసిల్దార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ తరతరాల నుండి కుల వృత్తులను నమ్ముకుని జీవిస్తున్న నాయి బ్రాహ్మణుల పొట్టలు కొట్టే విధంగా కార్పొరేట్ క్షవర శాలులకు రాష్ట్రం అనుమతి ఇవ్వద్దని మా వృత్తి రక్షణకు పేటెంట్ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు.అర్హులైన నాయి బ్రాహ్మణులకు 50 ఏండ్లకే ఆసరా పింఛన్లు ఇవ్వాలని, అర్హులైన నాయి బ్రాహ్మణులందరికీ ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం చిట్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి అమ రోజు శ్రీరాములు, అమ రోజు వెంకన్న, వావిళ్ళ కృష్ణయ్య, జంపాల వెంకన్న, చికిలం మెట్ల సత్తయ్య, చికిలం మెట్ల పాపయ్య చెన్నారపు నరసింహ, అమ రోజు కృష్ణ , మునుగోటి మహేష్ , అమరోజు మధుసూదన్, చికిలం మెట్ల సైదులు, వేముల మచ్చగిరి, అక్కినపల్లి సురేష్ అనీలు గిరి వెంకటయ్య శేఖర్ మహా లింగం మల్లేష్ అమరోజు సురేష్, చికిలం మెట్ల యాదయ్య , గడ్డం రాములు, కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్సి శంకర్ నాయక్కు ఘన స్వాగతం...

మిర్యాలగూడ డివిజన్ మార్చి 22 (సాక్ష్యం న్యూస్)

ఎంఎల్ఏ కోటా ఎంఎల్సిగా ఏకగ్రీవంగా ఎన్నికై తొలి సారిగా మిర్యాలగూడకు శనివారం సాయంత్రం 4గంటలకు విచ్చేస్తున్న ఎంఎల్సి, నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,గిరిజన ముద్దు బిడ్డ కేతావత్ శంకర్ నాయక్ కి మిర్యాలగూడ మండల





యువజన యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గాదెన బోయిన హరికృష్ణ ఆధ్వర్యంలో బాధలపురం గ్రామం నుండి సుమారు 50 బైకులతో ర్యాలీగా వెళ్లి ఘన స్వాగతం పలికారు. మిర్యాలగూడలోని ఎట్క జంక్షన్ నుండి బైక్ ర్యాలీ ప్రారంభమై వేలాది మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు కార్యకర్తలు,శంకర్ నాయక్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎంఎల్ఏ బత్తుల లక్ష్మారెడ్డి నాయకత్వం వహించనుండగా మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీరారెడ్డి, సాగర్ ఎంఎల్ఏ జయవీర రెడ్డితో పాటు రాష్ట,జిల్లా ముఖ్య నాయకులు హాజరయ్యారు మొదటి సారిగా ఒక బంజారా బిడ్డకు ఎంఎల్సి పదవీ వచ్చినందున పార్టీ అభిమానులు కార్యకర్తలు భారీ ఎత్తున హాజరై ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో గాదన బోయిన మట్టయ్య, కామాల శ్రీకాంత్, కామాల రామచంద్ర,కన్నెగంటి కుమారస్వామి కన్నెగంటి రవీంద్ర చారి పంతంగి నాగరాజు కామాల సైదులు నల్ల మేకల వెంకటేశ్వర్లు కామాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే దేవాలయ పాలకమండళ్లు

### వ్యవసాయ మార్కెట్ కమిటీలపైనా దృష్టి
### కసరత్తు చేస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు

అమరావతి,మార్చి22(సాక్ష్యం: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే రెండు దఫాలుగా నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసింది.. కూటమిలో భాగస్వాములైన తెలుగుదేశం, జనసేన, బీజేపీ నేతలకు వివిధ నామినేటెడ్ పోస్టులు కట్టబెట్టారు.. ఇక, మూడో జాబితాలో మరికొన్ని కీలక పోస్టులను భర్తీ చేసేందుకు కసరత్తు చేస్తోంది సర్కార్.. దేవాలయాల పాలక మండళ్లపై కసరత్తు పూర్తి చేశారు.. 222 మార్కెట్ యార్డ్ కమిటీల జాబితా సిద్ధం అవుతోందని సమాచారం. చైర్మన్ పదవులకు 2 నుంచి 3 పేర్ల ప్రతిపాదనలు రాగా.. ఈ వారంలో పదవుల భర్తీకి సన్నాహాలు సాగుతున్నాయి.. రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల పాలక మండళ్లను భర్తీ చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేసింది సర్కార్.. ఇప్పటికే పాలకమండళ్ల నియామకంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వద్దకు పూర్తిస్తాయి నివేదిక వెళ్లగా.. తెలుగుదేశంతో పాటు– బీజేపీ, జనసేన పార్టీలిచ్చిన సిఫార్సుల జాబితా కూడా చంద్రబాబు వద్దకు చేరిందని సమాచారం.. ఈసారి మొత్తం 21 ప్రముఖ ఆలయాలకు పాలకమండళ్లను నియమించనున్నారు.. దేవాలయ కమిటీ– చైర్మన్ తో పాటు– సభ్యులను కూడా నియమించేందుకు రంగం సిద్ధం అవుతోంది..మరోవైపు.. వ్యవసాయ మార్కెట్ కమిటీలను నియమించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తిస్థాయి కసరత్తు చేస్తున్నారు.. ఏప్రిల్ మొదటి వారంలోగా మార్కెట్ యార్డ్ చైర్మన్ల నియామకాలను చేపట్టేందుకు కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు.. ఇప్పటికే మార్కెట్ కమిటీ–ల నియామకాలకు సంబంధించిన ప్రక్రియ మొదలు అయ్యింది.. ప్రతి జిల్లా నుంచి నివేదికలు తెప్పించుకుంటోంది అధిష్టానం.. రిజర్వేషన్ల ఆధారంగా పదవులను భర్తీ చేయబోతున్నారు.. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఓసీలకు సమ న్యాయం జరిగేలా సీఎం చంద్రబాబు కసరత్తు చేస్తున్నారట.. జిల్లాల వారీగా రిజర్వేషన్లకు సంబంధించిన నివేదికలు కూడా సీఎం దగ్గరకు చేరాయట.. మహిళలకు కూడా అగ్రి కల్చరల్ మార్కెట్ కమిటీ– చైర్మన్లతో పాటు– డైరెక్టర్ల పదవులు దక్కే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది.. మొత్తంగా పదవుల కోసం ప్రయత్నాలు చేస్తున్న కొందరు నేతలకు.. ఈ దఫాలు పదవులు దక్కనున్నాయి..

## లసికట్టుగా జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం

### ఎంపీ కేశినేని శివనాథ్

విజయవాడ,మార్చి22(సాక్ష్యం: కలసికట్టుగా సమష్టి కృషితో ఎన్‌టీఆర్ జిల్లాను అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా నిలుపుదామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరముందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, జల్ జీవన్ మిషన్ వంటి పథకాలు జిల్లాలో మంచి ఫలితాలతో అమలయ్యేలా కృషిచేయాల్సిన అవసరముందన్నారు. గౌరవ ప్రధాని నేతృత్వంలో వికసిత్ భారత్, గౌరవ ముఖ్యమంత్రి నేతృత్వంలో స్వర్ణాంధ్ర ??? 2047 లక్ష్యాల సాధనకు, 20 సూత్రాల అమలుకు కృషిచేయడం జరుగుతుందన్నారు. కేంద్రం నుంచి నిధులు, వనరుల సమీకరణ పరంగా కృషిచేయనున్నట్లు– ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు.లక్ష్యాల సాధనకు జిల్లాస్థాయిలో టీమ్ ఎన్‌టీఆర్ కృషిచేస్తున్నట్లు– కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ పేదరికం లేని సమాజం మొదలు ఉద్యోగ, ఉపాధి కల్పన, నైపుణ్యం–మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, ఫార్మర్ అగ్రి–టె–క్, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, ఇంధన వనరుల సమర్థ వినియోగం, నాణ్యమైన ఉత్పత్తులు, స్వచ్ఛాంధ్ర, డీప్ –టె–క్ లక్ష్యాలతో పాటు– 20 సూత్రాల అమలుకూ జిల్లా అధికార యంత్రాంగం కృషిచేస్తున్నట్లు– తెలిపారు. వచ్చే అయిదేళ్లపాటు– 15 శాతం సుస్థిర వార్షిక వృద్ధిరేటు– లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రణాళికలు అమలుచేస్తున్నట్లు– వివరించారు. 20 సూత్రాల అమలు కార్యక్రమానికి సంబంధించిన సమీక్షా సమావేశంలో చర్చించి తీసుకున్న నిర్ణయాలు అన్ని శాఖల పురోగతిని మదించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు దోహదం కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. సమావేశంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్స్, అదర్ కన్స్ స్ట్రక్షన్స్ వర్కర్స్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ గొట్టు–ముక్కల రఘురామరాజు, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, సీపీవో వై.శ్రీలత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని అవమానం

### నిందితులపై చర్యలకు డిజిపికి సిఎం ఆదేశం

అమరావతి,మార్చి22(సాక్ష్యం: తూర్పు గోదావరి జిల్లాలోని నల్లజర్ల మండలంలో గల దూబచర్లగాంధీ కాలనీలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన ఘటనను ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఖండించారు. ఈ ఘటనపై ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాతో శనివారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష చేశారు. నిందితులపై కఠిన చర్యలకు ఆదేశించారు. భారతరత్న అంబేద్కర్‌ను అగౌరవపరిచేలా విగ్రహం పట్ల దుశ్చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీకి సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటనపై డీజీపీ, పోలీస్ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. ఈ ఘటనపై పూర్తి వివరాలను సీఎం చంద్రబాబుకు డీజీపీ తెలిపారు. ఈ ఘటనలో కుట్ర కోణాన్ని వెలికి తీయాల్సిందిగా డీజీపీని ఆదేశించారు. దీనిపై దర్యాప్తు ప్రారంభించినట్లు– సీఎంకు డీజీపీ తెలిపారు. నిందితులను గుర్తించి అరెస్టు చేసేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు– చేసినట్లు– సీఎంకు వివరించారు. వర్గాల మధ్య విద్వేషాలు రగిల్చేలా కుట్ర చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సీఎం చంద్రబాబు కోరారు. పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని, వివిధ వర్గాల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టే వారిపై నిఘా ఉంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

## పోసానినికి బెయిల్..జైల్ నుంచి విడుదల

గుంటూరు,మార్చి22(సాక్ష్యం): చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, నారా లోకేష్‌ల మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో పోసాని కృష్ణమురళి అరెస్ట్ అయి, గత కొన్ని రోజుల నుంచి ఆయన గుంటూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. శుక్రవారం ఆయనకు గుంటూరులోని సీఐడీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో శనివారం ఆయన జైలు నుంచి విడుదల అయ్యారు. వైసీపీ నేత అంబటి రాంబాబు జైలు వద్దకు వెళ్లారు. జైలు నుంచి బయటకు వచ్చిన పోసానికి స్వాగతం పలికారు. ఆ తర్వాత పోసాని తన కుటు–ంబసభ్యులతో కలిసి కారులో అక్కడినుంచి వెళ్లిపోయారు. కాగా, మార్చి 23వ తేదీ వరకు పోసాని రిమాండ్‌లో ఉండాల్సి ఉంది. సీఐడీ అధికారులు ఒక రోజు ఆయన్ని కస్టడీలోకి తీసుకుని విచారించారు. మరోసారి తమకు విచారణ నిమిత్తం అప్పగించాలని కోర్టును కోరారు. కానీ, ఈ లూపే కోర్టు ఆయనకు బెయిల్ ఇచ్చింది. గుంటూరులోని సీఐడీ కోర్టు పోసానికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. లక్ష రూపాయల చొప్పున ఇద్దరు వ్యక్తులతోపాటు– సొంత పూచీకత్తు సమర్పించాలని ఆదేశించింది. చార్జిషీటు– దాఖలు చేసే వరకు గుంటూరు సీఐడీ రీజినల్ ఆఫీసులో రెండు వారాలకోసారి హాజరు కావాలని షరతు పెట్టింది. పోలీసులు పిలిచినప్పుడు వచ్చి విచారణకు సహకరించాలని ఆదేశించింది. అయితే, పోసానిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వ్యాప్తంగా చాలా చోట్ల కేసులు నమోదు అయి ఉన్నాయి. బెయిల్ మంజూరు అయిన తర్వాత కూడా ఆయన విడుదలపై ఉత్కంఠ నెలకొని ఉండింది. కోర్టు బెయిల్ మంజూరు చేసినా.. ఏ జిల్లా నుంచి అయినా పోలీసులు వచ్చి పీటీ వారెంట్‌తో పోసానిని మరోసారి అదుపులోకి తీసుకుంటారా? అన్న అనుమానం కూడా ఉండింది. కానీ, ఆ ఉత్కంఠకు తెరపడి, పోసాని విడుదలయ్యారు. పోసాని కృష్ణమురళిపై గతంలో అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

# వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యం

### లక్ష్యాల సాధనలో అధికారులే రథ సారథులు
### వికసిత్ ఎన్‌టీఆర్ జిల్లా సాకారానికి సమష్టిగా కృషి
### ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్

విజయవాడ,మార్చి22(సాక్ష్యం: వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధన దిశగా ముందడుగు వేద్దామని.. లక్ష్యాల సాధనలో అధికారులే రథసారథులని ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ అన్నారు. శనివారం లంకా దినకర్ అధ్యక్షతన కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టుల అమలు పురోగతి, మౌలిక సదుపాయాలకు సంబంధించిన అంశాలపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తదితరులు హాజరయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పమైన వికసిత్ భారత్ – 2047, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతకు రూపమైన స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధనకు తద్వారా వికసిత్ ఎన్‌టీఆర్ జిల్లా సాకారానికి అవసరమైన కార్యాచరణ, సవాళ్లను అధిగమించేందుకు అనుసరించాల్సిన ప్రణాళికపై సమావేశంలో చర్చ జరిగింది. ఉపాధిహామీపథకం మెటీరియల్ కాంపోనెంట్ వినియోగం, 2019–24 మధ్య అవకతవకలు, ప్రతి గ్రామంలో ప్రతి గృహానికి సురక్షిత తాగునీరు అందించే సంకల్పంతో అమలవుతున్న జల్ జీవన్ మిషన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం ఇచ్చిన నిధుల పనుల్లో మందగమనం, విజయవాడ బైపాస్ పనుల పురోగతి, అమృత్ పథకం నిధుల వినియోగంతో సాధించిన ఫలితాలు, అమృత్ 2.0 లక్ష్యాలు, గ్రామీణసడక్ యోజన, లఖ్‌పతి దీదీ, గరీబ్ కళ్యాణ్ అన్నయోజన, పీఎంసూర్యఘర్, కుసుమ్, పీఎం ఆవాస్ యోజన, టిడ్కో గృహాలు, పీఎం విశ్వకర్మ యోజన వంటి కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరుపై సమావేశంలో చర్చించారు. అనంతరం




లంకా దినకర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్
కల్యాణ్ నేతృత్వంలో పులిచింతల, ప్రకాశం బ్యారేజీ దీర్ఘకాలిక వనరుల ద్వారా జిల్లాలోని అన్ని మండలాలకు సురక్షిత తాగునీరు ఇచ్చే లక్ష్యానికి అవసరమైన ఓవర్ హెడ్ ట్యాంకులు, ఫిల్టర్లు, పైప్ లైన్లతో సవరించిన డీపీఆర్‌తో జల్ జీవన్ మిషన్ అమలు చేయడానికి నిర్ణయం తీసుకున్నట్లు– తెలిపారు. గత అయిదేళ్లలోని అస్తవ్యస్త విధానాలతో కాకుండా వనరుల సద్వినియోగమయ్యేలా స్పష్టమైన ప్రణాళిక తయారు చేయాలని అధికారులకు సూచన ఇవ్వడం జరిగిందన్నారు. విజయవాడ అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి సంబంధించి కేంద్రప్రభుత్వం 2016లో రూ. 460 కోట్లు– విడుదల చేసినా ఇప్పటివరకు పూర్తికాకపోవడానికి కారణం నాటి జగన్ ప్రభుత్వం, కార్పొరేషన్ మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేయకపోవడమేనని అన్నారు. కార్పొరేషన్ నిధులు డైవర్షన్ చేసినందున అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తికాలేదన్నారు. తొమ్మిదేళ్ల కిందట వేసిన అంచనాలతో ఇప్పుడు పని పూర్తికాదు కాబట్టి సవరించిన అంచనాలతో డీపీఆర్ తయారు చేసి, నిధుల సమీకరణపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి యుద్ధప్రాతిపదికన పనులు మొదలుపెట్టాలని అధికారులకు ఆదేశాలివ్వడం జరిగిందన్నారు. ఉపాధి కూలీ రూ. 300 వచ్చేలా అధికారులు కృషిచేయాలన్నారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు చెందిన 49,358 మంది మహిళలను లఖ్‌పతి దీదీలుగా తీర్చిదిద్దాలని లక్ష్యాన్ని నిర్దేశిరచుకుంటే అంతకుమించి 50,470 మందిని గుర్తించడం జరిగిందన్నారు. డ్రోన్లను పైలట్ ప్రాజెక్ట్ కింద స్వయం సహాయక గ్రూపులకు అందించి, శిక్షణ ఇవ్వడం ద్వారా చిన్న, సన్నకారుల రైతులకు లబ్ధి చేకూరుతుందని, కేంద్ర ప్రభుత్వం డ్రోన్లపై సబ్సిడీ ఇస్తోందన్నారు. భవానీ ద్వీపంలో వసతులకు రూ. 18 కోట్లు ఖర్చు చేసేలా ప్రణాళికలు రూపొందాయని.. ప్రకాశం బ్యారేజ్, పవిత్ర సంగమంలను పర్యాటకులను ఆకట్టుకునే విధంగా కార్యక్రమాల నిర్వహణపైనా చర్చ జరిగినట్లు– తెలిపారు. కొండపల్లి కోటను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడానికి, కొండపల్లి బొమ్మలకు అవసరమైన ముడి సరుకుపై ప్రత్యేక దృష్టిపెట్టాలని అధికారులకు సూచించడం జరిగిందన్నారు. గాంధీ హిల్, బాపు మ్యూజియం, అంబేద్కర్ స్మృతి వనం పర్యాటకులను ఆకట్టు–కునే విధంగా ప్రచారం చేయాలని సూచించడం జరిగిందన్నారు. ఎన్‌టీ–ఆర్ జిల్లాలో సేవల రంగంలో ఉపాధి అవకాశాలు పెంచి స్వర్ణాంధ్రలో భాగస్వామ్యం అయ్యే విధంగా అధికారులు కృషిచేయాలని సూచించినట్లు– తెలిపారు. జిల్లాలోని ప్రముఖ దేవాలయాలతో ఆధ్యాత్మిక సర్క్యూట్ ఏర్పాటు–పైనా సమావేశంలో చర్చించినట్లు– తెలిపారు. జల్‌జీవన్ మిషన్‌కు సంబంధించి 2019 – 24 మధ్య నాణ్యత లేకుండా పనులు చేయడం లేదా సకాలంలో పనులు పూర్తి చేయకపోవటం, పురోగతి లేని కాంట్రాక్టులు రద్దు చేసి, దీర్ఘకాలిక నీటి వనరుల ఆధారంగా పనులు పునః ప్రారంభం చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తే ప్రభుత్వం ఉపేక్షించదన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం అమలులో వేగం పెంచాలి. ఈపథకం కింద కనిష్టంగా రూ. 30 వేలు, గరిష్టంగా రూ. 78 వేలు రాయితీని కేంద్ర ప్రభుత్వం ఇస్తోంది. స్వయం సహాయక సంఘాల గ్రూపులతో అనుసంధానమై నిర్దేశిరచిన లక్ష్యాలు చేరుకోవాలని ఆదేశించడం జరిగింది.నాణ్యమైన, నిరంతరాయ వ్యవసాయ విద్యుత్ సరఫరా కోసం ప్రవేశపెట్టిన పీఎం కుసుమ్ పథకం పురోగతిపైనా ప్రత్యేక దృష్టిపెట్టడం జరిగింది. ఇప్పటికే 145 ఫీడర్లు ఉండగా, కొత్తగా 63 ఫిడర్స్ ఎంపిక చేసి మొత్తం 56 మెగావాట్ల ఎ÷–లాంట్ కోసం ప్రణాళికలు సిద్ధం చేశారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో 1,22,204 మంది రైతులు సంవత్సరానికి రూ. 6 వేలు కిసాన్ సమ్మాన్ నిధి సహాయం పొందుతున్నారు. గత ఆరేళ్లలో రూ. 440.23 కోట్ల లబ్ధి జిల్లాలోని రైతులకు చేకూరింది. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కోసం ప్రకృతి సేద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. రైతులకు ప్రకృతి సేద్యంపై అపోహలను తొలగించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. పీఎం విశ్వకర్మ యోజన ద్వారా కేంద్ర ప్రభుత్వం సహాయంతో 18 రకాల చేతి వృత్తుల వారికి నైపుణ్య శిక్షణ, రూ. 15 వేల విలువైన టూల్ కిట్, సబ్సిడీ, తక్కువ వడ్డీపైన బ్యాంకు రుణం కోసం జిల్లాలో 48,308 దరఖాస్తులు రాగా, 2,893 వేల మందికి శిక్షణ పూర్తయి 516 మందికి బ్యాంకుల నుండి రుణాలు ఆమోదం వచ్చి 407 మందికి రుణాలు మంజూరయ్యాయి. రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా మేలురకం పశువుల సంతాన ఉత్పత్తిని పెంచడం, ఆవులు, గేదెలను సబ్సిడీ పై రుణాలు అందించడం ద్వారా పాల ఉత్పత్తి పెంచి గ్రామాలలో నివసించే వారికి అదనపు ఆదాయం చేకూర్చడానికి కేంద్ర ప్రభుత్వం సహాయం చేస్తోందని లంకాదినకర్ వివరించారు.

# దేశం యావత్తూ ఎపి వైపు చూస్తోంది

### కష్టపడే చంద్రబాబే మాకు నిరంతర స్ఫూర్తి
### ఆయన బాటలోనే అభివృద్ధి వైపు అడుగులు
### వాననీటిని ఒడిసిపడితే రాయలసీమ..ఇక రతనాల సీమే
### పూడిచెర్ల గ్రామంలో ఫాంపాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన
### అభివృద్ధి కోసం ప్రజలు కూడా కలసి రావాలన్న పవన్ కళ్యాణ్

కర్నూలు,మార్చి22(సాక్ష్యం): దేశం మొత్తం ఇప్పుడు ఏపీ వైపు చూస్తోందని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. కష్ట సమయంలో కూటమిని గెలిపించారని.. 175 సీట్లలో 164 సీట్లు కూటమికి ఇచ్చారన్నారు. ఎన్డీయే కూటమిని 21 ఎంపీ స్థానాల్లో గెలిపించారని తెలిపారు. ఏపీ వ్యాప్తంగా పల్లె పండుగ విజయవంతం కావడానికి



అనుభవజ్ఞుడైన చంద్రబాబే కారణమన్నారు. రాష్ట్రం బాగుండాలని సీఎం చంద్రబాబు కోరుకుంటారని.. ముఖ్యమంత్రి స్ఫూర్తితోనే తాను పనిచేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలను పటిష్ఠం చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆయన నాయకత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. గెలుపులోనే మనుషులను లెక్కించం.. కష్ట సమయంలోనూ ఎలా ఉన్నారనే చూస్తాం. కష్ట సమయంలో బలంగా నిలబడినందునే విజయం సాధించాం. ఈ విజయం రాష్ట్ర ప్రజలు, యువత, మహిళలకు దక్కుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.55 లక్షల ఫారం పాండ్ నిర్మాణంలో భాగంగా ఓర్వకల్లు మండలం పూడిచెర్ల గ్రామంలో రైతు రాజన్న పొలంలో ఫాంపాండ్ నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భూమి పూజ చేశారు. అనంతరం పూడిచెర్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. జాతీయ ఉపాధి హామీ పథకానికి ప్రధానంగా కావాల్సింది కష్టపడి పనిచేయడమే అని తెలిపారు. రాయలసీమలో నీటి కష్టాలు అధికంగా ఉండేదన్నారు. భారీ వర్షాలు పడితే నీటి నిల్వ సౌకర్యం రాయలసీమలో లేదన్నారు. మే నెలలోపూ లక్షా 55 వేల నీటి కుంటలు పూర్తి కావాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. వర్షాల సమయంలో లక్షా 55 వేల నీటి కుంటలు నిండితే ఒక టీఎంసీ నీల్లు వస్తాయన్నారు. శ్రీకృష్ణదేవరాయలు చెప్పినట్లు– రాయలసీమ రతనాల సీమ అవ్వాలన్నారు. అభివృద్ధి కొందరికే పరిమితం కాదని.. అందరికీ కావాలన్నారు. ఒకే రోజు 13326 పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించామని చెప్పుకొచ్చారు. పని చేసే సత్తా ఉందని.. పని కోసం దిశానిర్దేశర చేసే ఏ స్వార్థం లేని వ్యక్తులు కావాలన్నారు. రాష్ట్రం బాగుండాలని సీఎం కోరుకున్న విధంగా.. ఆయనను ప్రేరణగా తీసుకుని తనకు ఇచ్చిన శాఖలను బలంగా చేయాలని ఒకే రోజు 13326 గ్రామసభలు నిర్వహించి.. అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనుల జాబితాను రూపొందించి ప్రపంచ రికార్డు సాధించామన్నారు. పంచాయతీరాజ్ పరిపాలనా వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చేందుకు మంత్రివర్గం పరిపాలనా సంస్కరణలను ఆమోదించిందన్నారు. గ్రామీణ ప్రజల జీవితాన్ని మెరుగుపరిచేందుకు జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలో 52.92 లక్షల కుటుంబాల్లో 97.44 లక్షల మందికి ఉపాధి కూలీలకు స్వగ్రామాల్లో ఉపాధి కల్పించామన్నారు. ఈ పథకం కింద రూ.9.5 కోట్లు– ఖర్చు చేసినట్లు చెప్పారు. ప్రజలకు ఉపాధి ఆర్థికత స్థిరత్వం కల్పించేందుకు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఒక అడుగు ముందే ఉంటుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో 4వేల పైచిలుకు రోడ్లు మాత్రమే నిర్మించారని, ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలల్లోనే దాదాపు 4వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం జరిగింది. రూ.1600 కోట్ల వ్యయంతో రోడ్లను నిర్మించినట్లు– చెప్పారు. 100 మందికిపైగా ఉన్న గిరిజన గ్రామాల్లో రహదారి సౌకర్యం కల్పించామన్నారు. గిరిజన గ్రామాల్లో విద్యుత్, తాగునీరుతో పాటు మౌలిక వసతులు కల్పించినట్లు– తెలిపారు. లక్షా 55 వేల పంట కుంటలు నిండితే మనకు ఇబ్బంది ఉండదని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. రాయలసీమ రతనాల సీమ కావాలి.. అభివృద్ధి కొందరికే కాకుండా అందరికి కావాలని తెలిపారు. అభివృద్ధిలో చంద్రబాబు నాయకత్వంలో ముందడుగు వేస్తున్నాం.. 16 వేల కోట్లతో 4 వేల కిలోమీటర్ల రోడ్లు నిర్మించాం.. ఇజ్రాయెల్ ప్రపంచానికే డ్రిప్ ఇరిగేషన్ టెక్నాలజీ ఇచ్చింది.. నీటి కుంటలు సద్వినియోగం చేసుకుంటే పెద్ద ప్రాజెక్టులు వచ్చే వరకు వినియోగించుకోవాలి.. నా ఫారంలో నీటికుంటలు తవ్వుకున్నాను.. పాలేకర్ వ్యవసాయ విధానం అనుసరించాలి.. సగటు రైతులా మాట్లాడుతున్నాను.. ఉపాధి దొరక్కపోతే, సినిమాల్లో ఛాన్స్ ఇవ్వకుంటే నేను నర్సరీలో పని చేయాలనుకున్నానని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇక, రైతు కష్టపడతాడు, సరైన వనరులు ఉపయోగించుకోకుంటే కష్టం వృథా అవుతుందని ఉప ముఖ్యమంత్రి పవన్ అన్నారు.

నేను హిందూ ధర్మం గురించి మాట్లాడినంత మాత్రాన ఇతర మతాలు ఇబ్బంది పడేలా మాట్లాడను.. అసమానతలను వెతుక్కోను, అందరూ సమానంగా ఉండాలని కోరుకుంటా.. సనాతన ధర్మాన్ని పాటిస్తాను, అన్ని మతాలను గౌరవిస్తా అని ఆయన చెప్పుకొచ్చారు. అలాగే, కర్నూలు ఎయిర్ పోర్ట్ కి ఉయ్యాలవాడ నరసింహ రెడ్డి పేరు పెడతామన్నారు. ఇక, బుడగ జంగాలకు కుల సర్టిఫికెట్ ఇవ్వడం లేదు.. అసెంబ్లీలో కూడా ప్రస్తావించాను.. త్వరలోనే వారికి న్యాయం చేస్తాను అని వెల్లడించారు. నందికొట్కూరు నియోజకవర్గం కొణిదెల గ్రామాన్ని దత్తత తీసుకుంటానని గతంలో చెప్పాను.. నా ట్రస్ట్ ద్వారా రూ.50 లక్షలు ఇస్తా.. ప్రభుత్వం నుంచి రావాల్సిన పథకాలు కొణిదెల గ్రామంలో అమలు చేస్తా.. ప్రతి జిల్లా, ప్రతి నియోజకవర్గంలో పర్యటిస్తా.. టెంట్ వేసి అక్కడే రెండు మూడు రోజులు ఉంటాను అని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. కర్నూలు జిల్లాలో రూ.75 కోట్లతో 117 కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణం చేశాం. జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా 98 శాతం రోడ్ల నిర్మాణం పూర్తయింది. నీటిని నిల్వ చేసుకోగలిగితే ఎలాంటి సమస్య ఉండదు. వర్షాలు రాగానే పంట కుంటలు నిండేలా ప్రణాళికలు చేస్తాం. గత ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలను పట్టించుకున్న పాపాన పోలేదు. వాటిని పూర్తిగా నిర్వీర్యం చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ కింద సొంత గ్రామాల్లోనే పనులు కల్పించాం. ఉపాధిహామీ కింద ఇప్పటి వరకు రూ.9,597 కోట్లు– ఖర్చు చేశాం. ప్రజలకు ఉపాధి, ఆర్థిక స్థిరత్వం కల్పించాలనేది కూటమి ప్రభుత్వం లక్ష్యం. వంద మందికిపైగా నివసిస్తున్న గిరిజన గ్రామాల్లో రహదారి సౌకర్యం కల్పించాం. విద్యుత్, తాగునీరు వంటి మౌలిక వసతులకు నిధులు కేటాయించాం అని పవన్ అన్నారు.

## జనాభా ప్రాతిపదికగా విభజిస్తే తీరని నష్టం

### దీనిని మనమంతా అడ్డుకుని తీరాల్సిందే
### డీలిమిటేషన్‌పై పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల

విజయవాడ,మార్చి22(సాక్ష్యం:
జనాభా ప్రాతిపదికన సీట్లను విభజిస్తే దక్షిణాదికి జరిగేది తీరని నష్టమే అని వైఎస్ షర్మిల అన్నారు. డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాలది రాజకీయం కాదని.. ప్రజల హక్కుల కోసం చేసే పోరాటమని అన్నారు. ఉత్తరాది ప్రాబల్యం మరింతగా పెరిగి.. దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యతతో పనిలేకుండా పోతుందని తెలిపారు. సొమ్ము సౌత్ ది.. సోకు నార్త్ ది అనే పరిస్థితి ఎదురుకాక తప్పదని




హెచ్చరించారు. డీలిమిటేషన్ పేరుతో లిమిటేషన్ ఫర్ సౌత్‌లా చేస్తామంటే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజనను అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రస్తుత విధానంతో ఒక్క ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోనే 143 సీట్లకు పెరిగితే.. దక్షిణాదిలోని తమిళనాడు, కర్ణాటక, ఏపీ, తెలంగాణ లాంటి ప్రధాన రాష్ట్రాల్లో పెరిగే సీట్లు–49,41,54 కలిపి 144 అని.. ఇది కాదా వివక్ష చూపడం అంటే అని ప్రశ్నించారు. యూపీ, బీహార్ రెండు రాష్ట్రాలు కలిపితే 222 సీట్లు పెరిగితే... సౌత్ మొత్తం తిప్పి కొట్టినా 192 సీట్లకే పరిమితమవుతుందన్నారు. ఇది కాదా దక్షిణ భారతానికి జరిగే అన్యాయమని మండిపడ్డారు. డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాల పోరాటానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని తెలిపారు. ఐక్యంగా పోరాటం చేస్తే తప్ప నియంత మోదీకి బుద్ధి రాదన్నారు. ఏపీలో మోదీ పక్షం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మౌనం వహించడం రాష్ట్ర ప్రజలను మోసం చేసినట్లే అని అన్నారు. ప్రజల హక్కులను కాలరాసినట్లే అని చెప్పుకొచ్చారు. డీలిమిటేషన్‌పై రాజకీయాలు పక్కన పెట్టి టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీలు ముందుకు రావాలని వైఎస్ షర్మిల పిలుపునిచ్చారు. కాగా.. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనపై చెన్నై దక్షిణాది రాష్ట్రాలు సమావేశమయ్యాయి.

## ఆర్థిక శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

### కేంద్ర పథకాలు, నిధులపై ఆరా

అమరావతి,మార్చి22(సాక్ష్యం): ఆర్థిక శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై సంబంధిత అధికారులతో సీఎం చర్చించారు. కేంద్ర పథకాలు, దిల్లీ నుంచి రావాల్సిన నిధులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని వివిధ శాఖల నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు వెంటనే వచ్చేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. సకాలంలో నిధులు విడుదలయ్యేలా చూడాలన్నారు. కేంద్ర పథకాలకు సంబంధించి 5 శాఖల నుంచి నిధులు రావాల్సి ఉందని ఈ సందర్భంగా అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా రాష్ట్రానికి నిధులు తెచ్చుకోవాలన్నారు. ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అనూహ్యంగా ఆర్సీబీలోకి వచ్చా

## విరాట్ కోహ్లీ కీలక వ్యాఖ్యలు



భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ గురించి అందరికీ తెలిసిందే. చాలా రికార్డులను తన ఖాతాలో వేసుకుని ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్నాడు. ఇక ఐపీఎల్లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తరపున ఈ ఏడాదితో కలిపి వరుసగా 18 సీజన్లు ఆడబోతున్నాడు. లీగ్ లో విరాట్ మినహా మరే క్రికెటర్ ఇంతకాలం ఒకే జట్టు తరపున ఆడిన దాఖలా లేదు. అయితే నిజానికి విరాట్ ను 2008 ఐపీఎల్ వేలంలో ఢిల్లీ డేర్ డెవిల్స్ (ఇప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్) కొనుగోలు చేయాల్సింది. అయితే వారి లెక్కలు తప్పడంతో విరాట్ లాంటి బ్యాటర్ ను మిస్ చేసుకున్నారు. అప్పుడున్న పరిస్థితుల్లో కోహ్లీ కంటే ఒక పేసరే మిన్న అని ఢిల్లీ ఆలోచించడంతో ఆర్సీబీ చెంతకు కోహ్లీ చేరాడు. అప్పుడు జరిగిన విషయాలను తాజాగా కోహ్లీ గుర్తు చేసుకున్నాడు. 2008 అండర్ -19 వన్డే ప్రపంచకప్ ముగిశాక, తనపై ఢిల్లీకి ఆసక్తి ఉందని తెలిసిందని, తనను వాళ్లు పిక్ చేస్తారని భావించినట్లు కోహ్లీ తెలిపాడు. అయితే అనూహ్యంగా తాను ఆర్సీబీకి వచ్చానని కోహ్లీ చెప్పుకొచ్చాడు. అండర్-19 ప్రపంచకప్ కప్ ముగిశాక ఇందులో పాల్గొన్న ఆటగాళ్ల కోసం ప్రత్యేకంగా వేలం నిర్వహించారు. అయితే ఢిల్లీ తొలుత తన వైపు ఆసక్తి చూపించినా, అప్పుడున్న పరిస్థితుల్లో పేసర్ ప్రదీప్ సాంగ్వాన్ వైపు ఫోకస్ పెట్టారని చెప్పుకొచ్చాడు. ఎందుకంటే అప్పటికే వాళ్ల బ్యాటింగ్ టీమ్ లో వీరేంద్ర సెహ్వాగ్, శిఖర్ ధావన్, గౌతం గంభీర్, దినేశ్ కార్తీక్, మనోజ్ తివారీ లాంటి దేశీ ప్లేయర్లతోపాటు తిలకరత్నే దిల్షాన్, ఏబీ డివిలియర్స్ వంటి ఇంటర్నేషనల్ స్టార్లు ఉన్నారని అందుకే వారికి పెద్దగా బ్యాటర్ అవసరం పడలేదని కోహ్లీ విశ్లేషించాడు. అందుకే ఆ టోర్నీలో సత్తా చాటిన సాంగ్వాన్ ను తీసుకుని, బౌలింగ్ ను పటిష్ట పరుచుకున్నాడని తెలిపాడు. ఐపీఎల్లో వరుసగా 18వ ఏడాది ఆర్సీబీ తరపున కోహ్లీ పాల్గొవడం విశేషం. అయితే తొలుత తను ఒకలా భావిస్తే, డెస్టినీ మరోలా చేసిందని కోహ్లీ తెలిపాడు. అయినా ఆటను ఆస్వాదించడం ఎప్పుడు కొనసాగించానని పేర్కొన్నాడు. ఢిల్లీకి చెందిన కోహ్లీని ఢిల్లీ జట్టు తీసుకుంటుందని అప్పట్లో భావించినా, వివిధ సమీకరణాలతో ఆర్సీబీలోకి వచ్చి చేరాడు. ఆ తర్వాత తన సత్తా చాటడంతో ఆర్సీబీ పెర్మినెంట్ మెంబర్ గా మారిపోయాడు. ఇక ఐపీఎల్ 2025 శనివారం నుంచి ప్రారంభమవుతోంది. స్టార్టింగ్ మ్యాచ్ లో డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ తో ఆర్సీబీ ఢీకొననుంది. మూడుసార్లు ఫైనల్స్ కు చేరినా, రన్నరప్ తోనే సంతృప్తి పడినా ఆర్సీబీ, ఈ సీజన్ లో కప్పు గెలవాలని తహతహలాడుతోంది. మరోవైపు గతేడాది టీ20లకు కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించడంతో ఈ ఏడాది ఐపీఎల్లో తను ఎలా ఆడతాడో అనే దానిపై అందరి ఫోకస్ నిలిచింది. అంతర్జాతీయంగా ఎన్నో టోర్నీలు సాధించినా, ఐపీఎల్ టైటిల్ మాత్రం విరాట్ కోహ్లీ జీవితంలో వెలితిగా నిలిచి పోయింది.

# కోహ్లీకి సవాల్ విసిరిన వరుణ్ చక్రవర్తి!


కోల్‌కతా నైట్ రైడర్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో ఐపీఎల్ 2025 సీజన్ గ్రాండ్ గా ప్రారంభం కానుంది. అయితే ఈ మ్యాచ్ లో అందరి దృష్టి ఆర్సీబీ స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ, కేకేఆర్ మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి పైనే ఎక్కువగా ఉంది. ఈ క్రమంలోనే కోహ్లీపై వరుణ్ చక్రవర్తి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు. ఆర్సీబీతో మ్యాచ్ కోసం తాను హోం వర్క్ పూర్తి చేసినట్లు తెలిపాడు. "విరాట్ కోహ్లీపై ఆడటం కచ్చితంగా ఎక్సైటింగ్ గానే ఉంటుంది. సవాల్ గా ఉంటుంది. అతడు నా బౌలింగ్ లో అద్భుతంగా ఆడాడు. అలానే నేను కూడా మంచి ప్రదర్శనే చేశాను. ఏ స్థాయి క్రికెట్ అయినా ప్రత్యర్థి జట్టును తక్కువ అంచనా వేయకూడదు. ఐపీఎల్ లోనూ ప్రతీ టీమ్ అంతే. ఒక దాని మించి ఇంకొకటి ఉంటుంది. ఆర్సీబీకి మంచి నాణ్యమైన జట్టు ఉంటుంది. అయినప్పటికీ ఆ జట్టును ఎదుర్కొనేందుకు చేయాల్సిన హోం వర్క్ పూర్తి చేశాం. నేను కూడా నా వ్యూహాలను రచించాను. హోం వర్క్ ను పూర్తి చేశాను. గత సీజన్‌లో ఎలా ఆడానో.. ఇప్పుడు కూడా అలానే ఆడుతాను. కాకపోతే కాస్త కొత్తగా ప్రయత్నిస్తాను. పరిస్థితికి తగ్గట్టుగా బౌలింగ్ చేస్తుంటాను. " అని చెప్పుకొచ్చాడు. కాగా, వరుణ్ బౌలింగ్‌లో 39 బంతులు ఎదుర్కొన్న కోహ్లీ 40 పరుగులు చేశాడు. అతడి బౌలింగ్‌లో విరాట్ ఒకసారి మాత్రమే ఔట్ అయ్యాడు. ఇకపోతే ఓపెనింగ్ మ్యాచ్ కేకేఆర్ వర్సెస్ ఆర్సీబీ.. కోల్‌కతా ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరగనుంది.

# బస్సు వెనుక పరిగెత్తిన రహానే

కోల్‌కతా నైట్ రైడర్స్, రజత్ పాటిదార్ కెప్టెన్సీలోని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్ తో నేటి నుంచి ఐపీఎల్ ప్రారంభం కానుంది. దీనికి ముందు కోల్‌కతా నైట్ రైడర్స్



(కెకెఆర్) కెప్టెన్ అజింక్య రహానె వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అజింక్య రహానే విషయంలో ఏదో జరుగుతోంది.. తను చేతిలో బ్యాట్ పట్టుకుని బస్ వెనుక పరిగెడుతూ కనిపించాడు. అజింక్య రహానె వీడియో చూసిన తర్వాత తప్పకుండా నవ్వు ఆపుకోలేరు. కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్ చేతిలో బ్యాట్ పట్టుకుని జట్టు బస్సు వెనుక పరిగెత్తాల్సి వచ్చింది. ఈడెన్ గార్డెన్స్‌లో ప్రాక్టీస్ తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్ ఆటగాళ్లు హోటల్‌కు తిరిగి రావాల్సిన సమయం ఆసన్నమైంది. జట్టు బస్సు దాని కెప్టెన్ అజింక్య రహానె లేకుండా బయలుదేరడం ప్రారంభించింది. దీని తరువాత అజింక్య రహానే చేతిలో బ్యాట్‌తో పరిగెడుతూ కనిపిస్తాడు. అయితే, అజింక్య రహానె వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసిన తర్వాత, అభిమానులు తమ నవ్వును ఆపుకోలేకపోతున్నారు. ఈ వీడియో చూసిన తర్వాత నెటిజన్ల కామెంట్లతో కామెంట్ బాక్స్ నిండిపోయింది. ఐపీఎల్ సీజన్ తొలి మ్యాచ్ ఈరోజు కోల్‌కతా నైట్ రైడర్స్ (కెకెఆర్), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సిబి) మధ్య జరుగుతుంది. రెండు జట్లు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా తలపడనున్నాయి. గత సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ గెలిచింది. అందువల్ల, ఈసారి అజింక్య రహానె కెప్టెన్సీలో కోల్‌కతా నైట్ రైడర్స్‌గా ఆడుతుంది. గత సీజన్‌లో శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్సీలో కోల్‌కతా నైట్ రైడర్స్ ఛాంపియన్‌గా నిలిచింది. అయితే, ఈసారి కోల్‌కతా నైట్ రైడర్స్‌ను ఛాంపియన్‌గా మార్చే బాధ్యత అజింక్య రహానెపై ఉంటుంది.



# బుమ్రాపై బెన్ డకెట్ వివాదాస్పద వ్యాఖ్యలు

## నెటిజన్ల నుంచి గట్టినగా తగిలిన సెగ

## ట్విట్టర్ అకౌంట్ డీ యాక్టివేట్ చేసిన బెన్ డకెట్

భారత్ లెజెండరీ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాపై నోరుపారేసుకున్న ఇంగ్లాండ్ క్రికెటర్ బెన్ డకెట్‌కి నెటిజన్ల నుంచి సెగ తగిలింది. సోషల్ మీడియాలో అతడిపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడం వల్ల దెబ్బకు తన ఎక్స్ (గతంలో ట్విట్టర్) అకౌంట్ డీ యాక్టివేట్ చేసేశాడు. 2025 ఐపీఎల్ ముగిసిన వెంటనే టెస్టు సిరీస్ ఆడేందుకు ఇంగ్లాండ్‌కి భారత్ వెళ్లనుంది. ఈ టెస్టు సిరీస్‌కి సంబంధించి బుమ్రా గురించి డకెట్ చేసిన వ్యాఖ్యల వల్ల వివాదం మొదలైంది. డకెట్ 'మెయిల్ స్పోర్ట్'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో బుమ్రా బౌలింగ్‌ని ఎదుర్కోవడం గురించి చాలా కాన్ఫిడెంట్‌గా మాట్లాడాడు. 'నేను ఇంతకు ముందు ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో అతడిని ఎదుర్కొన్నాను. బుమ్రా నాకు ఎలా బౌలింగ్ చేయబోతున్నాడో నాకు తెలుసు. ఇంకో మంచి విషయం ఏంటంటే అతడికి ఎలాంటి స్కిల్స్ ఉన్నాయో కూడా నాకు తెలుసు. నన్ను ఆశ్చర్యపరిచేలా ఏమీ చేయలేడు' అని అన్నాడు. అలానే మ్యాచ్ ప్రారంభంలో బుమ్రా కంటే మరో పేసర్ మహ్మద్ షమీని ఎదుర్కోవడం కష్టంగా ఉంటుందని డకెట్ అంగీకరించాడు. ఆ ఓపెనింగ్



స్పెల్‌ను దాటగలిగితే, భారీ పరుగులు సాధిస్తానని అన్నాడు. డకెట్ భారత జట్టు గురించి కూడా మాట్లాడాడు. 'భారతదేశం స్వదేశంలో కంటే విదేశాల్లో చాలా భిన్నంగా ఉంటుంది. ఇది మనం ఓడించాల్సిన జట్టు. మనం ఓడించగల జట్టు అని నేను భావిస్తున్నాను. ఇది మంచి సిరీస్ అవుతుంది' అని చెప్పాడు. డకెట్ మాటలు చాలా మంది క్రికెట్ అభిమానులకు నచ్చలేదు. డకెట్‌కు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. నెగెటివ్ కామెంట్‌లు వెల్లువెత్తాయి. డకెట్ తనను తాను సమర్థించుకోవడానికి ప్రయత్నించాడు. 'నేను బుమ్రా బౌలింగ్‌లో పరుగులు చేస్తానని ఎప్పుడూ చెప్పలేదు. ఊహాగానాలకు ముందు ఆర్టికల్ చదవండి' క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశాడు. కానీ సోషల్ మీడియాలో కామెంట్లు ఆగలేదు. చివరికి అతడు తన అకౌంట్‌ని డీయాక్టివేట్ చేశాడు. బుమ్రా ఫిట్‌నెస్‌పై ఇంకా స్పష్టత రాలేదు. బోర్డర్- గావస్కర్ ట్రోఫీ చివరి టెస్ట్ మ్యాచ్‌లో బుమ్రా వెన్నుకి గాయమైంది. దీంతో ఇటీవల ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యాడు. అలానే 2025 %ఐపీఎల్% ప్రారంభంలో కొన్ని మ్యాచ్‌లకు అందుబాటులో ఉండకపోవచ్చని సమాచారం. బీసీసీఐ వైద్య బృందం గ్రీన్ సిగ్నల్ ఇస్తేనే బుమ్రా ముంబయి ఇండియన్స్ జట్టులో చేరగలడు.

# అట్టహాసంగా ఐపీఎల్ వేడుకలు

## ఘనంగా ప్రారంభమైన ఐపీఎల్ 2025 సీజన్

## వేడుకలను ప్రారంభించిన షారుఖ్ ఖాన్.. పాటలతో అలరించిన శ్రేయా ఘోషల్

అదిరిపోయే ఆరంభ వేడుకల మధ్య ఐపీఎల్ 2025 సీజన్ ఘనంగా ప్రారంభమైంది. ఈ ఆరంభ వేడుకలను బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ ప్రారంభించగా.. ప్రఖ్యాత సింగర్ శ్రేయా ఘోషల్ తన మధురమైన పాటలతో అలరించారు. ఆమి ఝే తోమర్ పాటతో మొదలు పెట్టిన శ్రేయా.. మా తుఝే సలాం సాంగ్‌తో తన ప్రదర్శనను ముగించారు. తన ప్రత్యేకమైన పాటను 10 ఫ్రాంచైజీలకు అంకితమిచ్చారు. అయితే ఆడియో క్వాలిటీ సరిగ్గా లేదని స్టేడియంలోని చాలా మంది అభిమానులు ఫిర్యాదు చేశారు. అనంతరం దిశా పటానీ తన డ్యాన్స్‌తో ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. పలు హిందీ సాంగ్స్‌కు దిశా పటానీ చిందేసింది. ఆ తర్వాత ప్రముఖ ర్యాపర్ కరణ్ ఆజ్లా తన గాత్రంతో అభిమానులను అలరించాడు. అనంతరం షారూఖ్ ఖాన్ ఈ వేడుకలకు హోస్ట్‌గా వ్యవహరించాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీని స్టేజీపైకి ఆహ్వానించాడు. 18 సీజన్లుగా ఆడుతూ అద్భుత ప్రదర్శన కనబర్చిన ఆటగాడిగా అతనిపై ప్రశంసల జల్లు కురిపించాడు. కోహ్లీతో సరదాగా మాట్లాడిన షారూఖ్ ఖాన్.. అనంతరం కేకేఆర్ సెన్సేషన్ రింకూ సింగ్‌ను కూడా స్టేజీపైకి ఆహ్వానించాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి గోల్డెన్



జనరేషన్ ఆటగాళ్లకు కుర్రాళ్లు పోటీ ఇస్తారా? అని రింకూ సింగ్‌ను ప్రశ్నించగా.. తాను కూడా ఆ జనరేషన్ ఆటగాడినేనని, వాళ్లు ఓల్డ్ జనరేషన్ కాదని బదులిచ్చాడు. అనంతరం రింకూ సింగ్‌తో కలిసి షారూఖ్ ఖాన్ డ్యాన్స్ చేయగా.. విరాట్ కోహ్లీ పడి పడి నవ్వుకున్నాడు. ఆ తర్వాత కోహ్లీ కూడా షారూఖ్‌తో కలిసి డ్యాన్స్ చేశాడు.అనంతరం బీసీసీఐ పెద్దలతో పాటు ఆరంభ వేడుకల్లో పాల్గొన్న సెలెబ్రిటీలను స్టేజీపైకి షారుఖ్ ఖాన్ ఆహ్వానించగా.. కేకేఆర్, ఆర్‌సీబీ కెప్టెన్లు అజింక్యా రహానే, రజత్ పటీదార్‌లు ట్రోఫీని స్టేజిపైకి తీసుకొచ్చారు. బీసీసీఐ పెద్దలంతా కలిసి భారీ కేకును కట్ చేసి ఐపీఎల్ 2025 సీజన్‌ను ప్రారంభించారు. జాతీయ గీతంతో ఆరంభ వేడుకలను ముగించారు.



# ఐపీఎల్‌కి ముందు ఇర్ఫాన్ పఠాన్‌కి షాక్!

ఐపీఎల్ 2025 కామెంటరీ ప్యానెల్ నుండి మాజీ భారత ఆటగాడు ఇర్ఫాన్ పఠాన్ ను తొలగించారు. కొంతమంది ఆటగాళ్ళు అతనిపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేశారని బీసీసీఐకి ఫిర్యాదు చేశారు. ఇర్ఫాన్ పఠాన్ తన కామెంటరీలో కొంతమంది ఆటగాళ్లను లక్ష్యంగా చేసుకున్నాడని ఆరోపణలు ఉన్నాయి. ఇది గతంలో సంజయ్ మంజ్రేకర్ కు కూడా జరిగింది. ఈ వివాదం తరువాత, ఇర్ఫాన్ పఠాన్ కు ఐపీఎల్ 2025 లో కామెంటరీ అవకాశం దక్కలేదు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ కామెంటరీ ప్యానెల్ నుంచి టీమిండియా మాజీ ఆల్ రౌండర్ ఇర్ఫాన్ పఠాన్‌ను తొలగించారు. గతంలో అనేక సీజన్లకు కామెంటేటర్‌గా వ్యవహరించిన ఇర్ఫాన్‌ను ప్యానెల్ నుంచి తొలగించడానికి ప్రధాన కారణం అతనిపై వచ్చిన తీవ్రమైన ఆరోపణలే. ఇర్ఫాన్ పఠాన్ కామెంట్రీ చేస్తున్నప్పుడు కొంతమంది ఆటగాళ్లను టార్గెట్‌గా చేసుకుంటున్నాడనే విమర్శలు వచ్చాయి. ఆయన విమర్శనాత్మక వ్యాఖ్యలు వ్యక్తిగతంగా ఉన్నాయనే కొంతమంది బహిరంగంగానే విమర్శించారు. అందువల్ల, అతన్ని ఐపీఎల్ 2025 కామెంటరీ ప్యానెల్ నుండి తొలగించినట్లు సమాచారం. ముఖ్యంగా ఇర్ఫాన్ పఠాన్ కొంతమంది భారత ఆటగాళ్లను వ్యక్తిగతంగా టార్గెట్ చేసినట్లు నిర్ధారణ కావడంతోనే అతన్ని ప్యానెల్ నుండి తొలగించినట్లు తెలుస్తోంది. కొంతమంది ఆటగాళ్ళు పఠాన్ కామెంట్రీపై బీసీసీఐకి ఫిర్యాదు చేశారు. ఈ ఆటగాళ్ళు ఇర్ఫాన్ తమ గురించి వ్యక్తిగతంగా వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. ఈ కారణంగానే ఈ ఏడాది ఐపీఎల్ కామెంటరీ ప్యానెల్ కు అతన్ని పరిగణించవద్దని బీసీసీఐ సూచించినట్లు సమాచారం. గతంలో సంజయ్ మంజ్రేకర్ పై ఇలాంటి ఆరోపణలు వచ్చాయి. అందువల్ల, అతన్ని కూడా కొన్ని సంవత్సరాలు ఐపీఎల్ కామెంట్రీ ప్యానెల్ నుంచి తప్పించారు. ఇప్పుడు ఈ జాబితాలో ఇర్ఫాన్ పఠాన్ కూడా చేరాడు.



# మహీరా ప్రేమలో మహ్మద్ సిరాజ్..

## ఎటువంటి రిలేషన్ లేదన్న సిరాజ్

క్రికెట్ అభిమానులకు మహ్మద్ సిరాజ్ గురించి చెప్పాల్సిన అవసరం లేదు. ఈ యంగ్ క్రికెటర్ తెలుగు ప్రజల్లోనూ పాపులర్. హైదరాబాదీ యువకుడు కావడంతో ఈ టీం ఇండియా క్రికెటర్ మీద మనోళ్లు ఇంకాస్త ఎక్కువ అభిమానం చూపిస్తారు. ఇతను ఓ హిందీ అమ్మాయితో డేటింగ్ చేస్తున్నాడని పుకార్లు వచ్చాయి. సదరు రూమర్లను సిరాజ్ ఖండించారు. అసలు ఎవరు ఆ మహీరా శర్మ? ఆమె బ్యాగ్రౌండ్ ఏంటి? మహీరా శర్మ తో తనకు ఎటువంటి రిలేషన్ లేదని మహ్మద్ సిరాజ్ స్పష్టం చేశారు. అసలు వీళ్లిద్దరి మధ్య ప్రేమ ఉందనే పుకారు ఎప్పుడు మొదలైందో తెలుసా? రెండు సంవత్సరాల క్రితం! ఇన్‌స్టాగ్రామ్‌లో మహీరా శర్మ పోస్ట్ చేసిన ఒక ఫోటోను 2023లో మహ్మద్ సిరాజ్ లైక్ చేశారు. అప్పట్నుంచి ఇద్దరి మధ్య ప్రేమ ఉందని, డేటింగ్‌లో ఉన్నారనే ప్రచారం మొదలైంది. ఒకానొక సమయంలో మహీరా తల్లి ఆ వార్తలను ఖండించారు కూడా! అయినా ఆ ప్రచారం ఆగలేదు. అయితే ఇప్పుడు మహ్మద్ సిరాజ్ ఆ వార్తలను ఖండించారు. ముంబైలో మార్చి 20న ఒక అవార్డు వేడుకకు మహీరా శర్మ హాజరు కాగా... ఐపీఎల్ గురించి ఫోటోగ్రాఫర్లు టీజ్ చేశారు. మీకు ఇష్టమైన టీమ్ ఏది? అంటూ కాసేపు ఆట పట్టించారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మహ్మద్ సిరాజ్ దృష్టి వరకు వచ్చింది. దాంతో పాపారాజీ ఫోటోగ్రాఫర్లకు తనకు సంబంధించిన క్వశ్చన్స్ అడగవద్దని రిక్వెస్ట్ చేశారు. తమ మధ్య రిలేషన్షిప్ ఉందనేది పూర్తిగా నిరాధారమైన వార్త అని, అందులో వాస్తవం లేదని స్పష్టం చేశారు. మహ్మద్ సిరాజ్ గాళ్ ఫ్రెండ్ అంటూ ప్రచారంలో ఉన్న మహీరా శర్మ ఎవరో తెలుసా? ఆమెది జమ్మూ అండ్ కశ్మీర్. నవంబర్ 25, 1997లో జన్మించింది. ఉన్నత చదువుల కోసం ముంబై షిఫ్ట్ అయ్యింది. బిగ్ బాస్ సీజన్ 13లో పార్టిసిపేట్ చేయడం ద్వారా మహీరా శర్మ పాపులర్ అయ్యింది. ఆ షో తర్వాత ఆమె సపరేట్ ఫ్యాన్ బేస్ ఏర్పడింది. అంతకు ముందు ఆవిడ కొన్ని టీవీ సీరియల్స్ చేసింది. హిందీ, పంజాబీ మ్యూజిక్ ఆల్బమ్స్ / సాంగ్స్ కూడా చేసింది. 'బిగ్ బాస్ 13' కంటే ముందు 'యారోం కా తషాన్', 'ఎం టీవీ డేట్ టు రిమెంబర్', 'తారక్ మెహతా కా ఓల్తా ఛష్మా'లో నటించింది. ఓ హిందీ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఎవరెవరితోనో ప్రేమలో ఉన్నట్టు ఫ్యాన్స్ లింక్ చేస్తారని మహీరా శర్మ కామెంట్ చేసింది.



# ఎంపురాన్' అన్ని రకాల అంశాలతో అందరినీ అలరించేలా ఉంటుంది

## ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్‌లో సూపర్‌స్టార్, కంప్లీట్ యాక్టర్ మోహన్‌లాల్



సూపర్‌స్టార్, కంప్లీట్ యాక్టర్ మోహన్‌లాల్ మాట్లాడుతూ .. 'మా సినిమాను తెలుగులో రిలీజ్ చేస్తున్న దిల్ రాజు గారికి థాంక్స్. 47 ఏళ్లుగా ఈ సినీ ఇండస్ట్రీలో నా ప్రయాణంలో తెలుగు చిత్ర సీమతో ఎంతో అనుబంధం ఉంది. అక్కినేని నాగేశ్వరరావు గారితో నటించే అదృష్టం నాకు కలిగింది. తెలుగు ప్రేక్షకులు చూపించే ప్రేమ ఇంకెక్కడా దొరకదు.

ఇండియాలోనే టాలీవుడ్ ది బెస్ట్ ఇండస్ట్రీగా ఉంది. కేరళలో మేం అన్ని భాషల చిత్రాలను చూస్తాం. ఇప్పుడు మా సినిమాల్ని కూడా అన్ని భాషల వాళ్లు చూస్తున్నారు. ఇప్పుడు మేం పాన్ ఇండియా వైడ్‌గా చిత్రాలను చేస్తున్నాం. సినీ లవర్స్ అందరి కోసం మేం మూవీస్ తీస్తున్నాం. పృథ్వీరాజ్ ఈ చిత్రంతో తెరపై అద్భుతం చేశారు. మేం ముందుగా లూసిఫర్‌ను మూడు పార్టులుగా తీయాలని అనుకున్నాం. ఎంపురాన్ బ్లాక్ బస్టర్ అయితే.. మూడో పార్ట్‌తో మళ్లీ వస్తాం. రెండేళ్లుగా ఈ మూవీ కోసం చాలా కష్టపడ్డాం. సుజిత్ కెమెరా వర్క్ అద్భుతంగా ఉంటుంది. పాలిటిక్స్, యాక్షన్, ఎమోషన్స్, ఎంటర్టైన్మెంట్ ఇలా అన్ని రకాల అంశాలు ఈ చిత్రంలో ఉంటాయి. అందరినీ అలరించేలా మా సినిమా ఉంటుంది. మార్చి 27న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు.

పృథ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ .. 'మా కోసం వచ్చిన దిల్ రాజు గారికి థాంక్స్. తెలుగులో మా సినిమాను రిలీజ్ చేస్తున్న ఆయనకు చాలా థాంక్స్. ఇలాంటి సినిమాను మేం ఎప్పుడూ ట్రై చేయలేదు. ఒరిజినల్ వర్షన్‌లానే తెలుగు వర్షన్ ఉంటుంది. తెలుగు డబ్బింగ్ కోసం చాలా కష్టపడ్డాం. చాలా అథాంటిక్‌గా ఉండాలని ప్రయత్నించాం. తెలుగు ప్రేక్షకులు తెలుగు వర్షన్‌లో చూస్తే.. ఒరిజినల్ సినిమానే అనుకుంటారు. ఎక్కడా డబ్బింగ్ సినిమా అన్నట్టుగా కనిపించదు. లూసిఫర్ సినిమాను అన్ని భాషల్లో రిలీజ్ చేయలేదు. కానీ అన్ని భాషల్లోకి ఆ చిత్రం రీచ్ అయింది. అందుకే ఇప్పుడు ఈ రెండో పార్ట్‌ను ప్రపంచ వ్యాప్తంగా అన్ని భాషల్లో రిలీజ్ చేస్తున్నాం. బుకింగ్స్ ఓపెన్ చేసిన వెంటనే అన్నీ హౌస్ ఫుల్స్ అవుతున్నాయి. . ఈ రేంజ్ ట్రెండ్ చూసి మేమంతా సర్ ప్రైజ్ అవుతున్నాం. నా దృష్టిలో మంచి సినిమా చెడ్డ సినిమా అనేది మాత్రమే ఉంటుంది. చిన్న సినిమా పెద్ద సినిమా అనేది ఉండదు. నేను మంచి సినిమాను తీశానని నమ్ముతున్నాను. కాకపోతే ఆ సినిమాను హై బడ్జెట్‌లో తీశాను. ఈ మూవీని చూసిన తరువాత ఏ ఒక్కరూ కూడా ఎంత బడ్జెట్ అయి ఉంటుందో అస్సలు అంచనా వేయలేరు. అలా ఎంత అంచనా వేసినా సరే దానికంటే ఎక్కువగానే ఉంటుంది. మోహన్‌లాల్ గారు ఇచ్చిన సపోర్ట్, ఆయనకు ఉన్న కాన్ఫిడెన్స్ వల్లే ఈ మూవీని ఇంత గ్రాండియర్‌గా, ఇంత హై బడ్జెట్‌లో తీయగలిగాం. ఈ క్రెడిట్ అంతా ఆయనదే.ఈ మూవీ కోసం మోహన్‌లాల్ గారు, నేను ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పని చేశాం. మార్చి 27న మా చిత్రం రాబోతోంది. అందరూ చూసి ఎంజాయ్ చేయండి. మూడో పార్ట్ చేసేలా సపోర్ట్ చేయండి' అని అన్నారు.

దిల్ రాజు మాట్లాడుతూ .. 'లూసిఫర్ ఎంత పెద్ద హిట్ అయిందో అందరికీ తెలిసిందే. మాలీవుడ్‌లో అత్యధిక బడ్జెట్‌తో తీసిన ఈ సీక్వెల్ ఏ రేంజ్‌లో ఉందో టీజర్, ట్రైలర్ చూస్తేనే అర్థం అవుతోంది. ట్రైలర్ అలా చూస్తూనే ఉండిపోయా. ఎంతో గ్రాండియర్‌గా అనిపించింది. స్క్రీన్ మీద మోహన్ లాల్ కనిపిస్తే వావ్ అనిపిస్తుంది. పృథ్వీరాజ్ సుకుమార్ గారు పాన్ ఇండియా డైరెక్టర్ కాబోతోన్నారు. అన్ని భాషల్లో ఈ చిత్రం పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. మాస్టర్ కార్తికేయ మాట్లాడుతూ .. 'ఎంపురాన్ నాకు ఎంతో ప్రత్యేకమైన చిత్రం. నన్ను నమ్మి నాకు ఈ చిత్రంలో ఇంత మంచి పాత్రను ఇచ్చిన పృథ్వీరాజ్ గారికి థాంక్స్. ఇంత పెద్ద చిత్రంలో నటించినందుకు ఎంతో గర్వంగా ఉంది. సలార్ తరువాత ఇంత పెద్ద ఆఫర్ వస్తుందని ఊహించలేదు. నీల్ సర్, పృథ్వీరాజ్ సర్ వంటి దర్శకులతో పని చేయడం ఆనందంగా ఉంది. మోహన్‌లాల్ సర్‌తో నటించడం ఆనందంగా ఉంది. మార్చి 27న ఎంపురాన్ రిలీజ్ అవుతోంది. అందరూ చూడండి' అని అన్నారు. కెమెరామెన్ సుజిత్ వాసుదేవ్ మాట్లాడుతూ .. 'ఎంపురాన్ సినిమాకు పని చేయడం గర్వంగా ఉంది. మోహన్‌లాల్ సర్, పృథ్వీరాజ్ గారితో పని చేయడం ఆనందంగా ఉంది. ఇది చాలా గొప్ప చిత్రం అవుతుంది. మార్చి 27న ఈ సినిమా రిలీజ్ అవుతోంది. అందరూ చూసి ఎంజాయ్ చేయండి' అని అన్నారు.

**మలయాళ సూపర్‌స్టార్, కంప్లీట్ యాక్టర్ మోహన్‌లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్ కాంబోలో తెరకెక్కిన భారీ చిత్రం 'L2E: ఎంపురాన్'. చిత్రాన్ని ఆశీర్వాద్ సినిమాస్, శ్రీ గోకులం మూవీస్ బ్యానర్లపై ఆంటోనీ పెరుంబవూర్, గోకులం గోపాలన్ నిర్మించారు. మురళీ గోపి కథను అందించారు. ఈ మూవీ ప్రపంచ వ్యాప్తంగా మార్చి 27న మలయాళంతో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ అవుతుంది. ఈ క్రమంలో శనివారం నాడు చిత్రయూనిట్ ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించింది.**

# ఘనంగా ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) "8వ తెలుగు సంబరాలు" కర్టెన్ రైజర్ ఈవెంట్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) 8వ తెలుగు సంబరాలు ఈవెంట్ కు సిద్ధమవుతోంది. జూలై 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు ఈ ఉత్సవాలు అమెరికాలోని టంపాలో జరగనున్నాయి. తాజాగా హైదరాబాద్ లో నాట్స్ 8వ తెలుగు సంబరాలు కార్యక్రమ కర్టెన్ రైజర్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు సంబరాలు కాన్ఫరెన్స్ కన్వీనర్ అండ్ పూర్వపు చైర్మన్ శ్రీనివాస్ గుత్తికొండ, నాట్స్ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేనిలు అమెరికా నుండి విచ్చేసి మీడియా సమావేశం నిర్వహించారు. నటి జయసుధ, ఆమని, దర్శకులు హరీశ్ శంకర్, మెహర్ రమేష్, సంగీత దర్శకుడు తమన్, గీత రచయితలు రామజోగయ్య శాస్త్రి, చంద్రబోస్, కళ్యాణ్ చక్రవర్తి, తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాట్స్ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని మాట్లాడుతూ – నాట్స్ అంటే సేవ, భాష ..ఈ రెండు పదాలు గుర్తుకువస్తాయి. అమెరికాలోని తెలుగు వారికి అండగా నిలబడేందుకు 2009లో ఈ ఆర్గనైజేషన్ ను స్థాపించాం. మనకు ఇక్కడ ఏదైనా ఆపద వస్తే స్నేహితులు, బంధువులు ఉంటారు. కానీ అమెరికాలో ఉన్న తెలుగువారికి ఎవరూ ఉండరు. వారికి ధైర్యాన్ని ఇస్తూ అండగా నిలబడుతోంది నాట్స్. తెలుగువారు ఎక్కడున్నా వారికి నాట్స్ అండగా ఉంటోంది. నాట్స్ అంటే ఒక ధైర్యం, ఒక నమ్మకం. మన భాష రేపటి తరాలకు అందాలి, వారు మన భాషను తెలుసుకోవాలి. అలాగే ఆపద వస్తే ఆదుకునేందుకు చేయూత



ఇవ్వాలి..ఇలాంటి లక్ష్యాలతో నాట్స్ ను కొనసాగిస్తున్నాం. మా సంస్థ 8వ తెలుగు సంబరాలు కార్యక్రమం జరుపుకోవడం సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగు కవులు, కళాకారులు, నటీనటులు, ఇతర రంగాల ప్రముఖు హాజరుకాబోతున్నారు. మా సభ్యులు కమిటీలుగా 300మంది ఈ ఈవెంట్ కోసం పనిచేస్తున్నారు. 10 వేల మంది తెలుగు సంబరాలు కార్యక్రమంలో పాల్గొంటారని అంచనా వేస్తున్నాం. రాబోయో 15 ఏళ్ల వరకు మా నాట్స్ సంస్థ ఎలాంటి అభివృద్ధి దిశలో మరింత సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్లాలో ప్లాన్ చేస్తున్నాం. అన్నారు.

కాన్ఫరెన్స్ కన్వీనర్ శ్రీనివాస్ గుత్తికొండ మాట్లాడుతూ – ఈ రోజు మన కార్యక్రమానికి వచ్చిన అతిథులు అందరికీ నమస్కారం. తెలుగు భాష చాలా గొప్పది, అలాంటి భాషను కాపాడుకుంటూ మన సంస్కృతీ సంప్రదాయాలను ముందు తరాలకు అందిస్తూ వెళ్లాలనే ప్రయత్నం నాట్స్ ద్వారా చేస్తున్నాం. మేము చేసే సేవా కార్యక్రమాలకు అందరి ప్రశంసలు దక్కుతున్నాయి. ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు ముందు ముందు ఇంకా కొనసాగుతూనే ఉంటాయి. మన నాట్స్ సంస్థ 8వ తెలుగు సంబరాలు కార్యక్రమం నభూతో న భవిష్యతి అనేలా చేయబోతున్నాం. ఈ కార్యక్రమంలో మీరంతా పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆహ్వానిస్తున్నాం. మనం దసరా దీపావళి ఎలా జరుపుకుంటామో, ఈ తెలుగు సంబరాలు కార్యక్రమాన్ని కూడా పండగలా సెలబ్రేట్ చేసుకుందాం అన్నారు.నటి జయసుధ మాట్లాడుతూ – నాట్స్ అంటే సంబరాలు మాత్రమే కాదు సర్వీస్ ఓరియెంటెడ్ ఆర్గనైజేషన్. నాట్స్ గత తెలుగు సంబరాలకు కూడా నన్ను ఆహ్వానించారు. అయితే మా మదర్ చనిపోవడం వల్ల వెళ్లలేకపోయాను. ఈ సారి తప్పకుండా వెళ్తాను. ఇటీవల నేను ఇంగ్లీష్ మూవీలో నటించాను. ఆ సినిమా షూటింగ్ ఇప్పుడు నాట్స్ తెలుగు సంబరాలు జరిగే ప్లేస్ కు దగ్గరలోనే జరిగింది. నాట్స్ ఈవెంట్ సక్సెస్ కావాలని కోరుకుంటున్నా. అన్నారు.మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మాట్లాడుతూ – నాట్స్ గత తెలుగు సంబరాలు ఈవెంట్ లో నేను పాల్గొన్నాను. ఇప్పుడు సెకండ్ టైమ్ వారికి కన్సర్ట్ చేయబోతున్నా. నాతో పాటు దేవిశ్రీ ప్రసాద్ కూడా కన్సర్ట్ లో పాల్గొంటాడు. సంగీత విభావరితో పాటు జూలై 1,2,3 తేదీల్లో క్రికెట్ టోర్నమెంట్ ఆడబోతున్నాం. నాట్స్ 11 టీమ్ మేము మరో టీమ్ పోటీ పడుతున్నాం. అఖిల్, సుధీర్ బాబు..ఇలా మా టీమ్ అంతా మ్యాచ్ కు రెడీ అవుతున్నాం. నేను నాట్స్ తో అసోసియేట్ అవడానికి కారణం ప్రశాంత్ గారు, శ్రీనివాస్ గారు. వాళ్లు మమ్మల్ని ఎంతో గౌరవిస్తారు. ఈసారి ఈవెంట్ మరింత బాగా జరగాలి. అన్నారు.దర్శకుడు హరీశ్ శంకర్ మాట్లాడుతూ – ప్రశాంత్ గారు, శ్రీనివాస్ గారు నాకు మంచి స్నేహితులు. వారు ఫోన్ చేయగానే నాట్స్ ఈవెంట్ కు వస్తున్నా అని చెప్పా. తెలుగు భాషకు, మన సంస్కృతీ సంప్రదాయాలకు వీరి చేస్తున్న సేవ అద్భుతం. తెలుగు వారు ఎక్కడున్నా వారికి సపోర్ట్ గా నిలబడుతున్నారు. ఇలాంటి ఆర్గనైజేషన్ ఎంతో ముందుకు వెళ్లాలి.

మరింతగా తెలుగు వారికి అండగా ఉండాలి. అన్నారు.డైరెక్టర్ మెహర్ రమేష్ మాట్లాడుతూ – నాట్స్ సంస్థ లోగోలోనే భాష, సేవ ఉన్నాయి. ఇదొక గొప్ప ఆర్గనైజేషన్. ఈ సంస్థ కోవిడ్ లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసింది. వారి ఈవెంట్ కు రావడం సంతోషంగా ఉంది. అన్నారు. లిరిసిస్ట్ చంద్రబోస్ మాట్లాడుతూ – తెలుగు భాషను కాపాడటమే కాదు ముందు తరాలకు అందేలా చూస్తున్నా నాట్స్ వారికి ధన్యవాదాలు. నాట్స్ తెలుగు సంబరాలు కార్యక్రమంలో నేను పాల్గొంటున్నాను. రామజోగయ్య గారితో కలిసి ఒక ప్రోగ్రాం చేస్తున్నాం. అన్నారు.లిరిసిస్ట్ రామజోగయ్య శాస్త్రి మాట్లాడుతూ – తెలుగు వారి కోసం, తెలుగు భాష కోసం నాట్స్ గొప్ప కార్యక్రమాలు చేస్తోంది. వారికి నా ప్రశంసలు అందిస్తున్నా. నాట్స్ తెలుగు సంబరాలు కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉంది. అన్నారు.నటి ఆమని మాట్లాడుతూ – నాట్స్ తెలుగు సంబరాలు కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానించినప్పుడు చాలా హ్యాపీగా ఫీలయ్యాను. నేను తప్పకుండా వస్తానని చెప్పాను. నాట్స్ వంటి పర్పస్ ఫుల్ ఆర్గనైజేషన్ మరింత విస్తృతంగా సేవలు అందించాలి. అన్నారు.

# ఎర్ర గులాబి ఫస్ట్ లుక్ & మోషన్ పోస్టర్ లాంచ్

శ్రేయసి షా★ను హీరోయిన్‌గా పరిచయం చేస్తూ, యువన్ సూర్య ఫిలిమ్స్ పతాకం పైన, మనోహర్ చిమ్మని దర్శకత్వంలో ప్రొడ్యూసర్ యువన్ శేఖర్ నిర్మిస్తున్న రోడ్-క్రైమ్-థ్రిల్లర్ సినిమా ★ఎర్ర గులాబి. ఈ సినిమా ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్‌లను ప్రముఖ డైనమిక్ యువ నిర్మాత యస్ కె యన్ ఈరోజు లాంచ్ చేశారు. "ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్ చాలా బాగున్నాయి. సినిమా కూడా చాలా బాగుంటుందని, బాగా ఆడాలని ఆశిస్తున్నాను" అంటూ, యువన్ సూర్య ఫిలిమ్స్ టీమ్‌కు అభినందనలు తెలిపారు. నేటి సమాజంలోని పలు సున్నితమైన అంశాల్లో – ఈతరం యువతకు నేరుగా కనెక్ట్ అయ్యే నేపథ్యంతో నిర్మిస్తున్న ఈ హీరోయిన్ ఓరియెంటెడ్ రోడ్-క్రైమ్-థ్రిల్లర్ సినిమా "ఎర్ర గులాబి" పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సినిమాలో యువతరాన్ని హుషారెత్తించే ఒక తెలంగాణ ఫోక్ సాంగ్, ఇంగ్లిష్ సాంగ్‌తో కలిపి మొత్తం 3 వైవిధ్యమైన పాటలున్నాయి. లేడీ "యానిమల్"ను తలపించేలా మంచి యాక్షన్ సన్నివేశాలున్నాయి. ఎప్పట్లాగే కొత్త టాలెంట్‌ను ప్రోత్సహిస్తూ, నంది అవార్డు రచయిత-దర్శకుడు మనోహర్ చిమ్మని, ఈ సినిమాలో కూడా చాలామంది కొత్త నటీనటులకు, టెక్నీషియన్లకు అవకాశమిచ్చారు. శ్రేయసి షా హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో – నరేంద్ర, వెంకట్, సోమయాజి, షబీనా, మిల్కీ, యాంకర్ అను, విజయేంద్ర మొదలైనవాళ్ళు నటించారు. ఒక ఫుల్ లెంగ్త్ కామెడీ పాత్రలో జబర్దస్త్ వీరబాబు నటించాడు. ప్రముఖ అభ్యుదయ చిత్రాల దర్శకుడు బాబ్జీ ఈ సినిమాలో ఒక సెన్సేషనల్ రోల్‌లో నటించడం విశేషం.మనూ టైమ్ మూవీ మిషన్ సమర్పణలో రూపొందుతున్న ఈ "ఎర్ర గులాబి" సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు త్వరలో పూర్తవుతున్నాయి. అనంతరం సినిమా రిలీజ్ ఉంటుంది.



# 'ఓదెల 2' గ్రేట్ థియేట్రికల్ ఎక్స్పీరియన్స్ ఇచ్చే సినిమా

## భైరవి పాత్ర చేయడం నా అదృష్టం

## సినిమా తప్పకుండా అందరికీ నచ్చుతుంది

## ప్రెస్ మీట్ లో హీరోయిన్ తమన్నా భాటియా

'ఓదెల2' కంటెంట్, స్క్రీన్ ప్లే, విజువల్స్ నెక్స్ట్ లెవల్ లో ఉంటాయి. 'ఓదెల2' బిగ్ స్క్రీన్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చే మూవీ: డైరెక్టర్ సంపత్ నంది

-తమన్నా భాటియా, అశోక్ తేజ, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ బిగ్ బడ్జెట్ మల్టీ లింగ్వెల్ మూవీ 'ఓదెల 2' ఏప్రిల్ 17న రిలీజ్

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2'లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్ లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం ప్రతి అప్‌డేట్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. తమన్నా నాగ సాధువుగా, మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రను పోషిస్తున్నారు. ఈ సినిమా టీజర్ అంచనాలని నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్ళింది.

ఈ వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ లలో ఒకటిగా ఏప్రిల్ 17న సినిమా ఓదెల2 థియేటర్స్ లో విడుదల కానుంది. హారర్, థ్రిల్లర్ చిత్రాలకు అన్ని వర్గాల ప్రేక్షకులలో ప్రత్యేక ఆసక్తి ఉంటుంది. నాగ సాధువుగా తమన్నా భాటియా శక్తివంతమైన పాత్రలో కనిపించనున్న ఓదెల 2 కథనం, సాంకేతిక అంశాల పరంగా ఇంతకు ముందు ఎప్పుడూ చూడని గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని అందించనుంది.

రిలీజ్ డేట్ పోస్టర్ తమన్నాను ఊహించని లుక్‌లో ప్రజెంట్ చేసింది. ఆభరణాలతో సాంప్రదాయ దుస్తులలో ధరించి, ఆమె ఒక సాధారణ మహిళగా కనిపిస్తునే ఇంటెన్స్ ఎక్స్ ప్రెషన్, గాయం గుర్తులు క్యారెక్టర్ పై చాలా క్యూరియాసిటీనీ పెంచాయి. వారణాసి నేపథ్యం మిస్టీరియస్ లేయర్ ని యాడ్ చేస్తున్నాయి. హెబా పటేల్, వశిష్ట ఎన్ సింహ ఈ చిత్రంలో ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. థ్రిల్లింగ్ యాక్షన్‌ను కథలలో అద్భుతంగా బ్లెండ్ చేయడంలో పేరుతెచ్చుకున్న సంపత్ నంది ఓదెల 2ని పర్యవేక్షిస్తున్నారు. ఈ చిత్రానికి కాంతర ఫేం అజనీష్ లోక్‌నాథ్ సంగీతం సమకూర్చారు. సౌందర రాజన్ ఎస్ సినిమాటోగ్రఫీ నిర్వర్తించగా, రాజీవ్ నాయర్ ఆర్ట్ డైరెక్టర్. అద్భుతమైన టెక్నికల్ టీంతో ఓదెల 2 ఒక మరపురాని సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది.

ప్రెస్ మీట్ లో హీరోయిన్ తమన్నా భాటియా మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఓదెల సినిమాని డైరెక్టర్ అశోక్ గారు చాలా అద్భుతంగా తీశారు. ఆ సినిమా చూసినప్పుడే దానికి పార్ట్ 2 ఉండాలని భావించాను. సంపత్ నంది గారు పార్ట్-2 ఐడియా చెప్పినప్పుడు ఎక్సైటింగ్ గా అనిపించింది. ఇది ఈజీ జోనర్ కాదు. ఒక పల్లెటూరి కథని ఇంత ఎక్సైటింగ్ గా థ్రిల్లింగ్ గా చెప్పడం మామూలు విషయం కాదు. డైరెక్టర్ అశోక్ సినిమాని నెక్స్ట్ లెవల్ లో తీశారు. నేను ఏ సినిమా చేసిన ఆడియన్స్ కి ఒక కొత్త ఎక్స్పీరియన్స్ ఉండాలని కోరుకుంటాను. అలాంటి కొత్త ఎక్స్పీరియన్స్ ని ఇచ్చే సినిమా ఇది. భైరవి క్యారెక్టర్ చేయడం యాక్టర్ గా అదృష్టంగా భావిస్తున్నాను. నా కెరీర్ లో హైయెస్ట్ ఐషాట్ క్లోజప్స్ ఉన్న సినిమా ఇదే. భైరవి క్యారెక్టర్ ని బీలవబుల్, నేచురల్, మ్యాజికల్ గా చూపించడం నిజంగా బిగ్ ఛాలెంజ్. మధు గారు సినిమా ని చాలా గ్రాండ్ గా నిర్మించారు. ఇది గ్రేట్ థియేట్రికల్ ఎక్స్పీరియన్స్ ఉండే సినిమా. తప్పకుండా అందరికీ గ్రేట్ బిగ్ స్క్రీన్ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది'అన్నారు



మూవీ క్రియేటర్ సంపత్ నంది మాట్లాడుతూ.. ఈ సినిమా టీజర్ కి ఆర్గానిక్ గా చాలా అద్భుతమైనటువంటి రెస్పాన్స్ వచ్చింది. దీనికి కారణం మీడియా, ప్రేక్షకులు, లార్డ్ శివ. ఈ సినిమా గురించి మంచి మాటలు రాసిన మీడియా వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఓదెల సినిమా నాకు ఒక ఎమోషన్. నేను ఆ ఊర్లో పుట్టి పెరిగాను. చాలా గౌరవంగా ప్రేమతో ఈ సినిమాని రాసి తీయడం జరిగింది. ఊరిని కాపాడేది ఆ ఊర్లో ఉన్న ఇలవేల్పు దేవుడి గుడి. ఒక లైన్ లో చెప్పాలంటే.. ఓదెల విలేజ్ లో ఒక కష్టం వస్తే ఆ కష్టం పెద్దదైతే ఆ ఊరిలో ఉన్న ఓదెల మల్లన్న నాగ సాధు క్యారెక్టర్ ద్వారా ఎలా పరిష్కరించారనే అనేది కథ. కంటెంట్, స్క్రీన్ ప్లే, విజువల్ వండర్ గా ఉంటాయి. సౌందర్ రాజన్ చాలా అద్భుతమైనటువంటి విజువల్స్ ఇచ్చారు.అజినీష్ అద్భుతమైన మ్యూజిక్ చేస్తున్నారు. ఏప్రిల్ 17న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఇది థియేటర్ ఎక్స్పీరియన్స్ ఉండే సినిమా. సినిమా ప్రేమించే ప్రేక్షకులు ఎక్కడున్నా ఈ సినిమాని చూసి ఆదరిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. భైరవి పాత్రలో తమన్నా గారు చాలా అద్భుతంగా నటించారు. ఈ పాత్ర తమన్నా కోసమే పుట్టింది. ఆమెను వెతుక్కుంటూనే వెళ్ళింది. 20 ఏళ్లుగా తమన్నా గొప్ప డెడికేషన్ తో యాక్టింగ్ చేస్తూ సినిమా పరిశ్రమలో హీరోయిన్ గా కొనసాగుతుంది. ఇది మామూలు జర్నీ కాదు. నేను పదేళ్ల క్రితం ఏ డెడికేషన్ తనలో చూశానో ఇప్పుడు కూడా అదే డెడికేషన్ తనలో ఉంది. అందుకే ట్వంటీ ఇయర్స్ గా టాప్ చైర్ లో కూర్చుని ఉంది. తను లేడీ సూపర్ స్టార్ ఆఫ్ టాలీవుడ్ ఇండస్ట్రీ అనిపిస్తుంది. తను మరో 20 ఏళ్లు మనందరినీ ఇలానే ఎంటర్టైన్ చేస్తుందని నమ్ముతున్నాను'అన్నారు

యాక్టర్ పూజ మాట్లాడుతూ... ఈ సినిమాలో నాకు అవకాశం ఇచ్చిన సంపత్ నందిగారికి అశోక్ తేజ గారికి థాంక్యూ సో మచ్. ఇది నాకు చాలా స్పెషల్ మూవీ. ఇందులో ఇంపార్టెంట్ రోల్ ప్లే చేశాను. ఈ సినిమాని ఇంత గ్రాండ్ గా నిర్మించిన నిర్మాత మధు గారికి ధన్యవాదాలు. అందరికీ థాంక్యూ సో మచ్'అన్నారు

యాక్టర్ వశిష్ట సింహ మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. ఓదెల సినిమాతో నాకు స్పెషల్ బాండింగ్ ఉంది. కరోనా తర్వాత అసలు మళ్లీ షూటింగులు జరుగుతాయా అనుకున్న సమయంలో సంపత్ నంది గారు ముందుకొచ్చి ఈ సినిమాని మొదలుపెట్టడం జరిగింది. ఒక మంచి ఉద్దేశంతో మొదలైన ఈ సినిమా మంచి విజయాన్ని సాధించింది. నేను సంపత్ నందిగారికి పెద్ద అభిమానిని. ఆయన కథ చెప్పిన విధానం నాకు ఎంతగానో ఆకట్టుకుంది. ఓదెల సినిమా ఇచ్చిన సక్సెస్ తో ఈ సినిమా మొదలు పెట్టడం జరిగింది. ఈ సినిమాలో తమన్నా గారితో కలిసి యాక్ట్ చేయడం ఒక గౌరవంగా భావిస్తున్నాను. తమన్న గారి డెడికేషన్ కి హ్యాట్సాఫ్. ఇలాంటి సినిమాలు ప్రతి ఆర్టిస్ట్ కి రావాలని కోరుకుంటున్నాను. ఇప్పుడు వరకు 40 సినిమాలు చేశాను కానీ ఇందులో నేను ఎప్పుడూ చేయని ఒక పాత్రని ఇచ్చారు. ఆ క్యారెక్టర్ ఆలోచనకి ఆశ్చర్యపోయాను, అద్భుతంగా వచ్చింది. మీరు తెరపై చూడాల్సిందే. మీ అందరి సపోర్టు కావాలి'అన్నారు

నిర్మాత డి మధు మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం . మహా కుంభమేళాలో రిలీజ్ చేసిన ఈ సినిమా టీజర్ కి చాలా అద్భుతమైనటువంటి రెస్పాన్స్ వచ్చింది . చాలా ఆర్గానిక్ గా ఒక విలేజ్ లో జరిగే స్టోరీ ఇది. కంటెంట్ ని నమ్ముకుని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ సినిమా చేయడం జరిగింది. ప్రతి ఆర్టిస్టు మాకు ఎంతగానో సపోర్ట్ చేసి షూటింగ్ చేశారు. తమన్నా గారు వచ్చిన తర్వాత బడ్జెట్ గురించి ఇంక ఆలోచించలేదు. తమన్నా గారు ఈ సినిమా కోసం కంప్లీట్ గా ట్రాన్స్ఫర్ అయ్యారు. డిఓపి చాలా అద్భుతమైనటువంటి విజువల్స్ ఇచ్చారు. అజనీష్ గారు బ్యాక్గ్రౌండ్ స్కోరు మ్యూజిక్ అదిరిపోయింది. సంపత్ నందిగారి సూపర్ విజన్, డైరెక్టర్ అశోక్ గారి దర్శకత్వం సినిమాని అద్భుతంగా మలిచి ఈ చిత్రాన్ని థియేటర్స్ లో చూసి ప్రేక్షకులు గొప్పగా ఆస్వాదిస్తారని ఆదరిస్తారని కోరుకుంటున్నాను

డైరెక్టర్ అశోక్ తేజ మాట్లాడుతూ.. ఆకలిగా ఉందని అన్నం కోసం సంపత్ నంది గారి దగ్గరికి వెళ్లాను ఆయన నాకు బిర్యాని తినిపించారు. థాంక్యూ సో మచ్ సంపత్ గారు. తమన్నా గారు ఎంతో గొప్పగా మమ్మల్ని రిసీవ్ చేసుకుని ఈ సినిమాని చేశారు. ఈ సినిమాలో పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు'అన్నారు

యాక్టర్ నాగమహేష్ మాట్లాడుతూ.. ఓదెల సినిమా అద్భుతమైన విజయం సాధించింది. ఓదెల 2 దేశవ్యాప్తంగా ప్రభంజనం సృష్టించబోతుంది. ఇందులో ఇన్స్పెక్టర్ పాత్రలో కనిపించబోతున్నాను. తన ప్రతి సినిమాలో నాకు అవకాశం ఇస్తున్న సంపత్ నందిగారికి థాంక్యూ సో మచ్. ఈ సినిమా అద్భుతమైన ఘనవిజయం సాధిస్తుందని ప్రగాఢంగా నమ్ముతున్నాను

యాక్టర్ గగన్ మాట్లాడుతూ... కోవిడ్ సమయంలో చేసిన ఓదెల చాలా పెద్ద హిట్ అయింది. అందరూ ఆ సినిమా గురించి గొప్పగా మాట్లాడుకున్నారు. సంపత్ నంది గారి విజన్ వల్లే అది సాధ్యపడింది. ఓదెల 2 పోస్టర్ లో తమన్నా గారిని చూసినప్పుడు మళ్లీ హిట్ కొట్టేసాం అని నమ్మకం వచ్చింది. సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడే ఒక ఎక్సైట్మెంటు వస్తుంది. పుష్ప 2 సినిమా షూటింగ్ ల కూడా అలానే అనిపించింది. కచ్చితంగా ఈ సినిమా చాలా పెద్ద విజయం సాధించబోతుంది. కచ్చితంగా ఈ సినిమా గొప్ప మ్యాజిక్ చేయబోతుంది. సంపత్ నంది గారు ఇలానే అందర్నీ ఎంకరేజ్ చేయాలని కోరుకుంటున్నాను. అశోక్ తేజ డైరెక్షన్లో చేయడం చాలా ఆనందంగా ఉంది నిర్మాత మధుగారు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ సినిమాని నిర్మించారు. తమన్నా గారి డెడికేషన్ కి హ్యాట్సాఫ్. తమన్నా గారు నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. తప్పకుండా ఈ సినిమా చాలా పెద్ద హిట్ కాబోతుంది'అన్నారు. ఈ ప్రెస్ మీట్ లో మూవీ యూనిట్ అంతా హాజరయ్యారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756